




ww.voodyam.com

Estd :1999

# వృదయం








బుధవారం, నవంబర్ 05, 2025 | హైదరాబాద్ | సంపుటి : 26 | సంచిక :241 | వెల : రూ. 3.00 | పేజీలు : 12 | VOODAYAM TELUGU DAILY

/VOODAYAM Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal




# సీఎం రేవంత్‌తో అమెజాన్ వెబ్ సర్వీసెస్ బృందం భేటి

## అన్ని విధాలా సాయమందిస్తామంటూ హామీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ (ఏ.డబ్ల్యూఎస్) ప్రతినిధి బృందం మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యింది. తెలంగాణలో ఏ.డబ్ల్యూఎస్‌కు సంబంధించి ఆన్ గోయింగ్ డేటా సెంటర్స్ ప్రాజెక్టులు, విస్తరణ తదితర అంశాలపై సీఎంతో ఆ బృందం చర్చించింది. పెట్టుబడుల విషయంలో తమ ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వారికి హామీనిచ్చారు. సమావేశంలో ఏ.డబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్ కెర్రీ పర్సన్, ఇన్ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ విక్రమ్ శ్రీధరన్, అనురాగ్ కిల్నాని, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం ప్రజావాణిలో 238 దరఖాస్తులు

### స్వీకరించిన చిన్నారెడ్డి

హైదరాబాద్, నవంబర్ 03 (వృదయం ప్రతినిధి): లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 238 దరఖాస్తులు అందాయి. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 51, రెవెన్యూ శాఖకు సంబంధించి 46, మున్సిపల్ శాఖకు 23, ఇందిరమ్మ ఇండ్ల కోసం 67, ప్రవాసి ప్రజావాణికి 02 దరఖాస్తులు వచ్చాయి. ఇతర శాఖలకు సంబంధించి 49 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారుసీఎం ప్రజావాణి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు.

### తెలంగాణలో భయాందోళనకు గురిచేస్తున్న

# బస్సు ప్రమాదాలు

- కరీంనగర్ జిల్లాలో మరో బస్సు ప్రమాదం..
- ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు
- నల్గొండ జిల్లాలో ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు
- తాండూరు వద్ద సిమెంట్ లారీని ఢీకొన్న కర్ణాటక ఆర్టీసి బస్సు



హైదరాబాద్, నవంబర్ 03 (వృదయం ప్రతినిధి): తెలంగాణలో ఆర్టీసి బస్సు ప్రమాదాలు తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, మిర్జాగూడ గేటు సమీపంలో సోమవారం ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో 19మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మరవకముందే రాష్ట్రంలో మరో రెండు బస్సులు ప్రమాదలు చోటుచేసుకున్నాయి. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట బ్రిడ్జ్ వద్ద ఆర్టీసి బస్సు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు.. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తుండగా మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది.కాగా నల్గొండ జిల్లా, వేములపల్లి మండలంలోని బుగ్గబావిగూడెం వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ట్రాక్టర్‌ను ఢీకొట్టడంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ లో ప్రయాణిస్తున్న నలుగురు కూలీలకు తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది.కాగా వికారాబాద్ జిల్లా తాండూరు వద్ద మరో కర్ణాటక ఆర్టీసి బస్సుకు ప్రమాదం జరిగింది. కరణ్ కోట్ సమీపంలో ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీని కర్ణాటక ఆర్టీసి బస్సు ఢీకొంది. గుల్బర్గా నుంచి తాండూరు వైపు వస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

### ఫిన్ టెక్ "గ్లోబల్ కమాండ్ సెంటర్"గా

# హైదరాబాద్



హైదరాబాద్, నవంబర్ 03 (వృదయం ప్రతినిధి): హైదరాబాద్ ను గ్లోబల్ ఫైనాన్షియల్ టెక్నాలజీ(ఫిన్ టెక్)కి అత్యంత కీలకమైన గ్లోబల్ కమాండ్ సెంటర్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని రాయదుర్గంలో అంతర్జాతీయ దిగ్గజ ఫైనాన్షియల్ మార్కెట్ సంస్థ "డాయిష్ బోర్స్ గ్రూప్" గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పిల్లర్‌గా ఉన్న డాయిష్ బోర్స్ గ్రూప్ హైదరాబాద్‌ను ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ పటిష్ఠమైన పాలసీలు, స్థిరత్వం, ఇక్కడి టాలెంట్ పూల్‌పై గ్లోబల్ కంపెనీలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ప్రపంచంలోని టాప్ టెన్ అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థలలో ఏడు ఇక్కడ నిర్వహిస్తుండటం మనకు గర్వకారణమన్నారు. డాయిష్ బోర్స్ రాకతో హైదరాబాద్ గ్లోబల్ క్యాపిటల్, సంపదకు శక్తినిచ్చే కేంద్రంగా అంతర్జాతీయ యవనికపై మరోసారి నిరూపించుకుందన్నారు. నగరాన్ని కేవలం ఇంక్యుబేషన్ హబ్‌గా మాత్రమే కాకుండా "గ్లోబల్ ఆవిష్కరణ పవర్‌హౌస్"గా మార్చేలా ఒక ప్రత్యేక గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించబోతున్నట్లుగా వెల్లడించారు.

ఈ హబ్ రీసెర్చ్, బ్రేక్‌త్రూ ఐడియాలకు ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం పెట్టుబడులను ఆకర్షించడంపైనే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇచ్చే వాల్యూను సృష్టించేందుకు ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి వెల్లడించారు. ఈ జీసీసీ షాంఘై స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి ప్రధాన ఎక్స్ఛేంజీలతో సహా 24 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆస్తులను నిర్వహించే గ్లోబల్ మార్కెట్లకు అత్యున్నత సేవలు అందిస్తుందన్నారు. తొలిదశలో ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇంజనీరింగ్ వంటి డీప్ టెక్నాలజీ రంగాల్లో 1,000 మందికి హై స్కిల్డ్ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య రెండింతలు అవుతుందన్నారు. కార్యక్రమంలో జర్మనీఅంటూ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డ్యుయిష్ బోర్స్ సీఐవో/సీవోవో డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్, డైరెక్టర్ డాక్టర్ లుడ్విగ్ హీన్సెల్‌మన్ తదితరులు పాల్గొన్నారు.

## కమిటీలతో కాలయాపన కాకుండా తక్షణమే ఫీజులు విడుదల చేయాలి

### ఫీజులపై కమిటీ అంటే ప్రభుత్వం తమ భాద్యత నుండి తప్పుకోవడమే

### స్కాలర్ షిప్స్,ఫీజు రీయంబర్స్ బకాయిలు విడుదల చేసి,శాశ్వత పరిష్కారం చేయాలి.

### ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ

హైదరాబాద్, నవంబర్ 03 (వృదయం ప్రతినిధి): రాష్ట్రంలో పెండింగ్ స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ పూర్తిగా ప్రభుత్వ భాద్యత అని వాటిని ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, విడుదల చేయకుండా కాలయాపన చేయడం తగదని ,కమిటీ వేసి అధ్యయనం చేయడం ఆహ్వానించదగ్గ విషయమేనని కానీ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం ప్రభుత్వం చూపాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అభిప్రాయపడింది.రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ స్కాలర్ షిప్స్ ,ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేశారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా కాంగ్రెస్ ఇవ్వవలసిన ఫీజులను విడుదల చేయలేదు. కమిటీలు పేరుతో కాలయాపన చేయకుండా ప్రభుత్వం ఫీజులు బకాయిలు విడుదల కోసం శాశ్వత పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ అభిప్రాయపడింది.అధ్యయనం చేసి, నిర్ణయిస్తామని చెప్పడం అంటే పూర్తిస్థాయిలో ప్రభుత్వం తమ భాద్యత నుండి తప్పుకోవడమే అని ఎస్ఎఫ్ఐ భావిస్తోంది.తక్షణమే ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఫీజులను విడుదల చేయాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని రాష్ట్ర అధ్యక్ష్య, కార్యదర్శులు ఎస్.రజనీకాంత్, టి.నాగరాజు లు తెలిపారు.

## మంత్రి అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ కేటాయింపు

### మైనార్టీ సంక్షేమ శాఖతోనే సరిపెట్టిన రేవంత్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 04 (వృదయం ప్రతినిధి): : రాష్ట్ర మంత్రి అజారుద్దీన్‌కు ప్రభుత్వం శాఖ కేటాయించింది. అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 31వ తేదీన అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణస్వీకారం చేసిన నాలుగు రోజులకు అజారుద్దీన్‌కు శాఖ కేటాయించారు. మొత్తంగా రాష్ట్ర కేబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కు చేరింది. మరో రెండు మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మైనార్టీల ఓట్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇచ్చిన సంగతి తెలిసిందే. 'బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముస్లింకు హోంశాఖ ఇచ్చారు. ఇప్పుడు కూడా హోంశాఖను నాకు కేటాయించి ముస్లిం మైనార్టీలకు ప్రాధాన్యం కల్పించాలి' అని అజారుద్దీన్ సీఎం రేవంత్‌ను కోరినట్టు విశ్వసనీయవర్గాలు తెలిపాయి. తనకు హోం శాఖ ఇస్తేనే ముస్లిం మైనార్టీలు ప్రభుత్వాన్ని నమ్ముతారని, జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ అనవసర చర్చలకు తావులేకుండా శాఖల కేటాయింపు వీలైనంత త్వరగా ముగించాలని అజారుద్దీన్ కోరినట్టు తెలిసింది. దీనికి సీఎం రేవంత్‌రెడ్డి తన వద్ద ఉన్న కీలక శాఖలు ఎవరికీ ఇచ్చేది లేదని, మైనార్టీ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాలని చెప్పినట్టు సమాచారం. జూబ్లీహిల్స్‌లో ఓడినా పోయేదేమీ లేదు.. హోంశాఖ మాత్రం ఇంకొకరికి ఇచ్చే ప్రసక్తి లేదని తెగేసి చెప్పినట్టు ప్రచార అవుతున్నది. ఆ మేరకే అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలు కట్టబెట్టినట్లు తెలుస్తోంది.

## చేవెళ్ల బస్సు ప్రమాదాన్ని సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర హెచ్ఆర్సీ

హైదరాబాద్, నవంబర్ 03 (వృదయం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పరిధిలోని మీర్జాగూడ గేట్ వద్ద జరిగిన బస్సు ప్రమాదాన్ని రాష్ట్ర హెచ్ఆర్సీ సుమోటోగా స్వీకరించింది. ఈ ప్రమాద ఘటనపై డిసెంబర్ 15వ తేదీ లోపు నివేదిక సమర్పించాలని మానవ హక్కుల కమిషన్ ఆదేశించింది. రవాణా శాఖ, హోం శాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారిని, రంగారెడ్డి కలెక్టర్, ఆర్టీసీ ఎండీని నివేదిక పంపాలని హెచ్ఆర్సీ ఆదేశించింది.నిన్న మీర్జాగూడ వద్ద చోటు చేసుకున్న ప్రమాదంలో టిప్పర్, బస్సు డ్రైవర్లు ఇద్దరు సహా 19 మంది దుర్మరణం పాలైన సంగతి తెలిసిందే. తాండూరు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న ఆర్టీసీ బస్సును అతివేగంగా వచ్చిన కంకర టిప్పర్ బలంగా ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకున్నది. వికారాబాద్ జిల్లా తాండూరు డిపో ఆర్టీసీ బస్సు (టీఎస్ 34టీఏ6354) తాండూరు నుంచి తెల్లవారుజామున 4:30 గంటలకు 30 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది. మార్గంమధ్యలో వికారాబాద్ తదితర బస్టాప్‌లలో ఎక్కిన వారితో కలిపి మొత్తం 72 మంది ప్రయాణికులతో వెళ్తున్నది. చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ గేట్ సమీపంలోని హైదరాబాద్-బీజాపూర్ హైవేపై చేవెళ్ల నుంచి వికారాబాద్‌కు కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్ (టీజీ 06టీ3879) వాహనం ఎదురుగా అతి వేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీకొట్టి, దానిపై పూర్తిగా ఒరిగిపోయింది. దానిలో ఉన్న కంకరమొత్తం బస్సులోకి జా రింది. దీంతో ఆర్టీసీ బస్సు కుడివైపున 8 వరుసల సీట్లు పూర్తిగా నుజ్జునుజ్జయ్యాయి. ఆ సీట్లలో కూర్చున్న కొందరు ప్రయాణికులు బలమైన గాయాలతో మరణించగా, మరికొందరు కంకరలో కూరుకుపోయి ఊపిరాడక విలవిల్లాడుతూ చనిపోయారు. బస్సు డ్రైవర్‌తోపాటు టిప్పర్ డ్రైవర్ కూడా దుర్మరణం చెందారు. వీరితోపాటు 17 మంది ప్రయాణికులు ప్రాణాలొదిలారు. మృతుల్లో 12 మంది మహిళలు ఉండగా, ఆరుగురు పురుషులు, 10 నెలల చిన్నారి ఉన్నారు. మరో 25 మంది కి తీవ్రగాయాల పాలయ్యారు.

# పంటల నష్టం వివరాలను త్వరగా నమోదు చేయండి

**-దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టాలి**
**-జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



వరదతో దెబ్బతిన్న రోడ్డును పరిశీలిస్తున్న హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ

హనుమకొండ, నవంబర్ 04 (వుదయం జిల్లా ప్రతినిధి) :భారీ వర్షాలతో దెబ్బతిన్న వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు పరిహారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు త్వరగా నమోదు చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం గ్రామాలలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, రోడ్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు.

ధర్మసాగర్ దేవునూరు ప్రధాన రహదారితో పాటు అంతర్గత రోడ్లు, వంతెన, వరి పంటలు దెబ్బతినగా కలెక్టర్ నడుచుకుంటూ వెళ్లి అధికారులు, స్థానికులతో కలిసి పరిశీలించారు. రోడ్ల మరమ్మతు పనుల గురించి పంచాయతీరాజ్ శాఖ అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. గ్రామంలో పంట నష్టం, రోడ్ల నష్టం పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ సుమారుగా అర కిలోమీటరు మేర నడుచుకుంటూ వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అదేవిధంగా గ్రామంలో వేసిన వరి, పత్తి, మొక్కజొన్న పంటలకు ఎంత మేరకు నష్టం జరిగిందని వివరాలను వ్యవసాయ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులకు చెందిన పంట పొలాలు నీట మునిగి దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి జరిగిన పంటల నష్టం గురించిన వివరాలను స్థానిక రైతులను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ రూపొందించిన యాప్ లో దెబ్బతిన్న పంటల వివరాల నమోదు చేస్తున్న సమాచారాన్ని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రవీందర్ సింగ్ జిల్లా కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న పంటల వివరాలను సర్వే నంబర్లు, రైతుల వారీగా వివరాలను నమోదు చేయాలన్నారు. వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారానికి నివేదిక అందించాల్సి ఉండగా వ్యవసాయ శాఖ అధికారులు పంట నష్టం అంచనా వివరాలను త్వరగా అందజేయాలన్నారు. అక్కడినుండి ముప్పారం గ్రామానికి చేరుకొని గ్రామంలో దెబ్బతిన్న పంటలు, రోడ్లను పరిశీలించారు. గ్రామంలో తీవ్రమైన వరద ధాటికి రోడ్డు బాగా దెబ్బతినగా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు కలెక్టర్ కు వివరించారు. వరదలతో పశు సంపదకు జరిగిన నష్టం గురించిన వివరాలను కలెక్టర్ కు తెలియజేశారు. వరద తాకిడికి సుమారు 450 క్వింటాళ్ల వరి ధాన్యం కొట్టుకుపోయిన వివరాలను తెలియజేశారు. స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి వరి, పత్తి, మొక్కజొన్న, ఇతర పంటలకు జరిగిన నష్టం గురించి తెలుసుకున్నారు. స్థానిక చెరువు నుండి వచ్చిన వరద నీటితో దెబ్బతిన్న రోడ్లను, పంట నష్టాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులు వెంటనే ప్రారంభించాలని , అందుకు సంబంధించిన ప్రతిపాదిత అంచనా నివేదికను అందజేయాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ధర్మసాగర్ రిజర్వాయర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. రిజర్వాయర్ కు ఎంత ఇన్ ఫ్లో వస్తుందని , రిజర్వాయర్ కెపాసిటీ, అవుట్ ఫ్లో గురించి నీటిపారుదల శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గత నెల 29వ తేదీన రిజర్వాయర్ లో ఉన్న నీటి సామర్థ్యం, ఇతర వివరాలను కలెక్టర్ కు అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ ఈఈ ఆత్మారామ్, డిఈ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ మంగిలాల్, ధర్మసాగర్ తహసీల్దార్ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, ఏవో రాజేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# గోడ పత్రిక ఆవిష్కరించిన రిటైర్డ్ ఉద్యోగులు



గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): మంగళవారం గద్వాల పట్టణం పాత హౌసింగ్ బోర్డు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎం.లక్ష్మీరెడ్డి ప్రధాన కార్యదర్శి ఆర్.చక్రధర్ కోశాధికారి బీసిరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల సాధనకై నవంబర్ 7వ తేదీ భారీ నిరసన దీక్ష గోడ పత్రికలను ఆవిష్కరించారు.దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న బెనిఫిట్ లను వెంటనే విడుదల చేయాలని, ఓపీతో పాటు, నగదు రహిత వైద్య చికిత్స అందించాలని రాష్ట్ర పెన్షనర్ల సంఘం తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 7న ఛలో హైదరాబాద్ కు తరలిరావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ పిలుపు నిచ్చింది. పెండింగ్ లో ఉన్న ఐదు డీఏలతో పాటు ఆర్థిక ప్రయోజనాలను తక్షణం విడుదల చేయాలని రెండేళ్లుగా అమలుకు నోచుకోని పీఆర్సీని ఖరారు చేసి తమను ఆదుకోవాలని రాష్ట్ర పెన్షనర్ల సంఘం డిమాండ్ చేస్తోందన్నారు.చలో హైదరబాద్ నిరసన దీక్షకు తరలిరావాలని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగస్తులు ఎం.కృష్ణారెడ్డి,వీర వసంత రాయుడు,యు.సత్యనారాయణ, ఎన్.నరసింహులు,పండరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే లో అందరూ పాల్గొనాలి

**-జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పిలుపు**
**-ఈనెల 25 తో ముగియనున్న సర్వేలి**



సంగారెడ్డి జిల్లా,నవంబర్ 04 (వుదయం ప్రతినిధి ):తెలంగాణా రాష్ట్ర భవిష్యత్ రూపకల్పనకై ఉద్దేశించిన "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వే కు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ఇప్పటివరకు ఈ సిటిజన్ సర్వే లో కేవలం తెలంగాణ నుండే వివిధ ప్రాంతాల పౌరులు పాల్గొని తమ విలువైన సమాచారాన్ని అందచేశారు. భారత దేశ స్వాతంత్ర్యానికి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా 2047 నాటికి తెలంగాణ రాష్ట్రం ఎలా ఉండాలో ప్రజల నుండి తగు సలహాలు, సూచనలు చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్ - 2047 " సిటిజన్ సర్వేను చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం గత వారం ప్రారంభించిన ఈ సర్వే ఈనెల 25 వతేదీ తో ముగుస్తుంది. ఈ సర్వే రాష్ట్రంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉన్నందున www.telangana.gov.in /telanganarising అనే వెబ్సైట్ ను సందర్శించి ప్రతీ ఒక్కరు తమ అమూల్యమైన సలహాలు , సూచనలను అందించాల్సిందిగా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలియ చేశారు.

# నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



వెల్దండ నవంబర్ 4 (వు దయం ప్రతినిధి) ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని బిజెపి అధ్యక్షుడు కుర్మిద యాదగిరి ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు ఇటీవల కురిసిన వర్షాలకు వరి మొక్కజొన్న పత్తి తీవ్ర నష్టం వాటిల్లింది.అదేవిధంగా రంగు మారినా మొలకెత్తిన గింజలను కూడా ప్రభుత్వం కొనాలని డిమాండ్ చేశారు చేశారు. ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ మంజూరు చేయాలని నష్టపోయిన రైతులకు ఎకరాకు 30000 చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి రవి వి,ష్ణు గౌడ్ సింగర్ విండో మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి సీనియర్ నాయకులు జూలూరు బాలస్వామి చక్రవర్తి గౌడ్ శ్రీశైలం వెంకటేష్ కొండల్ పరమేష్ పెద్దయ్య శ్రీకాంత్ జైన్నయ్య కృష్ణయ్య సైదులు తదితరులు పాల్గొన్నారు

# మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు భూస అశోక్ యాదవ్



ఖానాపురం, నవంబర్ 4 (వుదయం ప్రతినిధి):జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా భూస అశోక్ యాదవ్ ను నియమించి నియామక పత్రాన్ని అందజేసినట్లు జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సారయ్యగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా నూతన బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బీసీ సంఘాలను కులాలను అభివృద్ధి చేయడం కోసం పాటుపడతానని తెలుపుతూ, నా నియామకానికి సహకరించి జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు నీలారపు నరేందర్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు గండ రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి సొల్తీ రవి, నర్సంపేట డివిజన్ కార్యదర్శి సాంబరాతి మల్లేశం, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోరే సుధాకర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.

# శివాజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు ఐక్యంగా కృషి చేద్దాం

**-జాజాపూర్ హిందూ సమాజ్ సభ్యులు**



నారాయణపేట టౌన్ నవంబర్ 04 (వుదయం ప్రతినిధి): శివాజీ సామ్రాట్ విగ్రహ ప్రతిష్టాపనకు ఐక్యంగా కృషి చేద్దామని జాజాపూర్ హిందూ సమాజ్ సభ్యులు, విగ్రహ కమిటీ సభ్యులు అన్నారు. మంగళవారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ లో సామ్రాట్ శివాజీ విగ్రహ కమిటీ సమావేశం శ్రీ అంబా భవాని మాత దేవాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాట్ శివాజీ మహారాజ్ విగ్రహాన్ని జాజాపూర్ గ్రామంలో స్థాపించాలని హిందూ సమాజ్ సభ్యులు ఏకతాటిపై నిర్ణయాన్ని తీసుకున్నమని అన్నారు. విగ్రహ స్థాపన మా లక్ష్యంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.అనంతరం సామ్రాట్ శివాజీ విగ్రహ స్థాపన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. అధ్యక్షులుగా ఆలుగడ్డ రవి,ఉపాధ్యక్షులుగా మల్లేష్,కార్యదర్శులుగా క్యాతంపల్లి రవి,మండికి ఆనంద్,కోశాధికారులుగా కుమ్మరి వెంకటేష్, చంద్రమోహన్ లతోపాటు కార్యవర్గ సభ్యులుగా కుమ్మరి లక్ష్మణ్, ఈడికి నవీన్,సిరిగిరి శ్రీధర్, కోళ్ల విజయ్, కురువ మల్లేష్,అశోక్,కూర శివ, క్యాతంపల్లి ఆనంద్, అనిల్, కన్నా అరిగే, అనిల్ మన్నె మల్లేష్ లను ఎన్నుకొన్నారు. ఈ కార్యక్రమంలో జాజాపూర్ హిందూ సమాజ సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వరద ప్రాంతంలోనీ మహిళలకు, పిల్లలకు భోజనం



వరద ప్రాంతంలో ఉన్న మహిళలకు, పిల్లలకు అక్షయపాత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనము

హనుమకొండ, నవంబర్ 04 (వుదయం జిల్లా ప్రతినిధి) : డిడబ్ల్యుఓ జయంతి , ఇందిరమ్మ కాలనీ, గుండ్ల సింగారం వరద ప్రభావిత ప్రాంతంలోని మహిళలకు, పిల్లలకు అక్షయపాత్ర ఫౌండేషన్ సహకారంతో ఒక పూట భోజనం అందించడం జరిగింది. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్స్ సుధాకర్, రాజేందర్ ప్రసాద్,చైల్డ్ మ్యారేజ్, చైల్డ్ లేబర్ మీద అవగాహన కార్యక్రమంతో పాటు బడి బయట ఉన్న పిల్లలని చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లో చేర్పించాల్సిందిగా తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంబంధిత షేర్ ఎన్జీవో ప్రతినిధి, అంగన్వాడి టీచర్, హెల్పర్ పాల్గొన్నారు.

# మృతదేహంపై పూలమాలవేసిన మాజీ ఎంపీపీ వేములపల్లి



ఖానాపురం, నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రానికి చెందిన తాపీ మేస్త్రి నాగిలి పుల్లయ్య(49) మృతి చెందగా మృతదేహానికి మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు వల్లెపు శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మచ్చిక అశోక్ గౌడ్, ఆదర్శ యూత్ క్లబ్ అధ్యక్షుడు గంగాపురం రాజు, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్కే మస్తాన్, నాయకులు మర్రి రామస్వామి, ఎస్.కె మౌలానా, రెడ్డి నాగార్జున్ రెడ్డి, దాసరి రమేష్, మచ్చిక శ్రీకాంత్, చూడి మల్లారెడ్డి, తౌడోజు రాము, బోడ దేవా, ఓర్సు రవి, వడ్డే రాజశేఖర్, చూడి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీ జేఏసీ గ్రామ నూతన కమిటీ ఎన్నిక



ఖానాపురం, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి):మండలంలోని రాగంపేట గ్రామ లంబాడి జేఏసీ నూతన కమిటీ అధ్యక్షుడిగా భూక్య జితేందర్ ను ఎన్నుకున్నట్లు మండల లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షుడు గుగులోతు కిషన్ నాయక్ తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. లంబాడి జేఏసీ గ్రామ కమిటీ అధ్యక్షుడు భూక్యా జితేందర్ నాయక్, ఉపాధ్యక్షులు వంకుడోత్ వెంకటేష్ నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల లంబాడి సలహాదారులు జాటోత్ బాలునాయక్, బాధవత్ బాలకిషన్, జాటోత్ సదర్ లాల్, భూక్య వీరేందర్, కో కన్వీనర్ జి కిషన్, గుగులోతు రమేష్, భూక్య రాములు, భూక్య నరేందర్, భూక్య పూర్ణయ్య, గుగులోతు బిక్షపతి, భానుప్రకాష్,భూక్య సురేందర్,భూక్య బిక్షపతి, భూక్య దేవేందర్,వాంకుడోత్ బలరాం, భూక్య తులన తులసియానాయక్, భూక్య దేవేందర్, రవీందర్, ధరావత్ కృష్ణ, భూక్య గణేష్, జి మహేష్, బి సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతుల పంటలను పారదర్శకంగా సర్వే చేయాలి

**-పంటలు నష్టపోయిన మండల రైతుల ఆవేదన.**



ఖానాపురం, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి):మొంథా తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన రైతుల పంటలను పారదర్శకంగా మండల వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం అందే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేయాలని మండల రైతులు వ్యవసాయ శాఖ అధికారులను కోరుతున్నారు. మండలంలోని 20 గ్రామ పంచాయతీల పరిధిలోని మొంథా తుఫాను ప్రభావంతో నష్టపోయిన రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసే విషయం పూర్తిస్థాయిలో తెలవట్లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు పూర్తిస్థాయిలో ఆయా గ్రామాలలోని నష్టపోయిన రైతులకు సమాచారం అందించి పంటలను సర్వే చేయాలని నష్టపోయిన రైతులు మండల వ్యవసాయ శాఖ అధికారులను కోరుతున్నారు.

# సత్తుపల్లిలో పి.డి.ఎస్.యు 23వ జిల్లా మహాసభ



సత్తుపల్లి నవంబర్ 4 (వుదయం ప్రతినిధి):దేశానికి ప్రమాదకరంగా మారుతున్న కుల, మతోన్మాద ఫాసిజాన్ని అడ్డుకునేందుకు విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని ప్రగతిశీల భావజాల వ్యాప్తోద్యమాలను బలోపేతం చేయాలని పిడియస్ యు రాష్ట్ర అధ్యక్షుడు కే పృథ్వి పిలుపునిచ్చారు మంగళవారం పి.డి.ఎస్.యు. 23వ జిల్లా మహాసభల సందర్భంగా ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలో వేలాది మంది విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించబడింది. బాలికల జూనియర్ కాలేజీ నుండి ప్రారంభమైన ర్యాలీ జె.వి.ఆర్. డిగ్రీ కాలేజీ, ఎస్.బి.ఎస్. జూనియర్ కళాశాల మీదుగా రింగ్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. అనంతరం జెండా ఆవిష్కరణను జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు. ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగూరి వెంకటేష్ విప్లవ విద్యార్థి ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరుల స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించి, విప్లవ జోహార్లు అర్పించారు.నీలం రామచంద్రయ్య భవనంలో జరిగిన జిల్లా మహాసభల కు అధ్యక్షత జిల్లా మహాసభల కువహించిన జిల్లా అధ్యక్షుడు తిప్పరపు లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తి కోసం, కులం, మతం, దోపిడీ, పీడన, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజం కోసం పోరాడిన వీరుల త్యాగాలు వెలకట్టలేనివి. విప్లవకారులు మరణించినప్పటికీ ప్రజా పోరాటాల్లో చిరస్థాయిగా జీవిస్తారు అన్నారు.భారత పార్లమెంటరీ పాలనకు 78 సంవత్సరాలు గడిచినా ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు అందించడంలో విఫలమైందని దేశంలో పేదరికం నిరుద్యోగం ఆకలి చావులు కొనసాగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యవస్థను కార్పొరేట్ శక్తుల చెరలోకి నెట్టేస్తున్నాయి. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలను విద్యారంగానికి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచింది కానీ పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయడంలో విఫలమైంది అన్నారు.విద్యార్థి అమరవీరుల పోరాటస్ఫూర్తితో నేటి విద్యార్థులు ముందుకు సాగి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజ స్థాపన కోసం ఉద్యమించాల్సిన అవసరాన్ని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆవుల అశోక్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి ఏ వెంకన్న, పౌరహక్కుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శ శ్రీనివాసరావు, రైతు సంఘం డివిజన్ కార్యదర్శి బీరేలి లాజర్ వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి గంట శ్రీనివాస్, మీడియా షో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, అమర్లపూడి శరత్ సందేశాలు ఇవ్వడం జరిగింది. పి.డి.ఎస్.యు. నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు ఈ జిల్లా నాయకుడు శశి, ఫాషా యశ్వంత్,అశోక్ శ్రీను, వెంకటేష్ సుశాంత్ హరి సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కుల పంపిణి చేసిన ఎమ్మెల్యే



గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): గద్వాల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల టౌన్ వివిధ వార్డ్ సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయం నిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం రోజు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గద్వాల శాసనసభ్యుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గద్వాల నియోజకవర్గంలో ప్రతి బాధితునికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుతున్నాయని తెలిపారు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుకున్న వారి వివరాలు సి. జయశ్రీ డబ్ల్యూ/ఓ సి.నరేష్ కు చికిత్స నిమిత్తం 50000 రూపాయల చెక్కును.అబ్దుల్ ముతజ్ డి/ఓ అబ్దుల్ సుగర్ కు చికిత్స నిమిత్తం 50000 రూపాయల చెక్కును. తెలుగు రఘు సన్నాఫ్/ టీ . భీముడుకు చికిత్స నిమిత్తం 40000 రూపాయల చెక్కును. కిషోర్ సన్నాఫ్ జగదీష్ కు చికిత్స నిమిత్తం 36000 రూపాయల చెక్కును.బి.మణి కుమార్ సన్నాఫ్ / కే కృష్ణ కు చికిత్స నిమిత్తం 29000 రూపాయల చెక్కును. చాకలి రజిత సి/ఓ బేబీ ఆఫ్ రజితకు చికిత్స నిమిత్తం 24000 రూపాయల చెక్కును పర్వీన్ బేగం సన్నాఫ్/ ఎండి వికాస్ కు చికిత్స నిమిత్తం 18000 రూపాయల చెక్కును.హనీఫ్ సన్నాఫ్/ ఆలీబాబకు చికిత్స నిమిత్తం 16500 రూపాయల చెక్కును.లక్ష్మీదేవి డబ్ల్యూ వెంకట రాములుకు చికిత్స నిమిత్తం 15000 రూపాయల చెక్కులను అందజేసిన గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు మాజీ ఎంపీపీ విజయ్, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ నాయకులు గోపి రెడ్డి షుకుర్ కురుమన్న వెంటన్న , ఆంజనేయులు రిజ్వాన్ నారాయణ, చంద్రశేఖర్, మధు సంగాల నర్సింహులు, రాముడు, గాంధీ , కొత్త గణేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏ ప్రధానీ ఇలా మాట్లాడలేదు



పాట్నా : ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపయోగిస్తున్న అభ్యంతరకర పదాలు, భాషను గతంలో ఏ ప్రధానీ ఉపయోగించలేదని ఆర్‌జెడి నాయకులు తేజస్వి యాదవ్ విమర్శించారు. ఇటీవల బీహార్ ప్రచారంలో ప్రధానమంత్రి మోడీ 'కట్టా' (అనుమతిలేని తుపాకీ) అనే పదాన్ని ఉపయోగించడంపై ఆయన స్పందించారు. పాట్నాలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 'ప్రధాని ఆరోపణలపై నేను ఏమీ మాట్లాడలేను. ఇప్పటివరకూ దేశంలో ఏ ప్రధానమంత్రి ఇలాంటి పదాలు వాడటం నేను ఎప్పుడూ వినలేదు. ఇలాంటి మాటలు మోడీ ఆలోచనా విధానాన్ని ప్రతిబింబిస్తున్నాయి' అని తెలిపారు. 'గుజరాత్‌కు ప్రధాని వెళ్లినప్పుడల్లా అక్కడ ఐటి ఫ్యాక్టరీలు, సెమీకండక్టర్ యూనిట్లు, డేటా సెంటర్ల గురించి మాట్లాడతారు. బీహార్‌కు వచ్చినప్పుడు 'కట్టా' గురించి మాట్లాడతారు' అని విమర్శించారు. ఆదివారం జరిగిన ప్రచారంలో మోడీ మాట్లాడుతూ ఇండియా బ్లాక్ ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వియాదవ్‌ను అంగీకరించడానికి కాంగ్రెస్ ఇష్టపడలేదని, అప్పుడు ఆర్‌జెడి కాంగ్రెస్ గన్‌పాయింట్‌పై 'కట్టా' పెట్టి ఒప్పించిందని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఆదివారం భోజ్‌పూర్, నవాడ జిల్లాల్లో వరుస ర్యాలీల్లో మోడీ ప్రసంగించారు.

# చట్టం అన్యాయంగా వుంటే శాంతియుతంగా ఉల్లంఘించొచ్చు



న్యూఢిల్లీ : ఈశాన్య ఢిల్లీలో 2020లో జరిగిన అల్లర్ల కేసులోని నిందితులు ఉమర్ ఖలీద్, గుల్ఫిషా ఫాతిమా, షార్జిల్ ఇమామ్ ప్రభృతుల బెయిల్ పిటిషన్లపై సుప్రీంకోర్టు సోమవారం విచారణ జరిపింది. తన క్లయింట్ షిఫా ఉర్ రెహమాన్‌ను యుఎపిఎ కింద ఎలాంటి నేరం చేయకపోయినా నిందితుడిగా చేర్చారని ఆయన తరపు వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది సల్మాన్ ఖుర్షీద్ పేర్కొన్నారు. అన్యాయమైన చట్టమేదైనా వుంటే దాన్ని శాంతియుతంగా ఉల్లంఘించేందుకు మనకు నైతికంగా హక్కు వుందని గాంధీ సిద్ధాంతం చెబుతోందని అన్నారు. తన నిందితుడిని ప్రత్యేకంగా ఎంపికచేసి మరీ నిందితుడిగా నమోదు చేశారని అన్నారు. యుఎపిఎ కింద అతనిపై ఏదీ నిర్ధారణ కాలేదని చెప్పారు. సహ నిందితులు ఇద్దరికి ఇప్పటికే బెయిల్ మంజూరు చేసిన ఆ ప్రాతిపదికనే తన క్లయింట్‌కు కూడా మంజూరు చేయాలని తాను కోరుతున్నానని ఖుర్షీద్ వాదించారు. దీనిపై తదుపరి విచారణను 6వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. అంతకుముందు సోమవారం విచారణ ప్రారంభమైన వెంటనే ఉమర్ ఖలీద్ తరపున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ, ఢిల్లీ అల్లర్లకు సంబంధించి 116 కేసులను విచారిస్తే, అందులో 97మంది నిర్దోషులుగా తేలిందన్నారు. దాదాపు 17కేసుల్లో సాక్ష్యాధారాలు తారుమారయ్యాయని కోర్టు గుర్తించిందన్నారు. దానికి ఖలీద్‌కు సంబంధమేంటని బెంచ్ ప్రశ్నించగా, ఖలీద్‌కు సంబంధం లేదని, కేవలం రికార్డయిన వాస్తవాలు చెబుతున్నానని సిబల్ చెప్పారు. వారి గురించి కన్నీళ్లు కారుస్తున్నారా అని జస్టిస్ కుమార్ ప్రశ్నించగా, దర్యాప్తు జరిగినతీరు, నాణ్యతను ఎత్తిచూపుతున్నానని తెలిపారు.

# యువతిపై సామూహిక అత్యాచారం

కోయంబత్తూర్ : తన స్నేహితుడితో కలిసి కారులో కూర్చొని మాట్లాడుతున్న కళాశాల విద్యార్థినిపై గుర్తుతెలియని ముగ్గురు దుండగులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన ఘటన తమిళనాడులో కలకలం రేపింది. పరారీలో ఉన్న నిందితుల ఆచూకీని పోలీసులు గుర్తించారు. వారు పారిపోవడానికి యత్నించడంతో పోలీసులు కాల్పులు జరిపి, అరెస్టు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో ఆదివారం రాత్రి ఓ విద్యార్థిని తన ప్రియుడితో కలిసి కారులో కూర్చొని మాట్లాడుతోంది. ఆ సమయంలో అక్కడికి వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని దుండగులు విద్యార్థిని, ఆమె స్నేహితుడితో వాగ్వాదానికి దిగారు. కోపోద్రిక్తులైన ఆ ముగ్గురు తమ వద్ద ఉన్న కొడవలితో ఆ యువకుడిపై దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన అతను స్పృహ కోల్పోగానే, వారు ఆ విద్యార్థినిని బలవంతంగా తీసుకెళ్లి సామూహిక అత్యాచారానికి పాల్పడి, నిర్జన ప్రాంతంలో వదిలేసి, అనంతరం అక్కడినుంచి పరారయ్యారు. కొద్దిసేపటికి స్పృహలోకి వచ్చిన ఆ యువకుడు తన సెల్‌ఫోన్ ద్వారా పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పీళమేడు పోలీసులు అక్కడికి చేరుకొని యువతీయువకులను సమీప ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన నిందితుల కోసం పోలీసులు ఏడు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టడంతో మంగళవారం తెల్లవారుజామున ముగ్గురు నిందితుల ఆచూకీని గుర్తించారు. అయితే పారిపోవడానికి ప్రయత్నించడంతో.. వారి కాళ్లపై షూట్ చేశారు. అనంతరం వారిని అరెస్టు చేసి, చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

# దళిత కూలీపై దౌర్జన్యం అమేథీ గ్రామంలో వెలుగులోకి

అమేథి : ఉత్తర్‌ప్రదేశ్‌లోని యోగి పాలనలో జంగిల్‌రాజ్ నడుస్తుందనటానికి అక్కడ జరుగుతున్న ఎన్నో దారుణాలు, మరెన్నో అరాచకాలే నిదర్శనం. మైనర్లను బలవంతంగా లాక్కెళ్లి వారిపై సామూహిక అఘాయిత్యాలకు పాల్పడిన ఘటన మరువక ముందే.. అమేథి గ్రామంలో ఓ దళిత వ్యవసాయ కూలీని ఒక భూస్వామి, అతని సహచరులు కలిసి అతి కిరాతకంగా కొట్టి చంపారు. అయితే రూ. 2,500 జీతం ఇవ్వాలని అడిగినందుకే అతన్ని కొట్టి చంపారని బాధిత కుటుంబం ఆరోపించింది.దళిత కూలీ ప్రసాద్ (40)మృతిపై విచారణలో భాగంగా పోలీసులు అగ్ర కులానికి చెందిన ఇంటి యజమాని శుభం సింగ్‌ను అరెస్టు చేశారు. అయితే "నలుగురిని నిందితులుగా పేర్కొనడానికి బదులుగా ఒకరిని మాత్రమే నిందితుడిగా పోలీసులు పేర్కొన్నారని, ఆయనపై హత్య కాకుండా నేరపూరిత హత్యకేసును మాత్రమే మోపారు" అని బాధితుడి కుటుంబం విచారం వ్యక్తం చేసింది. "అక్టోబర్ రెండో వారంలో శుభం సింగ్ , ఆయన ముగ్గురు కుటుంబ సభ్యులు, స్నేహితులు ప్రసాద్‌ను బలవంతంగా వారి పొలంలో పని చేయడానికి తీసుకెళ్లారు" అని మృతుడి భార్య కీర్తి రాంబరి మజారే సారారు మహేషా తెలిపారు. ప్రసాద్‌కు యజమాని వారం రోజుల పాటు రోజుకు రూ. 350 చొప్పున కూలి ఇస్తానని హామీ ఇచ్చాడని, కానీ ఇవ్వలేదని ఆమె చెప్పింది."అక్టోబర్ 26న తన జీతం తనకివ్వాలని ప్రసాద్ యజమాని దగ్గరికి వెళ్లి అడగగా ఆయనపై భూస్వామి దౌర్జన్యానికి దిగాడు. రాడ్లతో కొట్టాడు. ప్రసాద్ స్పృహ కోల్పోగానే.. జీపులో తెచ్చి మా ఇంటి తలుపు దగ్గర పడేశాడు" అని ఆమె విలపించింది.

# ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం

ఆఫ్ఘనిస్తాన్‌లో భారీ భూకంపం సంభవించింది. సోమవారం తెల్లవారుజామున ఉత్తర ఆఫ్ఘాన్ నగరం మజార్-ఎ షరీఫ్ సమీపంలో రిక్టర్ స్కేల్‌పై దీని తీవ్రత 6.3 గా నమోదైంది. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ విపత్తు కారణంగా ఏడుగురు ప్రాణాలు కోల్పోగా, 150 మందికి పైగా గాయపడ్డారని స్థానిక అధికారులు పేర్కొన్నారు. అనేకమంది శిథిలాల్లో చిక్కుకున్నారన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడైంది. 28 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. దీంతో సమీప ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఘోర విపత్తు కారణంగా మజార్-ఎ షరీఫ్ సహా ఇతర ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు సమాచారం. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. ఈవిపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లుతెలిపారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# అమెరికా హెచ్-1బీ వీసాల ప్రాసెసింగ్ పునరుద్ధరణ

అమెరికాలో షట్‌డౌన్ ఇంకా కొనసాగుతుంది. దీని నేపథ్యంలో ఇటీవల హెచ్1బీ వీసాల ప్రాసెసింగ్ నిలిచిపోయిన సంగతి తెలిసిందే. తాజాగా దాన్ని పునరుద్ధరించారు. అమెరికా కార్మిక శాఖ ఈ విషయాన్ని ప్రకటించింది. అమెరికా కాంగ్రెస్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల సెప్టెంబర్ 30 నుంచి ఫెడరల్ ప్రభుత్వ సేవలు నిలిచిపోయాయి. దీని కారణంగా లేబర్ కండీషన్ అప్లికేషన్, ప్రోగ్రామ్ ఎలక్ట్రానిక్ రివ్యూ మేనేజ్‌మెంట్ దరఖాస్తులు ఆగిపోయాయి. తాజాగా తాత్కాలిక, శాశ్వత ఉపాధి కార్యక్రమాల కోసం వీసా దరఖాస్తుల ప్రాసెస్‌ను విదేశీ కార్మిక ధ్రువీకరణ కార్యాలయం తిరిగి ప్రారంభించిందని కార్మిక శాఖ తెలిపింది. అమెరికన్ కంపెనీలు దరఖాస్తులు ప్రారంభించవచ్చని వెల్లడించింది. గ్రీన్ కార్డుకు సంబంధించి ప్రాసెస్‌లు ప్రారంభించినట్లు వివరించింది. అమెరికా కార్మికశాఖ తాజా ప్రకటన ప్రభావం భారతీయ పౌరులపైనా పడనుంది. హెచ్-1బీ వీసా పొందేవాళ్లలో దాదాపు 70శాతం మంది భారతీయులు ఉన్నారు. తాజా ప్రకటన వారికి తీపి కబురే. దరఖాస్తు ప్రాసెసింగ్‌లు తిరిగి ప్రారంభించేందుకు అవసరమైన అన్ని చర్యలను ఓఎఫ్ఎల్‌సీ తీసుకొంటుందని తెలిపింది. ఈసందర్భంగా ఇప్పటికే ఉన్న అనేక దరఖాస్తుల విషయాన్ని ప్రస్తావించింది. వివిధ కంపెనీలు, సంస్థల నుంచి వచ్చే అభ్యర్థనలు పెరిగే అవకాశం ఉందని, దీంతో సాధారణ ప్రాసెసింగ్‌లకు ఎక్కువ సమయం పట్టవచ్చని పేర్కొంది.

# ఆ ఆడియో టేపులను సవరించారు!



న్యూఢిల్లీ: జాతుల ఘర్షణలను రెచ్చగొట్టేలా మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి బీరేన్‌సింగ్ టెలిఫోన్‌లో జరిపిన సంభాషణలు వున్నాయని, వేగు నుండి సేకరించిన ఆడియో టేపులు సవరించి, మార్పులు, చేర్పులు చేశారని, మొత్తంగా తారుమారు చేశారని ఫోరెన్సిక్ నివేదికలో వెల్లడైందని గాంధీనగర్‌లోని జాతీయ ఫోరెన్సిక్ సైన్సెస్ యూనివర్శిటీ అందజేసిన నివేదిక గురించి కుకీ హక్కుల సంస్థకు సోమవారం సుప్రీంకోర్టు తెలియచేసింది. ఈ నివేదికను జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని బెంచ్ కోర్టు రూమ్‌లో చదివి వినిపించింది. ఆ ఆడియో టేపుల గొంతును పోల్చడానికి శాస్త్రీయంగా సరైనవి కావని, ఆడియో టేపులను మార్చివేశారని నివేదికలో ఉందని కుకీ సంస్థ తరపు న్యాయవాదులు ప్రశాంత్ భూషణ్, చెరియల్ డిసౌజాలకు జస్టిస్ కుమార్ తెలియజేశారు. ట్రూత్ ల్యాబ్స్ నిర్వహించిన పరీక్షా ఫలితాలను ప్రస్తావిస్తూ న్యాయవాది ప్రశాంత్ భూషణ్, ఆ ఆడియో టేపుల్లో ఎలాంటి బ్రేక్స్ లేవని తేలిందన్నారు. అంటే అది ఎలాంటి మార్పులకు లోనవలేదని తెలుస్తోందన్నారు. ఆ రికార్డింగ్‌లో 93శాతం వరకు వాయిస్ కలుస్తోందంటూ అది నిజమైనదేనని అర్థమవుతోందని పేర్కొన్నారు. దీనిపై జస్టిస్ కుమార్ స్పందిస్తూ, గాంధీనగర్ వర్శిటీ అత్యుత్తమమైనదిగా పరిగణిస్తారని, దాని నిర్ధారణలను అనుమానించాల్సిన అవసరం లేదని అన్నారు. ఆ నివేదికను పిటిషనర్‌కు, మణిపూర్ ప్రభుత్వానికి అందజేయాల్సిందిగా బెంచ్ ఆదేశించింది. ఈనివేదికపై రెండు వారాల్లోగా స్పందించాల్సిందిగా పిటిషనర్‌కు కోర్టు అనుమతినిచ్చింది. ఏడాది క్రితమే ఈ ఆడియో టేపులను ప్రభుత్వానికి పంపినా ఇప్పటివరకు దానిపై దర్యాప్తు జరగలేదని ప్రశాంత్‌భూషణ్ అన్నారు. ఆఆడియో టేపులను పరిశీలిస్తే స్వయంగా అప్పటి ముఖ్యమంత్రే అల్లర్లను రెచ్చగొట్టారని కుకీ సంస్థ ఆరోపిస్తోంది.

# ప్రపంచంలో అతి పెద్ద మ్యూజియం 'జెమ్' ప్రారంభం



ప్రపంచంలో అతి పెద్ద మ్యూజియం ఈజిప్టు రాజధాని కైరోలో ప్రారంభమయింది. కైరోలోని గాజా పిరమిడ్ల దగ్గర నిర్మించిన ఈ గ్రాండ్ ఈజిప్షియన్ మ్యూజియం (జెమ్) నిర్మాణానికి దాదాపు రెండు దశాబ్దాలు పట్టింది. దీని నిర్మాణ వ్యయమే దాదాపు 8,320 కోట్లు. ఈ మ్యూజియం వైశాల్యం 24 వేల చదరపు మీటర్లు. ఇందులో 12 ప్రధాన గ్యాలరీలు ఉంటాయి. ఇందులో దాదాపు 50 వేల వరకు కళా ఖండాలు కొలువుదీరాయి. రాజు తుతున్‌కమన్‌కు చెందిన కళాఖండాలే 5000 వరకు ఉన్నాయి. తుతున్‌కమన్ రాజు ఈజిప్టును కేవలం 10 పదేళ్లు మాత్రమే పరిపాలించాడు. కానీ, 1922లో కనుగొన్న ఆయన సమాధి వద్ద భారీ సంపదతో ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. ఈ మ్యూజియంలో ఉన్న వస్తువులన్నీ ఈజిప్టు పురాతన నాగరికతను ప్రతిబింబించేవే. ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫతా ఎల్ సిసి శనివారం ఈ మ్యూజియంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఈ అద్భుతమైన భవనం కేవలం ఒక ప్రదేశం కాదు. పిరమిడ్లను నిర్మించి వాటి గోడలపై వారి కథను లిఖించిన ఈజిప్షియన్ ప్రజల ప్రతిభకు ఇది సజీవ నిదర్శనం. భూమిపై ఉన్న ప్రజలందరికీ ఈజిప్ట్ స్ఫూర్తినిచ్చింది. నైలు నది ఒడ్డున నాగరికత మానవ పురోగతి ప్రకాశించాయి' అని అన్నారు. ప్రధాన మంత్రి మోస్తఫా మద్బౌలీ మాట్లాడుతూ '7 వేల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఈజిప్ట్ నుంచి యావత్తు ప్రపంచానికి నుండి వచ్చిన బహుమతి' అని ఈ మ్యూజియంను వర్ణించారు. కాగా, కైరోలో ఇప్పటికే నేషనల్ మ్యూజియం ఆఫ్ ఈజిప్షియన్ సివిలైజేషన్ (ఎన్ఎంఇసి), మ్యూజియం ఆఫ్ ఇస్లామిక్ ఆర్ట్ (ఎంఐఆర్) ఉన్నాయి.

# నైజీరియాపై అమెరికా దాడులు?

నైజీరియాలో దాడులకు అమెరికా సిద్ధపడుతుందా? అక్కడి వనరులపై ట్రంప్ కన్నుపడిందా? అంటే అవుననే సమాధానమే వినిపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సోషల్ మీడియా ట్రూత్‌లో "నైజీరియా ప్రభుత్వం క్రైస్తవులను చంపడానికి అనుమతిస్తూనే ఉంది. అక్కడి ఇస్లామిక్ మిలిటెంట్ గ్రూపులు క్రిస్టియన్లపై దాడులు చేస్తున్నాయి. అమెరికా వెంటనే అన్ని సహాయాలను నిలిపేస్తుంది. ఇప్పుడు అమెరికా సైన్యం ఆ దేశంలోకి వెళ్లి ఇస్లామిక్ ఉగ్రవాదులను పూర్తిగా తుడిచిపెట్టే అవకాశం ఉంది" అని పేర్కొన్నారు. దీంతో నైజీరియా ఉలిక్కిపడింది. ఆఫ్రికా ఖండంలో 230 మిలియన్ల అత్యంత జనాభా కలిగిన దేశం నైజీరియా. ఈ జనాబాలో ముస్లింలు, క్రైస్తువులు దాదాపుగా సమానంగా ఉన్నారు. సాయుధ గ్రూపుల ఘర్షణలో అనేక మంది ముస్లిములు అధిక సంఖ్యలో మృతి చెందారు. బొకోహారం వంటి ఉగ్రవాద మతాల వల్ల అన్ని మతాల వారు మరణిస్తున్నారు. క్రైస్తవులే లక్ష్యం అనేదానికి స్పష్టమైన ఆధారాలు లేవు. నైజీరియా అధ్యక్షుడు బోలా అహ్మద్ టినుబు ట్రంప్ వ్యాఖ్యలను తిరస్కరించారు. తమ దేశంపై మత పరంగా అసహనం వ్యక్తం చేయడం సరికాదన్నారు. తమ ప్రభుత్వం నైజీరియన్లకు మతపరమైన స్వేచ్ఛ కోసం, వారి విశ్వాసాలను కాపాడటానికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. పౌరులకు భద్రతను ప్రభుత్వం కల్పిస్తుందని, తీవ్రవాద అంతానికి అమెరికాతో సహా అంతర్జాతీయంగా కలిసి పనిచేస్తామని వెల్లడించారు. నైజీరియాలో సామూహికంగా క్రైస్తవులను హత్యలు చేస్తున్నందున మత స్వేచ్ఛను ఉల్లంఘించే దేశంగా గుర్తించాలని అమెరికా సెనేటర్ టెడ్ క్రూజ్ గతవారం కాంగ్రెస్‌లో ప్రకటించిన తరువాత ట్రంప్ ఈ బెదిరింపులకు చేయడం గమనార్హం. ట్రంప్ ఉద్దేశంవేరని, రక్షణ సాంకేతికత, పునరుత్పాదక ఇంధనం, విద్యుత్‌వాహకాల తయారీకిఅవసరమైన లిథియం, కోబాల్ట్, రాగి, లాంథనం, నియోడైమియం, ప్రసోడైమియం వంటి కీలక ఖనిజనిక్షేపాలు నైజీరియాలో ఉన్నాయని వాటికోసమే ట్రంప్‌బెదిరింపులనిపలువురు విశ్లేషిస్తున్నారు.

# 80 ఏళ్ల తర్వాత సిరియా అధ్యక్షుడు అమెరికా పర్యటన




సిరియా తాత్కాలిక అధ్యక్షుడు అహ్మద్ అల్ - షరా త్వరలో అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. దాదాపు 80 ఏళ్ల తర్వాత సిరియా అధ్యక్షులు వైట్ హౌస్ పర్యటనకు వెళ్లడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ విషయాన్ని సిరియా విదేశాంగ మంత్రి అసద్ అల్ - షైబానీ ఆదివారం వెల్లడించారు. అధ్యక్షుడు అహ్మద్ అల్ - షరా పర్యటన బహుశా నవంబర్ 10 తేదీల్లో ఉండొచ్చని సిరియా అమెరికా ప్రత్యేక రాయబారి థామస్ బరాక్ శనివారం తెలిపారు. కాగా, బషర్ అల్- అసద్ ప్రభుత్వ కాలంలో సిరియాపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలనే దానిపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో సిరియా అధ్యక్షుడు చర్చలు జరపనున్నారని ఆ దేశ విదేశాంగ మంత్రి అహ్మద్ అల్ షైబానీ తెలిపారు. గతంలో అల్ - ఖైదా అనే ఉగ్రవాద సంస్థతో సంబంధం ఉన్న అల్ - నుస్రా ఫ్రంట్ వారసుడైన హయత్ తహ్రీర్ అల్- షామ్ నేతృత్వంలో బషర్ అల్- అసద్ ప్రభుత్వంపై తిరుగుబాటు దాడి చేశారు. దీంతో ఆయన డిసెంబర్ 8న ఆయన పదవీచ్యుతుడయ్యారు. ఆంక్షల చట్టాల వల్ల ఇప్పటికీ ఉగ్రవాదానికి కేంద్రంగా సిరియానే వర్గీకరించబడుతుంది. ఇకపై ఇలాంటి ఆంక్షల చట్టాలు ఉనికిలో ఉంకూడదని.. అటువంటి విధానాలే కొత్త ప్రభుత్వ లక్ష్యమని అహ్మద్ షైబానీ అన్నారు. సిరియాలో చురుకుగా ఉన్న ఉగ్రవాద గ్రూపు ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్)ను ఎదుర్కోవడానికి సిరియా అంతర్జాతీయ మద్దతును కోరుతుందన్నారు. ఉగ్రవాదం ద్వారా ఎంతో నష్టపోయిన సిరియాను మళ్లీ పునర్నిర్మాంచాలంటే.. దానికి కావాల్సింది మానవతా సహాయం కంటే.. పెట్టుబడులే ముఖ్యం. సిరియా పునర్నిర్మాణానికి పెట్టుబడుల పైన దృష్టి పెట్టేలా వాషింగ్టన్‌లో చర్చలు జరుగుతాయని అల్ షైబానీ అన్నారు.

# వారు బలమైన నాయకులు



అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్.. రష్యా, చైనా దేశాధినేతలను ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. వారిద్దరూ కఠినమైన, తెలివైన నాయకులని అన్నారు. వారిని సరదాగా తీసుకోవద్దని తెలిపారు. సీబీఎస్ న్యూస్ ప్రోగ్రాం '60 మినిట్స్'లో పాల్గొన్న ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇది సీబీఎస్ ఛానల్‌తో ఆయనకు జరిగిన న్యాయపరమైన వివాదం పరిష్కారమైన తర్వాత ఇచ్చిన మొదటి ఇంటర్వ్యూ కావటం గమనార్హం. అయితే ఈ కార్యక్రమంలో పుతిన్, జిన్‌పింగ్‌లను ఉద్దేశిస్తూ అడిగిన ప్రశ్నలకు ట్రంప్ పై విధంగా సమాధానమిచ్చారు. "పుతిన్, జిన్‌పింగ్ ఇద్దరూ బలమైన నాయకులు. కఠినమైనవారు, తెలివైనవారు, గంభీరమైన వ్యక్తులు. వీరిని తేలికగా తీసుకోవద్దు" అని ఓ ప్రశ్నకు ట్రంప్ సమాధానమిచ్చారు. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధంపై అడిగిన ప్రశ్నకు ట్రంప్ సమాధానమిస్తూ.. ఆ యుద్ధానికి బాధ్యతను అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ మీద వేశారు. అది తన పాలనలో ఎప్పుడూ జరిగేది కాదని ఆయన అన్నారు. "నేను అధ్యక్షుడిగా ఉన్నప్పుడు.. పుతిన్ తాను గెలుస్తున్నానని అనుకునే పరిస్థితి లేదు. యుద్ధం నా పాలనా కాలంలో జరిగేది కాదు. పుతిన్ కూడా ఇదే విషయాన్ని చెప్పారు. జో బైడెన్ అధ్యక్షుడిగా ఉన్నందుకే యుద్ధం జరిగింది" అని ట్రంప్ వివరించారు. తన నాలుగేండ్ల పాలనలో ఇలాంటి యుద్ధం జరగలేదనీ, అలాంటి పరిస్థితి కూడా రాదని చెప్పారు. తన అధ్యక్ష పదవి కాలంలో సైనిక శక్తిని పెంచినట్టు ట్రంప్ చెప్పుకొచ్చారు. జిన్‌పింగ్‌తో పూర్వ సంబంధం గురించి అడిగినప్పుడు ట్రంప్ సమాధానమిస్తూ.. "మేము చాలా బాగా కలిసిపోతాం. ఎప్పటినుంచో అలాగే ఉన్నాం. ఆయన శక్తివంతమైన, బలమైన, ప్రభావవంతమైన నాయకుడు" అని చెప్పారు. రెండు దేశాల మధ్య(అమెరికా, చైనా) సంబంధం ఇప్పటికీ చాలా మంచిగానే ఉన్నదని తెలిపారు.

# నా ప్రతీ కదలికను గమనిస్తున్నారు



టర్నింగ్ పాయింట్ యూఎస్ఏ దివంగత వ్యవస్థాపకుడు చార్లీ కిర్క్ భార్య, ఆ సంస్థ ప్రస్తుత సీఈఓ అయిన ఎరికా కిర్క్ వ్యక్తిగత జీవితంపై మీడియా నిఘా తీవ్రమైంది. ఇటీవల అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆమెను కౌగిలించుకోగా.. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అయ్యాయి. దీంతో అంతా జేడీ వాన్స్.. తన భార్య ఉషా చిలుకూరికి విడాకులు ఇచ్చి ఎరికా కిర్క్‌ను పెళ్లి చేసుకోబోతున్నారని వార్తలు వచ్చాయి. అయితే తాజాగా ఈ కామెంట్లపై ఎరికా కిర్క్ స్పందించారు. తాజాగా ఒక టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. గట్టిగా బదులిచ్చారు. ఎరికా కిర్క్ తన బాధను, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ... చార్లీ కిర్క్ హత్య కేసు విచారణలో పూర్తి పారదర్శకత అవసరమని డిమాండ్ చేశారు. "నా భర్త హత్య జరిగినప్పుడు అతడిపై కెమెరాలు ఉన్నాయి. నా కుటుంబం దుఃఖంలో ఉన్నప్పుడు కెమెరాలు ఉన్నాయి. ఇప్పుడు నాపై, నా ప్రతి కదలికపై, నా ప్రతి నవ్వుపై, ప్రతి కన్నీటిపై కెమెరాలు విశ్లేషిస్తున్నాయి" అని ఆమె భావోద్వేగంతో మాట్లాడారు. హంతకుడు టైలర్ రాబిన్సన్ విచారణలో కెమెరాలను అనుమతించాలని కోరుతూ.. "దాచడానికి ఏమీ లేదు. నిజమైన దుష్టత్వాన్ని ప్రతి ఒక్కరూ చూడాలి. ఇది భవిష్యత్తు తరాలపై ప్రభావం చూపే అంశం" అని ఎరికా స్పష్టం చేశారు. చార్లీ కిర్క్ మరణానంతరం తక్కువ సమయంలోనే టీపీయూఎస్ఏ సీఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎరికాపై కొందరు వ్యాఖ్యాతలు విమర్శలు గుప్పించారు. ఈ ఉద్రిక్తత మధ్యే మిస్సిసిప్పిలో జరిగిన కార్యక్రమంలో జేడీ వాన్స్‌ను పరిచయం చేస్తూ ఎరికా చేసిన వ్యాఖ్యలు మరింత వివాదాస్పదం అయ్యాయి. "చార్లీ స్థానాన్ని ఎవరూ భర్తీ చేయలేరు. కానీ వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్‌లో నా భర్త పోలికలు కొన్ని కనిపిస్తున్నాయి" అని ఆమె అనడం, ఆ తర్వాత వేదికపై వాన్స్‌ను గట్టిగా కౌగిలించుకోవడం మీడియా దృష్టిని ఆకర్షించింది. ఈ ఆలింగన సమయంలో వాన్స్ చేతులు ఎరికా నడుముపై ఉండగా.. ఆమె తన చేతి వేళ్లను వాన్స్ జుట్టులో ఉంచడం అనేక ఊహాగానాలకు దారితీసింది.

# టీవీ నటికి లైంగిక వేధింపులు - నిందితుడు అరెస్ట్

బెంగళూరు: బెంగళూరులో ఓ టీవీ నటిని సోషల్ మీడియా వేదికగా లైంగికంగా వేధించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. అంతర్జాతీయ టెక్నాలజీ రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలో డెలివరీ మేనేజర్‌గా పనిచేస్తున్న నిందితుడిని అదుపులోకి తీసుకుని జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు. తెలుగు, కన్నడ టీవీ సీరియళ్లలో నటించే 41 ఏళ్ల టివి నటికి మూడు నెలల క్రితం 'నవీన్జ' అనే ఫేస్‌బుక్ ఖాతా నుంచి ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. ఆమె దాన్ని అంగీకరించకపోయినా, మెసెంజర్ ద్వారా నిందితుడు రోజూ అసభ్యకరమైన సందేశాలు పంపడం ప్రారంభించాడు. నటి అతడిని బ్లాక్ చేయడంతో, అనేక కొత్త ఖాతాలు సఅష్టించి వేధింపులను కొనసాగించాడు. అసభ్య సందేశాలతో పాటు తన మర్మాంగాల వీడియోలను కూడా పంపినట్లు బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. నవంబర్ 1 న నిందితుడు మళ్లీ మెసేజ్ చేయడంతో నటి అతడిని నేరుగా కలవాలని కోరారు. అతడిని కలిసి వేధింపులు ఆపాలని హెచ్చరించినా వినలేదు. దీంతో ఆమె పోలీసులను ఆశ్రయించి లైంగిక వేధింపులు, ఆన్‌లైన్ దుర్భాషల కింద కేసు నమోదు చేశారు. విచారణ చేపట్టిన పోలీసులు నిందితుడిని నవీన్ కె మోన్‌గా గుర్తించి అరెస్ట్ చేశారు.

# సంపాదకీయం

## సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకుని పరిహారం ఉండాలి

మొంథా తుఫాన్ రెండు తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేసింది. అపారంగా పంటలకు నష్టం జరిగింది. రోడ్లు, భవనాల శాఖకు, విద్యుత్ సంస్థకు అపార నష్టం జరిగింది. నదులు, వాగులు, వంకలు, చెరువులు ఉప్పొంగి అనేక చోట్ల గండ్లు పడ్డాయి. వందలాది గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. అనేక ఇళ్లు నేల కూలాయి. వేల కోట్లలో నష్టం జరిగింది. తెలంగాణలో వరంగల్, ఖమ్మం, సూర్యాపేట, నల్గొండ, హనుమకొండ, నాగర్‌కర్నూల్, మహబూబాబాద్, జనగాం, కరీంనగర్ మొదలైన జిల్లాల్లో 2.5 లక్షల ఎకరాల్లో వరి, 1.51 లక్షల ఎకరాల్లో పత్తితో పాటు మిర్చి, మొక్కజొన్న మొదలైన పంటలు 5 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్నాయని వ్యవసాయ శాఖ ప్రాథమిక అంచనా వేసింది. క్షేత్రస్థాయి పరిశీలనలో పంటల విస్తీర్ణత ఇంకా ఎక్కువగా ఉంటుంది. పంట నష్టంతోపాటు రెండు డిస్కంల పరిధిలో విద్యుత్ సంస్థకు 10 వేల కోట్ల దాకా నష్టం జరిగింది. 4,576 కిలోమీటర్ల మేర రహదార్లు దెబ్బతిన్నాయి. 302 కల్వర్టులు ధ్వంసమయ్యాయి. రహదారుల మరమ్మతులకు 2,713 కోట్ల అవసరమని ఆర్ అండ్ బి శాఖ మంత్రి పేర్కొన్నారు. తుఫాన్ వల్ల జరిగిన మొత్తం నష్టం రూ. 5,265 కోట్లుగా ప్రాథమిక అంచనా వేశారు. నష్టం ఇంకా పెరుగుతుంది. తెలంగాణలో పంట కాల్వల, మురుగు కాల్వల నిర్వహణ సరిగా లేకపోవటం, ముళ్లకంపలు, పూడికలతో కాల్వలు నిండి ఉండటం వల్ల వరదలు, భారీ వర్షాలు వచ్చినప్పుడు కాల్వలకు గండ్లు పడి పంటలు ముంపునకు గురవుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో మురుగు నీటి కాల్వలే లేవు. తెలంగాణ ప్రభుత్వం ఎకరా పంటకు నష్ట పరిహారంగా 10 వేల రూపాయలు ప్రకటించింది. ఇది రైతుకు ఊరటనివ్వదు. ఎకరా సేద్యానికి రూ. 35 వేలకు పైగా రైతు పెట్టుబడి పెట్టాడు. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఇచ్చే పరిహారం రైతు నిలదొక్కుకోవటానికి ఉపయోగపడదు. రైతులు ఎదుర్కొంటున్న సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకుని కనీసం ఎకరాకు రూ. 20 వేల పరిహారం ఇవ్వాలి. కౌలు రైతులకు పరిహారమే లభించడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో కృష్ణా, అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు మొదలగు జిల్లాల్లో మొంథా తుఫాన్‌వల్ల లక్షా, 38 వేల హెక్టార్లలో పంటలకు నష్టం జరిగిందని, 12,215 హెక్టార్లలో ఉద్యాన వన పంటలు దెబ్బతిన్నాయని, ఆక్వారంగంలోని 32 వేల ఎకరాల్లో రైతాంగం నష్టపోయారని, 2,261 పశువులు చనిపోయాయని, 4,794 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్ల, కల్వర్టులు, వంతెనలు దెబ్బతిన్నాయని, 311 కల్వర్టుల, వంతెనలకు నష్టం వాటిల్లిందని, విద్యుత్ సంస్థకు అపారంగా నష్టం జరిగిందని, మొత్తం నష్టం 5,244 కోట్ల రూపాయలగా ప్రాథమిక అంచనాను కూటమి ప్రభుత్వం కేంద్రానికి పంపింది. క్షేత్ర స్థాయి పరిశీలనలో నష్టం చాలా ఎక్కువ ఉండే పరిస్థితి ఉంది. అనేక చెరువులు, వాగులకు గండ్లు పడి పంటలతోపాటు వందలాది గ్రామాలు నీటమునిగాయి. అనేక చోట్ల రాకపోకలు స్తంభించి పోయాయి. వరదలకు కొద్ది మరణాలు సంభవించాయి. ఆంధ్రప్రదేశ్‌లో పంటల నష్టంపై భిన్నాభిప్రాయా లున్నాయి. 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, కూటమి ప్రభుత్వం పంట నష్టాన్ని తక్కువ చేసి చెబుతుందనే విమర్శలు వస్తున్నాయి. కూటమి ప్రభుత్వ పంట నష్టం తక్కువగా చెప్పడం ద్వారా రైతులకు నష్టపరిహారం కింద ఇచ్చే మొత్తాన్ని తగ్గించుకోవడం కోసమేననే అభిప్రాయాలు వస్తున్నాయి. పంటలు కోల్పోయిన రైతాంగానికి ఇచ్చే పరిహారం కూడా, వారికి ఊరట ఇవ్వటం లేదు. రైతు ఇప్పటికే ఎకరాకి రూ. 35 వేలు దాకా సేద్యానికి పెట్టుబడి పెట్టాడు. కౌలు రైతులు అదనంగా మరో రూ. 15 వేలు కౌలు రూపంలో చెల్లించాడు. ప్రభుత్వం ప్రకటించే నష్ట పరిహారం ఎకరాకు ఎంత అన్నది ఇంకా ప్రకటించలేదు. కనీసం ఎకరాకి రూ. 20 వేలు నష్ట పరిహారం ప్రకటించాలి. కౌలు రైతులకు నష్ట పరిహారం సమస్యగా మారింది. వైసిపి పాలన కాలంలో పంటల బీమా పథకానికి ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లించడం వల్ల పంట నష్టానికి కొంత మేరకు పరిహారం అందేది. కారణం తెలియదు గాని చంద్రబాబు ప్రభుత్వం రైతాంగం తరపున ఈ సంవత్సరం ప్రీమియం చెల్లించలేదు. ఫలితంగా బీమా సంస్థల నుంచి రైతాంగానికి పరిహారం లభించక నష్టపోతున్నారు. బీమా పరిహారం లభించి ఉంటే, అది రైతుకు ఉపయోగం ఉండేది. ఇన్‌పుట్ సబ్సిడీ కింద ఇప్పటికే రైతులకు రూ. 595 కోట్లు కూటమి ప్రభుత్వం ఇవ్వాల్సిఉంది. పంటలు ముంపునకు గురైనప్పుడు, రైతాంగం నుండి ఎటువంటి వంకలు పెట్టకుండా మద్దతు ఇచ్చి ప్రభుత్వ సంస్థలే కొనుగోలు చేయాలి. మొంథా తుఫాన్ గురైన రైతుల నుండి పంట కొనుగోళ్లు చేయాలంటే, పంట నష్ట పరిహారం కోసం పేర్లు నమోదు చేసుకోరాదని, చేసుకుంటే నష్ట పోగా మిగిలిన పంటను మిల్లర్లు ఇచ్చే రేటుకు అమ్ముకోమని, కొనుగోలు కేంద్రాల్లో కొనే అవకాశం లేదని అధికారులు కొన్ని ప్రాంతాల్లో రైతులకు తెగేసి చెబుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ముంపునకు గురైన పంటలకు మద్దతు ధర ఇచ్చే అవకాశం లేదని మిల్లర్లు చెబుతున్నారు. అలాంటప్పుడు మిల్లర్లు ఇచ్చిన ధరకే రైతులు అమ్ముకోవాలి. ఫలితంగా రైతు తీవ్రంగా నష్టపోతాడు. రాష్ట్రంలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు ప్రతి సంవత్సరం సంభవిస్తూనే ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో వరదలు రావటానికి, పంటలు ముంపుకి గురి కావటానికి కారణమైన నదుల, వాగుల, కాల్వల, చెరువుల కరకట్టలను పటిష్ట చేయడం, పూడికలు తీయడం, డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరణ చేయడం ద్వారా నష్టాన్ని తగ్గించవచ్చు. వీటి పట్ల రాష్ట్ర పాలకులు దృష్టి పెట్టకపోవడం వల్ల తుఫాన్ల సందర్భంగా పంటలకు అపార నష్టం జరుగుతున్నది. రెండు రాష్ట్రాల్లో తీవ్ర సంక్షోభంలో ఉన్న రైతాంగం, మొంథా తుఫాన్ వల్ల పంటలు నష్టపోయి మరింత సంక్షోభంలో కూరుకుపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి.

ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. కౌలు రైతులతోసహా నష్టపోయిన రైతులకు ఎకరాకు కనీసం రూ. 20 వేలు ఇవ్వాలి. ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతుల నుండి మద్దతు ధరకు కొనుగోలు చేయాలి. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకులు ఇచ్చిన పంట రుణాలు రద్దు చేయాలి. పంటకాల్వల, డ్రైనేజీ కాల్వలను ఆధునీకరణ చేయాలి. సహాయం పొందడం పాలకుల భిక్షకాదని, అది తమ హక్కు అని రెండు రాష్ట్రాల రైతాంగం సాధనకు ఉద్యమించాలి.

# సునామీలతో మానవాళికి ముప్పు

సునామీలు అరుదుగా సంభవిస్తాయి. వస్తే మాత్రం మానవాళికి అమితంగా నష్టం చేకూరుస్తాయి. క్షణాల్లో ప్రాణాలను కబళిలిస్తాయి. ఊరూవాడ మొత్తాన్ని ఏకం చేస్తాయి. భారీగా ప్రాణనష్టం, ఆస్తినష్టానికి కారణ భూతాలు అవుతాయి. సునామీ లపై ప్రజలలో అవగాహన స్థాయి పెంచేందుకు ప్రతియేటా నవంబర్ 5న ప్రపంచ సునామీ అవగాహన దినోత్సవంగా పాటించాలని ఐక్యరాజ్య సమితి పిలుపు నిచ్చింది. క్రీ.పూ. 426 ఆరంభంలో గ్రీకు చరిత్రకారుడు తుసైదిదేస్ తన పుస్తకం పెలిపొంనేసియన్ యుద్ధ చరిత్రలో సునామి కలుగచేసే కారణముల గురించి చర్చించి, అవి భూకంపం వల్లే సంభవిస్తాయని చెప్పాడు. ప్రపంచ వ్యాప్తంగా వందేళ్లలో 58 సునామీలు సంభవించాయి. రెండున్నర లక్షల మంది మృత్యువాత పడ్డారు. 2004లో వచ్చిన సునామీతో సుమారు 2,40,000 మంది వరకు అసువులు బాసారు. మరో 48,000 మంది కనిపించకుండా పోయిన విషయం విదితమే. ఈ సునామీ 14దేశాల వారిని ప్రభావితం చేసింది. అంతకు ముందు 1960 మేలోనూ, 1945 నవంబర్‌లోనూ సునామీలు సంభవించాయి. జపాన్ కు చెందిన గోహి అనే రైతు 1985లో సముద్రం వెనక్కి వెళ్లడాన్ని గుర్తించాడు. శబ్ద తరంగాల్లో మార్పును గమనించాడు. దీంతో సునామీ రాబోతుందని గుర్తించాడు. ప్రజలకు హెచ్చరిక చేయడానికి తన వరిపొలం మొత్తాన్ని తగుల బెట్టాడు. ఈ మంటల ద్వారా ప్రజలు రానున్న ఉపద్రవాన్ని గుర్తిస్తారని భావించి రైతు ప్రజల ప్రాణరక్షణకు పూనుకున్నాడు. ఇలా ఆయన ప్రేరణతో "వరల్డ్ సునామీ అవేర్నెస్ డే" వచ్చింది. అప్పటి వరకు సునామీపై ముందస్తు సమాచారం అందించే కేంద్రం ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేదు. దీంతో భారత ప్రభుత్వం కూడా తేరుకుని సునామీ హెచ్చరిక కేంద్రం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఆ మేరకు అప్పటికే ఇంకాయిస్ ద్వారా మహా సముద్ర సమాచార సేవలు అందుతుండడంతో దీనికి అనుబంధంగానే సునామీ హెచ్చరిక కేంద్రం నెలకొల్పింది. 2005 నుంచి 2007 వరకు ఆపరేషన్ ప్రక్రియ కొనసాగింది. 2007లో పూర్తి స్థాయిలో "ఇండియన్ సునామీ ఎర్లీ వార్నింగ్ సిస్టం" కేంద్రంగా అవతరించింది. మత్స్యకారులకు ఉపయోగకర సేవల కోసం హైదరాబాద్ లో 1999లో ప్రగతినగర్ సమీపంలో పొటెన్షియల్ ఫిషింగ్ జోన్ (పీఎఫ్జెడ్)గా ఇంకాయిస్ ఆవిర్భవించింది. సునామీకి ముందు మొదట సముద్రంలో భూమి కంపిస్తుంది. అలా భూప్రకంపనలు జరిగిన 5%-%6 నిమిషాలకు ఇంకాయిస్ కు సమాచారం అందుతుంది. సముద్ర భూభాగంలో అమర్చిన సిస్మో మీటర్ల ఆధారంగా శాటిలైట్ ద్వారా భూకంపనలు జరిగిన సమాచారం ఇంకాయిస్ కు చేరుతుంది. ఆ తర్వాత భూకంపం ప్రభావంతో సునామీ ఉత్పన్నమయ్యే అవకాశం ఉందా? లేదా? అనే దానిపై దృష్టి సారిస్తారు. సముద్ర జలాలకు కొద్ది కి.మీ దూరంలో ఏర్పాటుచేసిన 'సునామీ బోయ్ నెట్వర్క్' పరికరాల ఆధారంగా కెరటాల ఎత్తు, వాయు దిశను పరిశీలించి సునామీని గుర్తిస్తారు. సునామీ అన్న పదం జపనీస్ భాషకు చెందింది. హార్బర్ కెరటం అని దీని అర్థం. సునామీలు ఏర్పడినప్పుడు రాకాసి అలలు 100 అడుగుల ఎత్తు వరకు వెళతాయి. పసిఫిక్ మహాసముద్రంలో రింగ్ ఆఫ్ ఫైర్ కారణంగానే 80 శాతానికి పైగా సునామీలు సంభవిస్తున్నాయి. సునామీ అలలు గంటకి 805 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. ఒక జెట్ విమానం స్పీడ్‌తో ఇది సమానం. ప్రపంచంలో జపాన్ తర్వాత అమెరికాలోని హవాయి, అలస్కా, వాషింగ్టన్, ఒరెగాన్, కాలిఫోర్నియాకు సునామీ ముప్పు ఎక్కువ. అందులో హవాయి దీవులకి ఉన్న ముప్పు మరెక్కడా లేదు. ప్రతీ ఏడాది అక్కడ సునామీ సంభవిస్తుంది. ప్రతీ ఏడేళ్లకి తీవ్రమైన సునామీ ముంచేస్తుంది. హిందూ మహాసముద్రంతో అనుబంధంగా ఉన్న 28 దేశాలకు సునామీ హెచ్చరికలు మన హైదరాబాద్ నుంచే వెళ్తుంటాయని చాలా మందికి తెలియని విషయం. సముద్రాల్లో ఏర్పడే భూప్రకంపనల నుంచి సునామీ రాక.. సముద్రపు అలల ఎత్తు.. వేగం.. వాటి తీవ్రత ఏమేర ఉంటుందో నిమిషాల్లో భారత్‌తో పాటు ఆయా దేశాలకు చేరవేసే 'విజ్ఞాన వాహిని' భాగ్యనగర సొంతమనే విషయం గర్వకారణం. నగర కీర్తి కెరటంగా 'ఇంకాయిస్' (భారత జాతీయ మహా సముద్ర సమాచార సేవా కేంద్రం) పరిఢ విల్లుతోంది. ప్రపంచంలో మూడు దేశాల్లో సునామీ హెచ్చరిక కేంద్రాలు ఉంటే అందులో హైదరాబాద్ లోని ఇంకాయిస్ ఒకటి. మిగతా రెండు ఇండోనేషియా, ఆస్ట్రేలియా దేశాల్లో ఉన్నాయి. సముద్రంలో చేపలు ఎక్కువగా లభ్యమయ్యే ప్రాంతాలను గుర్తించి వారికి చేరవేసే కేంద్రంగా మాత్రమే ఉండేది. ఆ తర్వాత కొద్ది కాలానికి "ఓషియన్ స్టేట్ పోర్కాస్ట్ సేవలను" ప్రారంభించింది. సముద్ర భాగంలో వాయు దిశ, అలల వేగం, వాటి ఎత్తు, ఉష్ణోగ్రత వివరాలను అందించే సేవలకు అంకురార్పణ చేసింది. సునామీ, సముద్ర విపత్తులపై ఇంకాయిస్ విస్తృతమైన అవగాహన కల్పిస్తోంది. ముఖ్యంగా తీర ప్రాంతాల్లో సునామీ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. సునామీ వచ్చే సమయంలో సంకేతాలు ఏవిధంగా ఉంటాయి, ప్రకృతి పరంగా జరిగే మార్పులు, ప్రమాదం నుంచి బయట పడేందుకు అనుసరించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తోంది. ఆయా ఆధునిక పరికరాల ద్వారా సునామీ రాకను గుర్తించడమే కాకుండా తీరాన్ని ఎంత సమయంలో చేరుకుంటుంది, ఎంత ఎత్తులో కెరటాలు వస్తాయి, దాని తీవ్రత ఏమేర ఉంటుందో ఇంకాయిన్ అంచనా వేస్తుంది. అలా సేకరించిన సమాచారాన్ని జిల్లా స్థాయిలో ఉండే డిస్ట్రిక్ ఎమర్జెన్సీ సెంటర్లు, రాష్ట్ర స్థాయిలో ఉండే ఎస్ఈఓసీ (స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్), జాతీయ స్థాయిలో ఉండే ఎన్డీఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ), ఎంహెచ్ఏ (మినిస్ట్రీ ఆఫ్ హోం సైన్సెస్)లకు వెబ్సైట్, మెయిల్, ఎస్ఎంఎస్ ల ద్వారా కేవలం పది నిమిషాల లోపే చేరవేస్తుంది. మూడు స్థాయిల్లో ఇంకాయిస్ సమాచారం అందిస్తుంది. వార్నింగ్, అలర్ట్, వాచ్ స్థాయిల్లో సందేశం పంపుతుంది.





రామ కిష్టయ్య సంగన భట్ల...

# పరమ పవిత్రం... కార్తీక పౌర్ణమి



కార్తీకమాసంలో వచ్చే పౌర్ణమి చాలా పవిత్రమైనది ఇది అత్యంత మహిమాన్వితమైనదని పురాణాలు చెబుతున్నాయి. ఈ మాసంలో ప్రతి దినమూ పవిత్ర మైనదే.. సోమవారాలు, రెండు ఏకాదశులు, శుద్ధ ద్వాదశి పౌర్ణమి దినాలు ఒకదాని కంటే మరొకటి అధిక ప్రభావంతమైనవి. నెలరోజులు చేసే కృత్యాల ఫలితం ఒక ఎత్తు, పౌర్ణమి నాటి కృత్యాల ఫలితం ఒక్కటీ ఒక ఎత్తు. అందువల్ల అనేక వ్రతాలు పూజలు, కృత్యాలకు, దైవారాధనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పురాణాలు వివరిస్తున్నాయి. పౌర్ణమిరోజున దీపారా ధనకు విశేష ప్రాముఖ్యముంది. శివ, విష్ణు దేవాలయాల్లో రెండింటా దీపాలు వెలిగిస్తారు. విష్ణు ఆలయాల్లో గోపురం మీదా, ధ్వజస్తంభం ఎదుట, తులసికోట దగ్గర, దేవుడి సన్నిధి లోనూ ప్రమిదల్లో, ఉసిరికాయలపై బియ్యప్పిండితో చేసిన ప్రమిదల్లో దీపాలు వెలిగించాలి. ఈ దీపాలను చక్కగా కుంకుమ, పూలతో అలంకరించుకొని వెలిగించాలి. శివాల యంలో ధ్వజస్తంభంపై నందాదీపంతో పేరుతో అఖండదీ పాన్ని, ఆకాశదీపం పేరుతో ఎత్తైన ప్రదేశాల్లో భరిణల్లో (కుండలు, లోహపాత్రలతో తయారుచేసి, వేలాడదీస్తారు. అరటి దొన్నెల్లో దీపాలు వెలిగించి చెరువులు, నదులు వంటి జల వనరుల్లో విడిచి పెడతారు. ఇలా చేయడం వల్ల అష్టైశ్వర్యాలు కలగడంతో పాటు ఎంతో పుణ్యం వస్తుంది. వైజ్ఞానిక పరంగా ఆలోచిస్తే ఈ కార్తీక దీపాల వెలుగుల నుంచి వచ్చే వాయువుల వల్ల వాతావరణంలోని కాలుష్యం తగ్గిపోయి వాతావరణం శుద్ధి అవుతుంది. ఫలితంగాఆరోగ్యం చేకూరుతుంది. కార్తీక పౌర్ణమి నుంచి ఆచరించే వ్రతాల్లో భక్తేశ్వర వ్రతం ఒకటి. ఇది స్త్రీలకు సౌభాగ్యం కలిగి స్తుంది. భక్తురాలి కోరికను మన్నించి వరాలిచ్చే వ్రతం అని దీనికి పేరు, ఇది ప్రాచుర్యంలోకి రావడానికి ఒక కథ ఉంది పాండ్యుడు, కుముద్వతి దంపతులు సంతానార్థం శివుని ఆరా ధించి ప్రత్యక్షం చేసుకున్నారు.


వారు చేసిన ఆరాధనలోని చిన్న లోపం వల్ల వరం ఇవ్వదలచు కోలేదట శివుడు. అందుకే "అల్పాయుష్కుడు, అతి మేధావి అయిన కొడుకు కావాలా పూర్ణాయుష్కురాలు, విధవ అయిన కుమార్తె కావాలా?'' అని అడిగితే.. కుమారుణ్ణే కోరుకున్నారా దంపతులు. శివుడి వరం తోటి ఆ దంపతులకి కుమారుడు పుట్టాడు. అయితే ఆ కుమారుడు పెరుగుతున్న కొలదీ ఆ తల్లిదండ్రుల్లో గుబులు పెరుగు తోంది. ఆ సమయంలో శివభక్తి పరాయణురాలైన అలకాపురిరాజకుమార్తెపై వారి దృష్టి పడింది. ఆమె పిలిస్తే శివుడు పలికే టంత భక్తి, శక్తి కలదని విన్నారా దంపతులు. ఆ పిల్లను తమ కోడలిగా చేసుకుంటే తమ బిడ్డను పూర్ణాయుష్కుడిగా మార్చే బాధ్యత ఆమె చూసుకుంటుందని ఆలోచించి అలాగే చేశాడు వివాహమైన కొన్నాళ్లకే భర్తకోసం యమభటులు వచ్చేసరికి అసలు విషయం తెలిసింది ఆ సాధ్వికి, తక్షణమే తన భక్తి ప్రభావంతో శివుడ్ని ప్రార్థించి ప్రత్యక్షం చేసుకుని భర్తను పూర్ణాయుష్కుడిగా మార్చుకునే వరం పొందిందని పురాణ కథనం . ఈ పౌర్ణమికి త్రిపుర పూర్ణిమ అని మరోపేరు. తారకాసురుడి ముగ్గురు కుమారులు బ్రహ్మను మెప్పించి, ఎక్క డికైనా స్వేచ్ఛగా సంచరించ గలిగే మూడు నగరా లను వరంగా పొందారు. అలాగే ఎవరివల్లా మరణం లేకుండా వరం కోరారు. అది సాధ్యం కాదన్నాడు బ్రహ్మ. అలాగైతే రథంకాని రథంపై, విల్లుకాని విల్లుతో, .. నారికాని నారి సారించి, బాణం కాని బాణం సంధించి, మూడు నగరాలూ ఒకే సరళరే ఖలోకి వచ్చాక ఒకే బాణంతో ముగ్గురునీ ఏక కాలంలో కొడితేనే మరణం సంభవించేలా వరం కోరారు. ఇవ్వక తప్పలేదు బ్రహ్మకు, ఆ వర బలంతో లోకాలన్నింటా కల్లోలం సృష్టించారు. వివిధ లోకవాసులు విసిగిపోయి బ్రహ్మకు మొర పెట్టు కున్నారు.

వరం ఇచ్చింది తానే కాబట్టి ఏమీ చేయలేను.. మీరు విష్ణువు దగ్గరకు వెళ్ళండి అనిచెప్పాడు. విష్ణువు కూడా తనకా శక్తిలేదని, వారిని వెంటబెట్టుకుని శివుడి దగ్గరకు వెళ్లాడు, దేవతలం దరూ సహకరిస్తే తానీవని చేయగలనన్నాడు శివుడు ఆ మాటతో భూమి రథం కాని రథంగా మారింది మేరు పర్వతం విల్లుకాని విల్లుగా, ఆదిశేషువు అల్లె తాడు కాని అల్లెతాడుగా, శ్రీ మహావిష్ణువు బాణం కానీ బాణంగా మారారు. వీరందరి సమాహార శక్తితో శివుడు త్రిపురాసురులను సంహరించాడని, అందు వల్ల కార్తీక పౌర్ణమికి ఈ పేరు వచ్చిందని పురాణ కథనం..కార్తీక పౌర్ణమిరోజు చేసే స్నానం, దీపారాధన, ఉపవాసం వంటి అన్నింటి లోనూ ఆరోగ్య, ఆధ్యాత్మిక భావ నలు అంతర్లీనంగా ఉన్నాయి. ఈ మాసమంతా సూర్యోదయానికి ముందే తలస్నానం చేయడం వల్ల ఆరోగ్యం కలుగుతుంది. ప్రస్తుతకా లంలో ఉద్యోగాల బిలో కానీ ఇతర ఏ కారణం చేతనైనా రోజూ దేవుడ్ని పూజించి దీపారాధన చేసే సమయం లేనివారు, నిష్టను ఆచరించలేని వారు కార్తీక పౌర్ణమినాడు ఆచరిస్తే చాలు.. నెలంతా పూజ చేసిన ఫలితం కలుగు తుంది. ఈ రోజున స్త్రీల కొరకు ప్రత్యేకంగా ఉపవాసం చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి పగలంతా ఉపవాసం ఉండి, రాత్రి దీపారాధన చేసి, చలిమిడిని చంద్రుడికి నివేదించి పలహారంగా స్వీకరిం చాలి. ఇలా చేయడం వల్ల కడుపు చలువ అంటే బిడ్డలకు రక్ష కలుగుతుందని పెద్దలంటారు. ఆరోగ్యపరంగా చూస్తే ఇలా చేయడం వల్ల గర్భాశయ సమస్యలు దరిచేరవని ఆయుర్వేద శాస్త్ర కథనం. ఈ రోజు మరో ప్రత్యేకత ఏంటంటే.. శివాల యాల్లో జరిపే జ్వాలాతోరణం. కార్తీక పౌర్ణమిరోజు శివుడు త్రిపురాసురులను సంహరించి ఇంటికి వస్తాడు. విజయంతో తిరిగి వచ్చిన పరమశివుడికి దిష్టి తగలకుండా ఉండటం కోసం పార్వతీదేవి జ్వాలాతోరణోత్సవం నిర్వహించిందట. అదే పద్ధతిలో ఈ రోజున శివాలయాల్లో జ్వాలాతోరణోత్స వాన్ని జరుపు తుంటారు. కార్తీక పౌర్ణమి రోజున శివాలయానికి వెళ్లి దీపారాధన చేసి ఈ జ్వాలా తోరణోత్సవాన్ని చూడటం వల్ల సమస్త దోషాలు నశించి సకల శుభాలు చేకూరతాయట. ఇంకా ప్రాంతీయ, ఆచార వ్యవహారాల భేదంతో అనేక వ్రతాలు, పూజలు, నోములు చేస్తారీ రోజు, వాటిలో వృష వ్రతం, మహీఫలవ్రతం, నానాఫలవ్రతం, సౌభాగ్యవ్రతం మనోరథ పూర్ణిమావ్రతం, కృత్తికావ్రతం వంటివి ముఖ్యమైనవి. వీటితోపాటు లక్ష బిల్వార్చన, లక్షప్రదక్షిణ, లక్షవత్తులు, లక్షరుద్రం వంటి పూజలు చేస్తారు.

ప్రత్యేకతలుదైవదర్శనం, దీపారాధన, దీపదానం, సాలగ్రామదానం, దీపోత్సవ నిర్వహణ ఈ రోజు విశేష శుభ ఫలితాలను అనుగ్ర హిస్తాయని కార్తీక పురాణంలో ఉంది. ఎవరి శక్తి సామర్థ్యం లను బట్టి హరిహరులను సేవించి వారి కరుణా కటాక్షాలు పొందాలి. వీరిని ఎంత నిష్టతో పూజిస్తే అంత శుభఫలితాలు ఉంటాయి.

# గురునానక్ జయంతి

పదిమంది సిక్కు గురువులలో ప్రధములు గురునానక్ దేవ్. 1469లో పాకిస్తాన్ లోని ప్రస్తుతం లాహెూర్ సమీపంలోని తల్వాండీ గ్రామంలో (నన్కానా సాహిబ్)లో నానక్ దేవ్ కార్తీక పౌర్ణమి పుణ్య దినాన నవంబర్ 29న హిందూ కుటుంబంలో జన్మించారు. హిందూ ఇస్లామియా మత గ్రంథాలను చదివి, అవగాహన చేసుకుని, రెండు మతాలకు భిన్నమైన సిక్కుమతాన్ని స్థాపించారు. సిక్కు మతం ఏకేశ్వరోపాసక మతం. సిక్కులు ఏక్ ఓంకార్ (ఏకైక దేవుడు)ని విశ్వసిస్తారు. సిక్కుమత స్థాపకులై, ఏకేశ్వరోపాసనను ప్రబోధించి, కుల వ్యవస్థను వ్యతిరేకించారు. నానక్ దేవ్ అనంతరం ఈ గురు పరంపర కొనసాగు తున్నది. ఐదవ గురువు అర్జున్ తమకు ముందు గురువులకు దైవం అనుగ్రహించిన సూక్తులను, బోధనలను సంకలనం చేసి, "గురుగ్రంథ సాహిబ్" పవిత్ర గ్రంథ రూప కల్పన గావించారు. నానక్ తండ్రి కళ్యాణ్ చంద్ దాస్ కలుమెహతాగా సుపరిచితులై, ప్రభుత్వంలో భూ రెవెన్యూ వ్యవహారాల గుమాస్తాగా పని చేసే హిందూ పట్వారీ. తల్లి మాతా త్రిపుర, అక్క బీబీ నాన్కీ, నానక్ దేవ్ బాల్యం నుండే ప్రశ్నించే, ఆలో చించే తత్వం కలవారు. చిరుప్రాయంలోనే మతపరమైన ఉపనయనం చేసి, జంధ్యం వేయబోగా తిరస్కరించి, అంతకంటే భగవంతుని నిజ నామాన్ని హృదయంలో ధరిస్తామని, భగవ న్నామం యజ్ఞోపవీతం నూలుపోగులా తెగిపోవడం, మట్టిలో కలిసి పోవడం ఉండక, అఖండంగా రక్షణ కలిగిస్తుందని వాదించారు. అత్యంత చిన్న వయసునుండి అక్క బీబీనాన్కీ, తమ్మునిలో భగవంతుని జ్యోతిని చూడగా, ఈ రహస్యాన్ని ఎవరితోనూ ఆమె పంచుకోలేదు. ఆమె నాన క్ జీ తొలి శిష్యురాలిగా పేరొందారు. బాల్యంలోనే హిందూ మతంలోని తాత్వికతకు ఆకర్షితులై జీవిత రహస్యాల అన్వేషణకై ఇల్లు వదలి పోయారు. ఈ క్రమంలోనే నానక్ దేవ్ ముఖ్య తాత్వికులైన కబీర్, రవిదాస్ లను కలుసుకున్నారు. బతాలాకు చెందిన వ్యాపారి మూల్ చంద్ చోనా కూతురు సులేఖినిని వివాహ మాడారు. శ్రీచంద్, ,లక్ష్మీదాస్ అనే కుమారులు వారికి కలిగారు – 28ఏళ్ళ వయసులో నానక్ ఒక ఉదయం నది స్నానం, ధ్యానానికి వెళ్ళగా, మూడు రోజులు ఎవరికీ కన్పించలేదు. తిరిగి వచ్చి, దేవుని పవిత్రాత్మను నింపుకున్నాను అని ప్రకటించారు. అనంతరం "హిందువూ లేదు, ముస్లిమూ లేదు" అని మత సామరస్య బోధనలను వ్యాప్తి చేయడం ప్రారంభించారు.



# గత ఏడు సంవత్సరాలుగా కార్మికుల కనీస వేతనాలు పెంచలేదు

**–సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్**



దమ్మపేట నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): కేంద్రం గత ఏడు సంవత్సరాలుగా కనీస వేతనం పెంచడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని, కార్మికుల కనీసవేతనాలు నిర్దిష్ట గడువులో సవరించకపోతే కార్మికుల సంక్షేమం ప్రమాదంలో పడుతుందని రోజువారి వేతనాలపై ఆధారపడుతూ జీవితాలను నెట్టుకొస్తున్న వారి పరిస్థితి దయనీయంగా మారుతుందని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. మంగళవారం దమ్మపేట సిఐటియు మండల మహాసభ మందలపల్లి స్థానిక సిఐటియు కార్యాలయంలో సోయం సూరమ్మ అధ్యక్షతన జరిగింది. అనంతరం మహాసభ ను ఉద్దేశించి పిట్టల అర్జున్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను కార్మికులకు ఉపయోగపడే హక్కులను హరించి వేస్తూ కష్టజీవులు పై ధరల రూపంలో మోయలేని భారలు మోపుతూ వేతన జీవులకు రోజువారి కనీస వేతనాన్ని సవరించి నిర్ణయించకపోవడం దురదృష్టకరమని అన్నారు. స్కీం వర్కర్లుగా పనిచేసే ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం కార్మికులకు కేంద్ర బడ్జెట్ లో నిధులు సక్రమంగా కేటాయించ లేదని వీరికి రావాల్సిన వేతనాలు సకాలంలో రాకపోవడం వలన అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన ఏ హామీని నిలబెట్టుకోవడం లేదని పైగా కొన్ని రంగాలలో కార్మికులు తీసుకుంటున్న వేతనాలను తగ్గిస్తుందని అన్నారు. ఉద్యోగ భద్రత కోసం కనీస వేతనాల కోసం చట్టబద్ధ సౌకర్యాలపై కార్మికులు ఐక్యంగా ఉద్యమించినప్పుడే తమ హక్కులను నిలబెట్టుకుంటారని అన్నారు. మహాసభకు ముందు సిఐటియు అరుణ పతాకాన్ని సిఐటియు నాయకులు సోయం సూరమ్మ ఆవిష్కరించారు. నూతన మండల కార్యదర్శిగా మురహరి రఘు. ఈ మహాసభలో నూతన మండల కార్యదర్శిగా మురారి రఘును ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకున్నది. వీరితోపాటు సోయం సూరమ్మ ఈశ్వరమ్మ బత్తుల శ్రీను సునీత లను మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు బయట నాగేశ్వరరావు రామకృష్ణ భద్రమ్మ కుమారి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్ల వెనక గద్వాల సీఐ ఉన్నారా?



గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి):జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల నియోజకవర్గంలోని కేటి దొడ్డి మండలం పాగుంట శ్రీ స్వయంబు శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలు 19 అక్టోబర్ మొదలుకొని 23 అక్టోబర్ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరిగాయి ఈ జాతరలో దాదాపు 120కి పైగా రక రకాల ఆట వస్తువుల దుకానాలు తిను బండారాలు ఇలా ఎన్నో రకాల దుకాణాలు బొమ్మలు, మిఠాయి దుకానాలు మటన్ చికెన్ అమ్మకాల కోసం ప్రత్యేక గుడిసెల షెడ్ల దుకాణాలను వేసుకొని ఎన్నో ప్రాంతాల నుంచి వచ్చి వారి జీవన భృతి సాగిస్తుంటారు వారిపై వసూళ్లకు పాల్పడ్డారని ఆరోపణల నేపథ్యంలో ఏఆర్ కు అటాచ్ చేసిన ఉన్నతా ధికారులు.వసూళ్ల వెనక గద్వాల సీఐ ఉన్నారని,ఆయన పాత్ర పై అంతర్గతంగా విచారణ జరుగుతున్నట్లు మీడియాలో పెద్ద ఎత్తున బ్రేకింగ్ వార్తలు.జిల్లా అంత ఆసక్తిగా చూస్తున్న ప్రజలు.సీఐపై అంతర్గతంగా విచారణ జరుగుతుందా? లేదా? వసూళ్ల వెనక సిఐ పాత్ర ఉందా! లేదా? అని ఉన్నతాధికారులు ప్రకటన చేసేంతవరకు ఈ సందిగ్ధత కొనసాగే అవకాశం ఉంది!.. అంటున్న ప్రజలు

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



మహబూబ్ నగర్ 4 నవంబర్ (వూదయం ప్రతినిధి): పత్తి రైతులు పత్తిని ఆరబెట్టుకుని నిర్ణీత తేమశాతం ఉ ండేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు మంగళవారం ఆమె మిడ్జిల్ మండలం రాణిపేట గ్రామంలో పద్మనాభ కాటన్ ఇండస్ట్రీస్ సిసిఐ ద్వారా ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.సరైన తేమ శాతం 8 నుండి 12 మధ్య వచ్చిన వెంటనే సి సి ఐ అధికారులు పత్తిని కొనుగోలు చేయాలని కోరారు..పత్తిని ఓవర్ లోడ్ లేకుండా కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని అన్నారు. మంచు కురుస్తున్నందున పత్తిని ఆరబెట్టుకొని పూర్తిగా ఎండిన తర్వాతే కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు కలెక్టర్ వెంట తహశీల్దార్ పులి రాజు తదితరులు ఉన్నారు.

# అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలి

**–జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్**



పెద్దవంగర, నవంబర్ 4 (వుదయం ప్రతినిధి):ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం జిల్లా సహకార అధికారి వెంకటేశ్వర్లు, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ క్రిష్ణవేణి లతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా వరి కోతలు ముందుగానే ప్రారంభించిన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం సేకరణ కొనుగోళ్ల కేంద్రాల నిర్వహణ, రవాణా, కేంద్రాలలో మౌలిక వసతుల ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా కొనుగోలు చేసే ధాన్యాన్ని రవాణా చేసే విషయంలో రైస్ మిల్లర్లు, కాంట్రాక్టర్స్, హమాలీలు, రైతులు కేంద్రాల నిర్వహణ సిబ్బంది అందరూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.

ఇప్పటికే కొనుగోలు చేసిన ధాన్యం రవాణా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో తగిన జాగ్రత్తలు తీసుకొని ధాన్యాన్ని పరిరక్షించాలని పేర్కొన్నారు. అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు, వెయింగ్ యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌలభ్యం కోసం హమాలీల కోసం టెంట్లు వేయించాలని, త్రాగునీటి వసతి కల్పించాలని, కుర్చీలు ఉంచాలని సూచించారు. రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ లు మహేందర్, శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్, ఏపీఎం ఎండీ పాషా, పీఏసీఎస్ సీఈవో మురళి, సీసీ లు

# ఆర్యవైశ్య సంఘంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు



సత్యనారాయణ స్వామి వ్రతం లు నిర్వహిస్తున్న ఆర్యవైశ్య సంఘం సభ్యులు

నర్సంపేట నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో 30 జంటలు పాల్గొని స్వామివారి కార్యక్రమంలో భాగస్వామ్యైనారు. ఈ సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం నర్సంపేట అధ్యక్షులు సింగరికొండ మాధవ శంకర్ గుప్త మాట్లాడుతూ నర్సంపేటలో ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో మండల సంఘం ఆధ్వర్యంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమం అనంతరం అయ్యప్ప స్వాములకు, భక్తులకు తీర్థప్రసాలు అందించి బిక్షను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ, యువజన, మహిళ, ఫ్రెండ్ సర్కిల్, అధ్యక్ష కార్యదర్శ కోశాధికారులు, సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో పనిచేయని ఆర్ఓ వాటర్ ప్లాంటులు



సత్తుపల్లి నవంబర్ 4 (వుదయం ప్రతినిధి ) సత్తుపల్లి వెంగళరావు నగర్, విరాట్ నగర్ లో సింగరేణి సంస్థ ప్రజలకు త్రాగునీరు అందించడం కోసం ఆర్ ఓ వాటర్ ప్లాంట్ లను నిర్మించారు. అది ప్రారంభించిన తర్వాత మున్సిపాలిటీ కి అప్పజెప్పారు. అయితే సంవత్సరంలో పట్టుమని పది రోజులు కూడా పనిచేయడం లేదని తాళవేసి ఉంచుతున్నారని . ఆర్వో వాటర్ ప్లాంట్ నెలలు గడుస్తున్న రిపేర్ చేయించడం లేదని ఆర్వో వాటర్ ప్లాంట్ లు చూసుకొని మురవడం తప్ప అవి పనిచేయడం లేదని పేరుకే ఆర్ ఓ వాటర్ ప్లాంట్ లు ఉన్నాయని. పంపుల్లో నీళ్లు తాగితే అనారోగ్యానికి గురవుతున్నామని, దీంతో అనారోగ్యానికి గురై ఆసుపత్రి చుట్టూ తిరుగుతున్నామని ఆందోళన చెందుతున్నారు. వెంగళరావునగర్ ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ చొరవ తీసుకొని ఆర్వో వాటర్ ప్లాంట్లను రిపేర్ చేయించి ప్రజలకు త్రాగునీరు అందించాలని వెంగళరావునగర్, విరాట్ నగర్ ప్రజల కోరుతున్నారు.

# జిల్లాస్థాయి కాబట్టి పోటీలలో మధిర జడ్.పి.హెచ్.ఎస్ హ.వా విద్యార్థుల హవా



మధిర,నవంబర్ 4(వుదయం ప్రతినిధి): తనికెళ్ల సెయింట్ అలోసిస్ హై స్కూల్లో జరిగిన అండర్ 17 బాలికల జిల్లాస్థాయికబాడీ పోటీల నందు మధిర హరిజనవాడ విద్యార్థులు చక్కని ప్రతిభ కనబరిచి మధిర మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపడానికి కృషి చేసినారు. జడ్.పి.హెచ్.ఎస్ హరిజనవాడ పాఠశాల నుండి భూక్య బిందు,భూక్య సరిత, మాలోతు రాజేశ్వరి జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని మధిర మండలాన్ని ప్రథమ స్థానంలో గెలుపొందడానికి కృషి చేశారు.పాఠశాలప్రధానోపాధ్యాయురాలు నండూరు విజయశ్రీ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కృష్ణవేణి, మరియు పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సిహెచ్ జ్యోతి,ఎస్కే నాగూర్ వలి,కే శ్రీనివాసరావు,పి రాజ్యలక్ష్మి,ఎస్.కె. శంషాద్,జి శ్రీనివాసరావు,ఎన్ వై ఎన్ భట్టాచార్య,ఎం రాజశేఖర్,ఆర్ సమత,ఎస్కే లాల్ అహ్మద్, వి శంకరరావు క్రీడాకారులను మరియు పిడి బొందిలి చైతన్యను అభినందించారు.


# పోచారంలో పిడుగు పడి రైతు, ఎద్దు మృతి



పిడుగు పడి రైతు, ఎద్దు మృతి

పరకాల, నవంబర్ 04(వుదయం జిల్లా ప్రతినిధి):హనుమకొండ జిల్లా పరకాల మండలం పోచారం గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షంతో పాటు పిడుగు పడడంతో పోచారం గ్రామానికి చెందిన కోస మహిపాల్ రెడ్డి (49) అనే రైతుతో పాటు ఎద్దు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది.మహిపాల్ రెడ్డి తన వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా ఒక్కసారిగా భారీ వర్షంతో పాటు పిడుగు పడటంతో ఒక ఎద్దుతో పాటు రైతు మృతి చెందడం జరిగింది.దీంతో పోచారం గ్రామంలో తీవ్ర విషాదం చోటుకుంది. రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# గుండెపోటుతో బొచ్చు సారంగపాణి మృతి



హనుమకొండ, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) :పరకాల పట్టణానికి చెందిన బొచ్చు సారంగబవానిగుండెపోటుతో ములుగులో మృతి చెందారు. పరకాల పట్టణంలోని CSI కాలనీకి చెందిన కాంగ్రెస్ సేవా దళ్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ అన్నయ్య అయిన బొచ్చు సారంగపాణి, వయసు (58) ములుగు మండలం రామన్నగూడెం ఆశ్రమ పాఠశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మంగళవారం తెల్లవారు జామున గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు స్వగ్రామంలో అంత్య క్రియలు జరగనున్నాయి. పలువురు నాయకులు వారి కుటుంబానికి సంతాపం తెలియజేసారు.

# ఉచిత చేప పిల్లలతో మత్స్యకారులకు ఉపాధి

**–జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



అధికారులతో కలిసి చేప పిల్లలను గోదావరిలోకి వదులుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి):మత్స్యకారులకు జీవనోపాధి కల్పించడానికే ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేస్తుందని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం మండలంలోని గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి చేప పిల్లలను గోదావరి లోకి వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ .....2025 – 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35– 40 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలు, 5 పేరినియల్, 6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80– 100 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించారని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తారని తెలిపారు. 15 నుండి 20 రోజులలో పూర్తిచేసే విధంగా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుల్లకోట ప్రాంతంలో మంగళవారం రోజున 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేశామని తెలిపారు. చేపల పై ఆధారపడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహిస్తామని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉ ంటుందని తెలిపారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గుల్లకోటలో లక్ష్మీ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు గత సంవత్సరం మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను అందించడం జరిగిందని, ఎవరికైనా రానట్లయితే మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో టార్పాలిన్ కవర్లను పొందాలని, అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడాలని తెలిపారు. ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, డ్రయ్యర్స్, క్లీనర్స్ సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి ధాన్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్, వైస్ చైర్మన్ ఆరిఫ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పింగళి రమేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ఏజెంట్ లపై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



బూతు లెవెల్ ఏజెంట్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం

మహబూబాబాద్, నవంబర్ 04 (వుదయం జిల్లా ప్రతినిధి) : మహబూబాబాద్ కలెక్టరేట్ ఎన్ఐసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, ఎన్నికల విభాగం సిబ్బంది, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో బూత్ లెవల్ ఏజెంట్ల నియామకంపై సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనల మేరకు జిల్లాలోని డోర్నకల్ పరిధిలో 267, మహబూబాబాద్ పరిధిలో ఉన్న 288, పోలింగ్ కేంద్రాలలో కేంద్రానికి ఇద్దరు చొప్పున అన్ని రాజకీయ పార్టీల బూతు లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు, అందుకు అనుగుణంగా తమ ప్రతిపాదిత ఏజెంట్ల వివరాలు ఎన్నికల సంఘం సూచనల ప్రకారం పూర్తి వివరాలు ఇవ్వాలని, సమావేశానికి హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు, ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి సురేష్ నాయుడు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి, శ్యాంసుందర్, భారతీయ రాష్ట్ర సమితి ప్రతినిధి మార్నేని కిరణ్, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి రామారావు, సిపిఐ పార్టీ ప్రతినిధి అజయ్ సారథి, సిపిఎం పార్టీ ప్రతినిధి రాజమౌళి, కలెక్టరేట్ పరిపాలన అధికారి ఏవో పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఎకరాకు 25 క్వింటాళ్ళు మొక్క జొన్న ప్రభుత్వం కొనుగోలు

**–కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు**



కోరుట్ల నవంబర్ 04 (వుదయం ప్రతినిధి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులు తమ దాన్యాన్ని తేమ లేకుండా అరబెట్టి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం గింజ గింజ వరకు కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు మంగళవారం మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య లతో కలసి ఐకేపీ ప్యాక్స్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు న్యాయం చేయాలని సంకల్పించి తుకాల్లో కోతలు లేకుండా చేసి ధాన్యం డబ్బులు సకాలంలో రైతుల ఖాతాల్లో వేస్తోందని అన్నారు దీంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎకరం విస్తీర్ణానికి 18 క్వింటాళ్ల మొక్కజొన్న కొనుగోలు చేసేదని నేడు 25 క్వింటాళ్ల వరకు కొనుగోలు చేయడానికి ప్రభుత్వం జీవో జారీ చేసిందని మొక్కజొన్న రైతులకు ఇది మంచి అవకాశం అని అన్నారు మండలంలోని ముత్యంపేట రాఘవపేట సిరిపూర్ కుస్తాపూర్ రత్నాపూర్ మొగిలిపేట ఓబులాపూర్ వాల్గొండ గొర్రెపల్లి వివి రావుపేట్ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఇట్టి కార్యక్రమల్లో జువ్వాడి కృష్ణారావు తో పాటు మల్లాపూర్ మార్కెట్ ఛైర్పర్సన్ పుష్పలత నర్సయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి వైస్ చైర్మన్ ఇట్టేది నారాయణ రెడ్డి గడ్డం లకపతి రెడ్డి వాకిటి భూమారెడ్డి తక్కల నరేష్ రెడ్డి నత్తి రాము గంగాధర్ మైపాల్ రెడ్డి ఏలేటి జలపతి రెడ్డి నైనేని రాజేందర్ గంగాధర్ వాసిరామ్ చల్ల లింగం సురేష్ జమాల్ రాజేందర్ సంజీవ్ రాజు మిట్పల్లి జలపతి రెడ్డి పోతు శేఖర్ జమాల్ తదితరులు పాల్గొన్నారు

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో భారీ వర్షం

వరంగల్,నవంబర్ 04 (వుదయం ప్రతినిధి ): ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఉదయం భారీ వర్షం పడింది. వరంగల్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర రహదారులు జలమయమయ్యాయి. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ నిలిచి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ఎనుమాముల మార్కెట్‌లో పత్తి, మొక్కజొన్న తడిసిపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల 'మొంథా' తుపాను ముంపు నుంచి ఇంకా వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలు పూర్తిగా తేరుకోలేదు. తాజా వర్షంతో మరోసారి కాలనీవాసుల్లో ముంపు భయం నెలకొంది. జనగామ జిల్లా వ్యాప్తంగా ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. స్టేషన్‌ఘన్‌పూర్, లింగాల ఘన్‌పూర్, తరిగొప్పుల, నర్మెట్ల, బచ్చన్నపేట మండలాల్లో వర్షం పడుతోంది

## వార్షిక ప్రతిభ పోటీల్లో జిల్లాస్థాయికి ముగ్గురు విద్యార్థులు ఎంపిక




పెగడపల్లి జిల్లా:నవంబర్, 4 (వుదయం ప్రతినిధి): టీ-శాట్ మరియు తెలంగాణ గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలల్లో వార్షిక ప్రతిభ పోటీలు నిర్వహించారు. ఉపన్యాసం, వ్యాసరచన, క్విజ్ వంటి విభాగాల్లో విద్యార్థులు ప్రతిభ చూపించారు. ఉపన్యాస పోటీలో జడ్పీహెచ్ఎస్ గంగారం విద్యార్థిని ఎం. సహస్రి, వ్యాసరచన పోటీలో జడ్పీహెచ్ఎస్ పెగడపల్లి విద్యార్థిని కె. సాయి హర్షిత, క్విజ్ మరియు టాలెంట్ విభాగంలో జడ్పీహెచ్ఎస్ పెగడపల్లి విద్యార్థి కె. నిశాంత్ జిల్లాస్థాయికి ఎంపిక కాగా, మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ వారిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ, ఇలాంటి పరీక్షలు విద్యార్థుల సర్వతోముఖ అభివృద్ధికి దోహదం చేస్తాయని, భవిష్యత్తులో పోటీ పరీక్షలు మరియు జీవన నైపుణ్యాల వికాసానికి సహకరిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సునీత, రఘురాం, జగదీశ్వర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలే న్యాయ నిర్ణేతలని కాంగ్రెస్‌కు అర్థం అయ్యేలా చేయాలి

**- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04(వుదయం ప్రతినిధి): జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో బాగంగా బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో రహమత్ నగర్ డివిజన్ 161,162 బూత్ లో నిర్వహించిన ప్రచారంలో జూబ్లిహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోతేనే తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్యం వస్తుందనే భావన అందరిలో నెలకొందని ప్రచారం నిర్వహించినట్లు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు దేశానికి, రాష్ట్రానికి పట్టిన శని, పీడ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ఆనాడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో జరిగిన నష్టం కంటే ఎక్కువగా ఈ ప్రభుత్వ హాయాంలో తెలంగాణ రాష్ట్రం ద్వంసం చేసిండ్లన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆనాడు పోరాటం చేసినోళ్ల, తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారు ఎలా గుర్తుంటారో అదే రీతిలో జూబ్లి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వారి పేర్లు గుర్తుండి పోతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓడిపోవాలని ప్రతి గడప కోరుకుంటుందని అందుకోసం మీరంతా ప్రయత్నం చేయడం అభినందనీయమన్నారు. మిగిలిన ఐదు రోజులు ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ప్రజల కాళ్ల వద్దకు తీసుకురావాలన్నారు. మనం చూస్తుండగానే మనం వింటుండగానే మోసం చేస్తున్నారని, అధికారంతో నెత్తికెక్కిన కళ్లను దించాలంటే జూబ్లిలో కాంగ్రెస్ ఓడిపోవాలని, ప్రజాస్వామ్య దేశంలో ప్రజలే న్యాయనిర్ణేతలని వాళ్లకు ప్రజలే ఓనర్లని అర్థం కావాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలువాలన్నారు. కాంగ్రెస్ పార్టీ డబ్బులను ఆఖరు అస్త్రంగా ఉపయోగిస్తారని, గ్రామాల్లో డబ్బుకు మోస పోయి గోసపడుతున్నారనే విషయాన్ని ప్రచారంలో ప్రతి గడపకు చేర్చాలన్నారు. రాష్ట్రంలో పాలన సరిగ్గా లేకపోవడం మూలంగానే అరిష్టం వచ్చిందని, ఓ వైపు ఎండ, వాన, చలి వస్తున్నాయని ఇన్నేండ్లలో ఇలాంటి వాతావరణం తాను ఎన్నడూ చూడలేదన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడి బీఆర్ఎస్ గెలుపు కోసం పనిచేయాలని, ఈ ప్రచారంలో పాల్గొనే అవకాశం రావడం అదృష్టంగా బావిస్తున్నానని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ప్రకటనలో పేర్కొన్నారు.

## అత్యంత మేలైన పశుగ్రాసం హైబ్రిడ్ జొన్న రకం సి ఎస్ హెచ్ 24ఎం ఎఫ్.



మధిర,నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): మదిర మండలంలో మహాదేవపురం గ్రామం నందు పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ వైద్య శిబిరంలో టీకాలు చేసినారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎం సి హెచ్ 24 ఎం ఎఫ్ నూతన జొన్న జాతి పశుగ్రాస విత్తనాలు ప్రభుత్వం వారు సబ్సిడీ ద్వారా పంపిణీ చేసిన నాటిన విత్తనాల పశుగ్రాసాన్ని సందర్శించి రైతుల నుండి దిగుబడి వివరాలు తెలుసుకున్నారు. ఈ విత్తనాలు ఇక్రిసాట్ వారు అభివృద్ధి చేసిన బహువార్షిక హైబ్రిడ్ రకం ఇది అత్యంత పోషక విలువలు కలిగి బలవర్ధమైన బ్యాలెన్స్ న్యూట్రిషన్ మరియు రుచికరంగా జీర్ణమయ్యే మేత పశువులకు ఎదుగుదలకు అధిక పాల దిగుబడి నిచ్చే పశుగ్రాసం చిన్న, సన్న గారు రైతులకు ఎంతో లబ్ధి చేకూర్చే ఈ హైబ్రిడ్ రకం ఒక్కసారి నాటితే 5 సం లు పచ్చిగడ్డి దిగుబడినిచ్చి ఎకరంకు 70 నుంచి 80 టన్నులు ప్రతి 30 రోజులకు కోత దశకు వస్తుంది కావున రైతులు నాణ్యమైన బలవర్ధకమైన పోషణ పెంపకంతో ఆర్థిక లబ్ధి చేకూరుతుందని తెలిపారు.

## కేటిదొడ్డి నూతన ఎస్ఐకు బీజేపీ నాయకుల ఘన సన్మానం

**- ప్రజల భాగస్వామ్యంతోనే మండలాభివృద్ధి:ఎస్ఐ**



గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): కేటి దొడ్డి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పి. శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మంగళవారం కేటి దొడ్డి బీజేపీ మండలాధ్యక్షులు శ్రీపాదరెడ్డి అధ్వర్యంలో నాయకులు నూతన ఎస్ఐ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీసీనియర్ నాయకులు హన్మి రెడ్డి,భీమ్ రెడ్డి,మైలగడ్డ రాములు,సూర్య కాంత రెడ్డి,దేవేందర్ రెడ్డి ముంగిలి వీరేష్, ఉమిత్యల పెద్ద కరెప్ప, చిన్న కరెప్పా,కొండన్న, జమ్మన్న, తిమ్మప్ప,కేటిదో డ్డి వీరేష్ ,రఘు, రంగాపురం కృష్ణా, వచ్చా నాయక్, తదితరులు పాల్గొన్నారు

## జిల్లా స్థాయికి ఎంపికైన గంగారం విద్యార్థిని సహస్రి



శ్రీరాంపూర్, నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు సమగ్ర శిక్షా విభాగం, టీ-సాట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రశ్నోత్తర, ఉపన్యాస, వ్యాసరచన వంటి పోటీలు 04-11-2025 న శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో గంగారం ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని ఎం. సహస్రి బాలవక్త విభాగంలో ప్రథమ బహుమతి సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించింది. సహస్రి ప్రదర్శించిన వాగ్మితి, ఆత్మవిశ్వాసం అక్కడి అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విక్రమ్ కుమార్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు సహస్రిని అభినందించి, జిల్లా స్థాయిలో కూడా ఆమె ప్రతిభ చూపి గంగారం పాఠశాలకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరుపై ఫైర్ అయిన కట్కూరి సందీప్



పెద్దపల్లి జిల్లా:నవంబర్, 4 వుదయం (ప్రతినిధి) ప్రతినిధి: పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరుపై పెద్దపల్లి పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ కట్కూరి సందీప్ తీవ్ర విమర్శలు చేశారు. అభివృద్ధి నిధులు సక్రమంగా వినియోగం కాకపోవడంతో అనేక పనులు నిలిచిపోయాయని ఆయన పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతంలో ఉపాధి అవకాశాలు, మౌలిక సదుపాయాల కల్పన వంటి ముఖ్యమైన అంశాలను కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని అన్నారు. గెలిచిన తర్వాత ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని, సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చూపడం లేదని కట్కూరి సందీప్ మండిపడ్డారు. ప్రజలు వీరి వైఖరిపై ఆలోచించాల్సిన సమయం వచ్చిందని వ్యాఖ్యానించారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో హుస్నాబాద్ నాయకుల ప్రచారం



హుస్నాబాద్ నవంబర్4(వుదయం ప్రతినిధి): హుస్నాబాద్,: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా హుస్నాబాద్ నియోజకవర్గం నుండి భారీగా కాంగ్రెస్ నాయకులు తరలివెళ్లారు. అక్కనపేట మండలం నుండి మాజీ ఎంపీటీసీ బానోత్ భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు డోర్ టూ డోర్ ప్రచారం నిర్వహించారు. ప్రజాపాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలంటూ ఓటర్లను విజ్ఞప్తి చేశారు. విద్యావంతుడు, స్థానికుడు, ప్రజల్లో నిత్యం మమేకమై ఉండే నాయకుడైన నవీన్ యాదవ్ జూబ్లీహిల్స్ అభివృద్ధికి కృషి చేస్తారని భాస్కర్ నాయక్ పేర్కొన్నారు. ఎక్కడికి వెళ్లినా నవీన్ యాదవ్‌కు విపరీతమైన ప్రజా మద్దతు లభిస్తోందని, రాబోయే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## గర్భిణీ స్త్రీల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి: డాక్టర్ వాణిశ్రీ



పెద్దపల్లి జిల్లా:నవంబర్,4 (వుదయం)ప్రతినిధి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఈ రోజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. వాణిశ్రీ పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి మరియు సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు, పురోగతి పై సమీక్షించి సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను త్వరితంగా నమోదు చేయాలని సూచించారు. గర్భిణీల మొదటి రెండు ఆరోగ్య పరీక్షలు పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మూడవ మరియు నాలుగవ పరీక్షలను జిల్లా ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించాలని ఆదేశించారు. గర్భిణీల తరలింపుకు 102 వాహన సేవలను వినియోగించాలని తెలిపారు. ఇంటి ఇంటి జ్వరాల సర్వే నిర్వహించి, ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించాలని సూచించారు. తగ్గని దగ్గు, జ్వరం లేదా బరువు తగ్గినవారిని స్పూటం పరీక్షలకు పంపించి క్షయవ్యాధి నిర్ధారణ చేయాలని అన్నారు. చిన్నపిల్లలకు డ్యూ లిస్ట్ ప్రకారం టీకాలు 100 శాతం వేయాలని, వ్యాక్సిన్ మిగిలిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అసంక్రమిక వ్యాధుల సర్వే కొనసాగించాలన్నారు. మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి మందులు సక్రమంగా అందించి ఫాలోఅప్ వివరాలను ఏఎన్ఎంలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.వి. సుధాకర్ రెడ్డి, యూ.పి.హెచ్.సి. వైద్య అధికారి డాక్టర్ సంయుక్త, ఏఎన్ఎంలు, ఆశా కార్మికులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ రైస్ డెలివరీ నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలి

**- కలెక్టర్ కోయ హర్ష**



పెద్దపల్లి జిల్లా:నవంబర్, 4 (ప్రతినిధి): 2024 - 25 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన పెండింగ్ సీఎంఆర్ రైస్ డెలివరీని నవంబర్ 8 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ హర్ష సూచించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డి. వేణుతో కలిసి రైస్ మిల్లర్ల యాజమాన్యం, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖరీఫ్ 2024 సీజన్‌లో 99.5 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి రాష్ట్రంలోనే పెద్దపల్లి జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన మిల్లర్లు, అధికారులు ప్రశంసనీయులని అన్నారు. జిల్లాలోని 11 రైస్ మిల్లుల పరిధిలో 29 ఏసికే రైస్ సరఫరా పెండింగ్‌గా ఉందని, అది గడువు ముగిసేలోపు పూర్తిచేయాలని సూచించారు. రబీ సీజన్ రైస్ డెలివరీ కూడా సమయానికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రస్తుత ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో ధాన్యం కేటాయింపుకు బ్యాంకు గ్యారంటీ తప్పనిసరని, మిల్లర్లు గడువులోగా సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పది సంవత్సరాల కృషి మూలంగానే పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు..

**- అతి త్వరలో శాశ్వత ప్రాతిపాదికన పాలిటెక్నిక్ కళాశాల భవనం**

**- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**




సంగారెడ్డి జిల్లా ,పటాన్చెరు (వుదయం ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పటాన్చెరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, దిశా నిర్దేశం చేసిన పటాన్చెరు శాసన సభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి గారు. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరులో మెరుగైన ఉపాధి అవకాశాల కోసం పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని గత 12 సంవత్సరాలుగా కృషి చేయడం మూలంగానే నేడు కళాశాల ఏర్పాటు అయ్యిందని తెలిపారు. నూతనంగా ఏర్పాటైన కళాశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్ తో పాటు సరిపడా సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. కళాశాలకు శాశ్వత ప్రతిపాదికన భవనం ఏర్పాటు చేసేందుకు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం పరిధిలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించబోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇంజనీరింగ్ కళాశాల సైతం ఏర్పాటు చేసేలా భవనాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా లక్ష్యసిద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. మాదక ద్రవ్యాలు, బెట్టింగ్, తదితర సామాజిక రుగ్మతలను తరిమికొట్టడంలో విద్యార్థులు కీలక భూమిక పోషించాలని కోరారు. హాజరైన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమార్, పిఎస్ఎస్ ట్రస్ట్ ప్రతినిధి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నాగరాజు, బాబా వలి, వెంకటేష్, భోజయ్య, అశోక్, రాజు, షకీల్, రామిశెట్టి, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాలకుల నిర్లక్ష్యంతో పేద విద్యార్థులకు అన్యాయం

**- పాఠశాల విద్యార్థులపై ఇంత నిర్లక్ష్యమా...?**

**- 260 మంది విద్యార్థులకు కేవలం ముగ్గురు టీచర్లు**

**- సిలబస్ పూర్తికాక విద్యార్థులకు అవస్థలు.**

**- ఎన్ హెచ్ పిఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**



గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి): గట్టు ఆసియా ఖండంలోనే అత్యంత వెనకబాటు తనానికి గురైన గట్టు మండలంపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ఆరోపించారు. మంగళవారం గట్టు మండలంలోని ఆరగిద్ద గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ఆయన సందర్శించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆరు నుండి పదవ తరగతి వరకు ఉన్న పాఠశాలలో 260 మంది విద్యార్థులకు గాను కేవలం ముగ్గురు టీచర్లు మరియు ఒక డిప్యూటేషన్ టీచర్ ఉన్నారని,తెలుగు,ఫిజికల్ సైన్స్, బయాలజికల్ సైన్స్ సబ్జెక్టులను బోధించేందుకు ఉపాధ్యాయులు లేక విద్యా బోధన కుంటు పడిందని, త్వరలో రాబోయే రోజుల్లో పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. విద్య హక్కు చట్టం ప్రకారం 9 మంది టీచర్లు ఉండాల్సిన పాఠశాలలో కేవలం ముగ్గురు మాత్రమే ఉండడాన్ని బట్టి చూస్తే విద్యా వ్యవస్థపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణి తో ఉన్నదని, కనీసం రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేని దౌర్భాగ్యం ఏర్పడిందని అన్నారు ఇప్పటిదాకా గత ప్రభుత్వాలు గట్టు మండలాన్ని దత్తత తీసుకుంటామని హామీలు ఇచ్చారే తప్పా ఇప్పటివరకు ఏ హామీలు కూడా అమలు కాలేదన్నారు. విద్యార్థులకు ఓటు హక్కు లేనందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారా లేక చదువుకుంటే చైతన్యమై పాలకులను ప్రశ్నిస్తారనే కోణంలో అన్యాయం చేస్తున్నారా? అని ధ్వజమెత్తారు పేద విద్యార్థుల భవిష్యత్తుకై నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున ఒక విద్యా వాలంటీర్ టీచర్ ను మా వంతు బాధ్యతగా నియమిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయుడికి మరియు విద్యార్థులకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు రంగస్వామి, గట్టు మండల అధ్యక్షుడు బలరాం నాయుడు, మండల నాయకులు దయాకర్,ఆంజనేయులు, గోపాల్,బంగి పరుష, నాగేష్, సురేష్, అమరేష్, గొర్ల తిమ్మప్ప, ఆరగిద్ద గ్రామ కమిటీ నాయకులు హనుమంతు, నరసింహ,మల్దకల్ బి. నరసింహ మల్దకంటి వీరన్న రామకృష్ణ తాయప్ప, రామాంజనేయులు,రంగన్న, నల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలు చెల్లించడంటు అంబేద్కర్‌కు వినతి పత్రం.. కళాశాల యజమాన్యాలు



అంబేద్కర్‌కు వినతిపత్రం అందిస్తున్న ప్రైవేట్ కళాశాలలా యాజమాన్యం

**నర్సంపేట నవంబర్ 4 వుదయం ప్రతినిధి** ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హైయర్ ఇన్స్టిట్యూషన్స్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ కళాశాలలు బంద్‌ను పాటిస్తు న్నట్లు నిన్న ఆర్డిఓ కి వినతి పత్రం అందించిన నర్సంపేట యాజమా న్యం అంబేద్కర్‌కి వినతిపత్రం అందజేశారు. ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హైయర్ ఇన్స్టిట్యూషన్స్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థలు బందులో పాల్గొన్నవని ఫతే పిలుపు మేరకు నేడు అంబేద్కర్ కు వినతిపత్రం సమర్పించామన్నారు. అసెంబ్లీ సాక్షి గా ముఖ్యమంత్రి పాత బకాయిలు 12 విడతలుగా ఇస్తానని ప్రకటించి నేటికీ 8నెలలు గడిచిన మాట తప్పినారు అందుకే మళ్ళీ విద్యా సంస్థలు బంద్ లో పాల్గొనవలసి వస్తున్నదని, అసెంబ్లీ లో ముఖ్యమంత్రి అవమానపర్చినాడు అని అంబేద్కర్ కి యాజమాన్యం తరపున వినతి పత్రం సమర్పించామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ కిరణ్ కుమార్‌కి వినతి పత్రం అందించినట్టు తెలియ జేశారు. ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాట ప్రకారం బకాయి ఉపకార వేతనాలు విడుదల చెయ్యాలని లేకపోతే ఇచ్చేవరకు కళాశాలలు బంద్ కొనసాగుతుందని యజమాన్యం తెలియజేసింది. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కళాశాల చైర్మన్ గోగుల ప్రభాకర్ రెడ్డి, ఆచార్య కళాశాల నుండి జీజుల సాగర్, బాలాజీ నుండి. బోనగని రవీందర్ మాతృశ్రీ కళాశాలయ్ యాజమాన్యం తిరుపతి యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాముల అన్నప్రసాద క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ నవంబర్ 04 (వుదయం ప్రతినిధి)** ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు మహ బూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నగరంలోని న్యూ ప్రేమ్ నగర్, ఇండస్ట్ర యల్ ఏరియాలో అయ్యప్ప స్వాముల కోసం అన్నప్రసాద క్షేత్రాన్ని ముడా నిధులతో నూతనంగా నిర్మించారు. ఎమ్మెల్యే మంగళవారం అయ్యప్ప స్వాములు అన్నప్రసాద క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం వడ్డించారు. అన్నప్రసాద క్షేత్రాన్ని పరిశీలించి,అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్వాహకులతో సమావేశమై అభివృద్ధి అంశాలపై చర్చించారు. భక్తులకు అందించే సేవలను మరింత విస్తరించాలని సూచించారు. అయ్యప్ప భక్తుల సేవలో అన్నప్రసాద క్షేత్రం ఎల్లప్పుడూ నిలవాలని ఆకాంక్షించారు. ఈ అవకాశాన్ని మహబూబ్ నగర్ కు వచ్చే అయ్యప్ప స్వాములు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, శ్రీనివాస్ యాదవ్, వేణుగోపాల్ గురుస్వామి, నారాయణ గురుస్వామి, గుండా మనోహర్ గురుస్వామి, శశిధర్ రెడ్డి గురుస్వామి, ఇటుకబట్టి శ్రీను గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోలు చేయాలి..జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ శ్రీను




**నారాయణపేట టౌన్ నవంబర్ 04 (వుదయం ప్రతినిధి)** నారాయణ పేట జిల్లాలోని అన్ని జిన్నింగ్ మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొను గోలు చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను సూచిం చారు. తెలంగాణ కాటన్ జిన్నింగ్ మిల్లుల సంఘం ఈ నెల 6 మార్కెట్ యార్డులలో మిల్లులు, ప్రైవేట్ కొనుగోళ్లను మూసివేయాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో నారాయణ పేట జిల్లా లోని జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 7 జిన్నింగ్ మిల్లులు ఉన్నాయని, వాటిలో ఇప్పటివరకు 5 మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా పత్తి కొనుగోళ్లు జరుగుతున్నాయని, పత్తి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మిగతా 2 మిల్లులలో కూడా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి పత్తిని కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ సీసీఐ సంస్థ ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ప్రణీత్, మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సిపిఓ యోగానంద్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారిని బాలామణి, అగ్నిమాపక శాఖ అధికారి సురేష్ రెడ్డి, ఎస్.ఐ. గాయత్రి, సీసీఐ ప్రతినిధులు అనూప్ మిశ్రా, శ్రీనివాస్ రావు, మార్కెట్ కార్యదర్శి భారతి, సూపర్ వైజర్ లక్ష్మణ్, మిల్లర్లు శ్రీనివాస్, పవన్ లాహోటీ, తమన్న, రాహుల్ జై, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## సమాజంలోని అన్ని వర్గాలకు వాసవి క్లబ్ సేవలు

### ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు



**నాగర్ కర్నూల్ నవంబర్ 04(వుదయం ప్రతినిధి)** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు సామాజిక సేవలు అందిస్తున్నామని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు అన్నారు మంగళవారం తన నివాసంలో వాసవి క్లబ్, వనిత క్లబ్ కల్వకుర్తి నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో వాసవి క్లబ్ ల ఆధ్వర్యంలో సేవలు నిర్వహిస్తున్నామన్నారు. చేసిన సేవలకు రాష్ట్రపతి అవార్డు సైతం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కు లభించింది అన్నారు. కల్వకుర్తి వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు మరింత ముందుకు తీసుకువెళ్లాలని రమేష్ బాబు కోరారు. సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షునిగా బాదం హరీష్, కార్యదర్శిగా గోవింద సంతోష్, కోశాధికారిగా మాచిపెద్ది రవి, వనిత క్లబ్ అధ్యక్షురాలుగా బాదం సాయి లక్ష్మి, కార్యదర్శిగా గోవిందు మౌనిక, కోశాధికారిగా మాచిపెద్ది కల్పనలు 10 10 ఫాం ను ఎలెక్ట్ గవర్నర్ కల్మిచర్ల రమేష్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2026 లో క్లబ్ల ద్వారా సేవలను పెద్ద ఎత్తున చేపట్టాలన్నారు. క్లబ్ ఇంటర్నేషనల్ అడిషనల్ కోశాధికారి కల్వ హరికృష్ణ మాట్లాడుతూ గతానికి భిన్నంగా సేవలను కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు శివా జగదీశ్వర్, కల్మిచర్ల గోపాల్, చిదిరి శ్రీనివాస్, జూలూరు సత్యం, సంతోష్, అశోక్, మాజీ అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, కల్మిచెర్లస్రవంతి, అధ్యక్షుడు బాదం రాఘవేందర్, బాదం ధనలక్ష్మి, కార్యదర్శి నీలా కోటేశ్వర్, కోశాధికారి మాచి పెద్ది రవి, కల్పన, చిగుళ్ల పల్లి శ్రీధర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# సునిల్ కుమార్ గౌడ్ కుటుంబానికి తోటి అధ్యాపకుల ఆర్థిక సహాయం



**నర్సంపేట నవంబర్ 4 వుదయం ప్రతినిధి** నర్సంపేట మండలం నాగుర్లపల్లి గ్రామానికి చెందిన మచ్చిక సునిల్ కుమార్ గౌడ్ గత నెల 26 న గుండెపోటుతో మరణించడం జరిగింది. తను పని చేసిన సిద్ధార్థ డిగ్రీ కళాశాలకు చెందిన తోటి అధ్యాపకులు మేరుగు శ్రీధర్ గౌడ్, ఏ ఓ పరమేష్ ఆధ్వర్యంలో ,10 వ తరగతి స్నేహితులు కలిసి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం మంగళవారం నాడు అతని కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. తను భౌతికంగా లేకున్నా మేమున్నామని తోటి సహచర బృందం తన దశ ఖర్మ కార్యక్రమం రోజు హాజరై ఆర్థిక భరోసా ఇవ్వడం మంచి పరిణామమని పలువురు చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ జన పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మచ్చిక రాజు గౌడ్,గుంటి అశోక్,గోగుల ప్రభాకర్ రెడ్డి, కోమాండ్ల రఘు, బండారి శ్రీనివాస్, సహదేవ్, దండెం రవీందర్, రాజు కుమార్,వాళ్ళల రమేష్, అనిల్,మచ్చిక లక్ష్మణ్ గౌడ్, సమ్మయ్య గౌడ్, ఊడ్గుల సాంబయ్య గౌడ్, గంధం చంద్రమౌళి గౌడ్, కక్కెర్ల అశోక్ గౌడ్,గాదెగోని లింగయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, గండు రమేష్ గౌడ్, సుదీర్ గౌడ్, రవితేజ గౌడ్,సుదర్శన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ నిబంధనలను మార్చాలి లింగాల కమల్ రాజ్



**మధిర నవంబర్ 4 (వుదయం ప్రతినిధి)** మధిర మండలం కాజీ పురం దగ్గర ఉన్న సీసీఐ కేంద్రాన్ని మాజీ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ మరియు బిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు సిసిఐ కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి సందర్శించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం వల్ల రైతులకు పెద్దగా ఉపయోగ లేకుండా పోయిందని వారం రోజులు కాలంలో కేవలం 180 కింటాలు మాత్రమే కొనుగోలు చేశారని అన్నారు. అందుకని ఈ కేంద్రం రైతులకు ఉపయోగపడాలి అంటే సీసీఐ నిబంధనలో మార్చాలని రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు స్లాట్ బుక్ చేసుకునే విధానం మార్చాలి.తేమశాతం పరీక్ష కేంద్రాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గ్రామంలో ఉండేది ఇప్పటికీ అదే విధానాన్ని కొనసాగించాలి.రైతు ఎకరానికి ఏడు గంటలు కొనడం అనే సీలింగ్ విధానంఎత్తివేయాలి.వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవటం వలన తేమ శాతంలో 18 వరకు కొనుగోలు చేయాలి. అవసరమైతే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం భరించాలి. కొనుగోలు కేంద్రాలు మార్కెట్ యార్డ్ లోని ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తూరు నాగేశ్వరరావు మండల కార్యదర

# శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం పడిపూజ

కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

జై భవాని అయ్యప్ప స్వాముల గ్రూప్ ఆధ్వర్యంలో పుష్పాభిషేకం

ఆలయంలో అడ్డంగా ఉన్న విద్యుత్ లైన్ లని మార్పించండి

సింగిరికొండ మాధవ్ శంకర్ గుప్త అయ్యప్ప స్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్



**నర్సంపేట నవంబర్ 4 వుదయం ప్రతినిధి** నర్సంపేట పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఉదయం సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతములు, మధ్యాహ్నం కిరాణావర్తక సంఘం వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, సాయంత్రం ఏడు గంటలకు జై భవాని గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో పుష్పాభిషేకం, సాయంత్రం 8 గంటలకు దివ్య పడిపూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. దివ్య పడిపూజలో దాతలుగా చింతల నిరంజన్, అక్షయ్, ప్రత్యూష చందన్, అక్షయ్, అనురాధ ప్రభాకర్, నరేందర్, ధర్మదీరాజ్, సంధ్యారాణి సురేందర్, మామిళ్ల సునీత మురళి, జీజుల రజిత సాగర్, దొడ్డ రమాదేవి రమేష్, మల్యాల కిరణ్మై వినయ్ కుమార్ గుప్తా, బొడిగె కవిత రమేష్, తాడూరి విజయ బ్రహ్మచారి వారి కుటుంబ సభ్యులు బ్రహ్మశ్రీ శ్రీమాన్ సి వెంకటేశ్వర శర్మ గురుస్వామి, ఆలయ అర్చకులు దేవేష్ మిశ్రా ల ఆధ్వర్యంలో పడిపూజ కార్యం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపారు. ఆలయ చైర్మన్ సింగరికొండ మాధవ శంకర్ గుప్త మాట్లాడుతూ ఆలయంలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని శబరిమలలో ఎలానైతే కార్యక్రమాలు జరుగుతున్నాయో అలానే నర్సంపేట అయ్యప్ప స్వామి ఆలయంలో గత 25 సంవత్సరాల నుండి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాలకు పట్టణ ప్రజలె కాకుండా దేశ విదేశాల నుండి ఎంతోమంది దాతృత్వం వహించి ఆలయ అభివృద్ధికి కార్యక్రమాల నిర్వహణకు తోడ్పడుతున్న అందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆలయంలో ప్రతి సంవత్సరం ఎన్నో వేల మందికి ఉచితంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అక్షయపాత్రలా ఎందరు వచ్చిన లేదు అనకుండా దాతల ధాతృత్వంతో అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఆలయ అధ్యక్షులు సైఫా సురేష్ మాట్లాడుతూ ఆలయం లో అభివృద్ధి పనులు చాలా వేగంగా జరుగుతున్నాయని ఆలయ అభివృద్ధి కోసం దాతృత్వం వహించాలనుకునేవారు ముందుకు రావాలని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని నిత్య పూజలు జరిపిస్తున్నామని కానీ ఆలయంలో 11 కెవి విద్యుత్తు లైను ఆలయం మధ్యలో నుండి అడ్డంగా పోవడం వల్ల నిత్యం ఎన్నో వేల మంది భక్తులు, ప్రజలు సంచరించే ఆలయంలో అది ప్రమాదకారిగా మారిందని విద్యుత్ శాఖ వారు స్పందించి ప్రజలందరి శ్రేయస్సు దృష్టిలో పెట్టుకొని విద్యుత్ లైన్ సరిచేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ప్రజాప్రతినిధులకు పట్టణ ప్రముఖులకు పత్రిక మూలంగా తెలిపారు. కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా మాట్లాడుతూ ప్రజల శ్రేయస్సు కోసమే ఆలయ నిర్వహణను జరిపిస్తున్నామని ఆలయ అభివృద్ధి కోసం అందరం సేవాభావంతో ముందుకు వచ్చి సేవలు అందించాలని కార్యక్రమాలు కొనసాగించడానికి అందరం కృషి చేయాలని నేటి పడిపూజ కార్యక్రమానికి పెద్ద ఎత్తున భక్తులు తరలిరావాలని పిలుపునిచ్చారు.

# జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు కొరకు పూర్తి స్థాయి ఏర్పాట్లు

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య



**నవంబర్ 4:** 2025- 26 సంవత్స రానికి గాను వరి ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వ ర్యంలో 150, ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘాల ఆధ్వర్యంలో 97, డి. సి. ఎం. ఎస్. ఆధ్వర్యంలో 63, మెప్మా ఆధ్వర్యం లో 7 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయ డం జరిగిందని, జిల్లాలో అంచనా 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు జరిగి 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటా లుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపా యలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిం దని, సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు కొరకు జిల్లాలో 58 లక్షల 18వేల 575 గోనె సంచులు అవసరం కాగా ప్రస్తుతం 31 లక్షల 35 వేల 243 గన్నీ సంచులు అందుబాటులో ఉన్నాయని, మిగతావి రవాణాలో ఉన్నాయని తెలిపారు. 6 వేల 409 టార్పాలిన్లు, 90 ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లు, 447 తేమ యంత్రాలు, 493 ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, 285 డయల్ కాలిపర్స్, 285 హస్క్ రిమూవర్స్, 48 మాన్యువల్ ప్యాడి క్లీనర్లు, 2 ప్యాడి డ్రైవర్లు మార్కెట్ శాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంట పూర్తి పక్వానికి వచ్చిన తర్వాత కోసినట్లయితే నాణ్యత ప్రమాణాలకు అణువుగా ఉంటుందని, రైతులకు నష్టం ఉండదని తెలిపారు. రైతులు ప్రభుత్వ నిర్దేశిత నాణ్య త ప్రమాణాల మేరకు ధాన్యాన్ని ఆరబోసి, శుభ్రపరచి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వ్యవ సాయ విస్తరణ అధికారులతో టోకెన్లు పొంది సకాలంలో ధాన్యం విక్రయించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో జి పి ఓ లు, క్లస్టర్ స్థాయిలో ప్రత్యేక అధికారులు, మండల స్థాయిలో తహసిల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, నియోజకవర్గ స్థాయి లో మంచిర్యాల నియోజకవర్గానికి రాజస్వ మండల అధికారి, బెల్లంపల్లి నియోజక వర్గానికి సబ్ కలెక్టర్, చెన్నూర్ నియోజక వర్గానికి ప్రత్యేక గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ లను నియమించి కొనుగోలులో ఎలాంటి అవక తవకలకు తావులేకుండా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు. సన్న రకం వడ్లకు బోనస్ ఇస్తున్నందున అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ అధి కారులతో బృందాలను ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలు అవకతవకలు జరిగి నట్లయితే సంబంధిత కేంద్రాల నిర్వహకులు, అధికారులు, రవాణా గుత్తే దారులు, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి రెవెన్యూ రికవరీ చట్టం ద్వారా వారి నుండి నష్టాన్ని వసూలు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలులో ఏమైనా ఇబ్బందులు ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నం. 1967, 1800 4250 0333 లలో, సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నం.6303928682లో సంప్రదించవచ్చని తెలిపారు.

## 108. 102 వాహనాల ఆకస్మిక తనిఖీ



**జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04 (వుదయం ప్రతినిధి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మహాదేవపూర్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఉన్న 108, 102 వాహనాలను వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నజీముద్దీన్, భూపాలపల్లి జిల్లా మేనేజర్ రాజు నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు ప్రోగ్రాం మేనేజర్ మాట్లాడుతూ కేసు వచ్చిన వెంటనే తొందరగా పెషంట్ దగ్గరికి వెళ్లి వాళ్ళకి నాణ్యమైన చికిత్స అందిస్తూ దగ్గరలో ఉన్న ప్రభుత్వ హాస్పిటల్‌లో చేర్పించాలని సూచించారు అదే క్రమంలో 108,102 వాహనాలలో ఉన్నటు వంటి అత్యవసర పరికరాలను మందులను రికార్డ్ లను పరిశీలించారు సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో 108 102 సిబ్బంది ఈఎంటి మంచికట్లసుధాకర్‌పైలెట్ గోండా ప్రవీణ్ కుమార్ కెప్టెన్ బుర్రి రాజశేఖర్ ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి మంచిర్యాల డీసీపీ భాస్కర్



పోలీస్ అధికారులతో కలిసి వాహనదారులకు హెల్మెట్ అందజేస్తున్న డీసీపీ భాస్కర్

**లక్షెటిపేట, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి):** ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు సహకరించాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక శ్రీనివాస గార్డెన్స్‌లో ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసీపీ పాల్గొని మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ పెట్టుకుని ప్రయా ణం చేయాలని, లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాల న్నారు. ఫోర్ వీలర్ దారులు సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనాన్ని డ్రైవింగ్ చేయాలన్నారు. ముఖ్యంగా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకూడ దన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్లనే ఎక్కువ శాతం ప్రమా దాలు జరుగుతున్నాయి అని, దీనివల్ల ఎన్నో కుటుం బాలు రోడ్డున పడుతున్నాయి అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిం చాలని తెలిపారు. అనంతరం వాహనదారులతో, డ్రైవర్లతో ప్రతిజ్ఞచేయించి వాహనదారులకు హెల్మెట్ల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్, ఎస్సై-2రామయ్య, దండేపల్లి ఎస్సై తహసియుద్దీన్, జన్నారం ఎస్సై అనూష తోపాటు పోలీస్ సిబ్బంది, రవాణా శాఖ అధికారులు, వాహనదారులు, డ్రైవర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఈఓ కుమారస్వామి జన్మదిన వేడుకలు



**నవంబర్ 4(వుదయం ప్రతినిధి)** జిన్నారం మున్సిపాలిటీ విద్యాధికారి కుమారస్వామి జన్మదిన వేడుకలను మంగళవారం ఎంఆర్సి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఎంఐఎస్ కోఆర్డినేటర్ శైలజ ఆధ్వర్యంలో సిఆర్పిలు ఎంఈఓ కుమారస్వామిని ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారి సమక్షంలో ఆయన కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సిఆర్పిలు భాస్కర్ జంగయ్య మెసెంజర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయిజ ఎస్సైకి వినత పత్రాన్ని అందజేసిన ప్రైవేటు ఆటో బస్సుల డ్రైవర్ల యూనియన్



**గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి)** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గ అయిజ పట్టణ కేంద్రంలో అయిజ మండలానికి చెందిన భారీ మొత్తంలో ప్రైవేటు ఆటో బస్సుల డ్రైవర్లు, యూనియన్ ఆధ్వర్యంలో నేడు అయిజ పోలీస్ స్టేషన్ కేంద్రంలో ఐజ ఎస్సై శ్రీనివాసులుకి వినతపత్రాన్ని అందజేస్తూ గతకొన్ని రోజుల కిందట మాసాటి డ్రైవర్ మాల వీరేష్ బింగి దొడ్డి మార్గ మధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మాల వీరేష్ అక్కడికక్కడే మరణించారు. కానీ ఇప్పటికైనా మరణించిన మాల వీరేష్ కుటుంబ సభ్యులపై దయవుంచి వీరేష్ మరణానికి కారకులైన వారినివెంటనే గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసు కుంటూ వీరేష్ కుటుంబసభ్యులకు న్యాయం చేయా లని భారీ మొత్తంలో ప్రైవేట్ డ్రైవర్ల యూనియన్ ఆధ్వర్యంలో అయిజ ఎస్సై శ్రీనివాసులుకి వినత పత్రాన్ని అందజేశారు ఎస్సై దానికి సానుకూలంగా స్పందిస్తూ మాల వీరేష్ మరణానికి దీనికి కారకులైన వారిని త్వరలో పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.





# బిజినెస్



## అనిల్ అంబానీ రూ.3 వేల కోట్ల ఆస్తులు అటాచ్



రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి చెందిన రూ.3వేల కోట్ల పైగా విలువైన ఆస్తులను ఎన్ ఫోర్స్ డైరెక్టరేట్ (ఇడి) అటాచ్ చేసింది. అటాచ్ చేసిన ఆస్తుల లిస్టులో ఆయన ఇంటితో పాటు పలు కమెర్షియల్ ప్రాపర్టీలు ఉన్నాయి. ఈ మేరకు ఇడి అధికారిక వర్గాలు సోమవారం పలు వివరాలను వెల్లడించాయి. బ్యాంకుల నుంచి రుణం తీసుకున్న ఆయన వాటిని వ్యాపారం కోసం ఉపయోగించకుండా మనీలాం డరింగ్ ద్వారా వేరే ఖాతాలకు మళ్లించిన కేసులో ఇడి ఈ నిర్ణయం తీసుకుంది. అటాచ్ చేసిన అస్తుల్లో అనిల్ అంబానీకి చెందిన ముంబయి లోని ఆయన నివాసం, గ్రూప్ సంస్థల యాజమాన్యంలోని ఇతర నివాస, వాణిజ్య ఆస్తులు ఉన్నాయి. వీటికి సంబంధించి తాత్కాలిక ఉత్తర్వులను ఇడి జారీ చేసింది. అనిల్ అంబానీ గ్రూప్ కంపెనీలు కోట్ల రూపాయల బ్యాంకు రుణాల మోసానికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో సిబిఐ తొలుత దర్యాప్తు చేపట్టింది. ఆ సంస్థ ఎఫ్ఐఆర్ ఆధారంగా ఇడి దీనిపై మనీలాండరింగ్ కేసు నమోదు చేసింది. తాజాగా ఢిల్లీలోని మహారాజా రంజిత్‌సింగ్ మార్గ్‌లోని రిలయన్స్ సెంటర్‌కు చెందిన భూమి, నోయిడా, ఘజియాబాద్, ముంబయి, పూణే, థానే, హైదరాబాద్, చెన్నరు, ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు గోదావరి జిల్లాలో ఉన్న అనేక ఆస్తులు అటాచ్ చేసిన జాబితాలో ఉన్నాయి. ఈ అటాచ్ చేయబడిన ఆస్తుల విలువ సుమారు 3,084 కోట్లుగా ఉంటుందని అంచనా.

## మళ్లీ పెరగనున్న రీఛార్జ్ ధరలు..



మొబైల్ ఫోన్ వినియోగదారులకు ఊహించని షాక్ ఇచ్చేందుకు సిద్ధమయ్యాయి టెలికాం కంపెనీలు. మరోసారి రీఛార్జ్ ఛార్జీలు పెంచేందుకు భారతీయ టెలికాం కంపెనీలు నిర్ణయం తీసుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. మొబైల్ వినియోగదారులపై 10 శాతం నుంచి 12 శాతం రీఛార్జ్ చార్జీలు పెంచాలని ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా, జియో నిర్ణయం తీసుకున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. 199 రూపాయలు ఉన్న రీఛార్జ్ ప్లాన్ ను రూ.222 లకు పెంచబోతున్నారట. అలాగే రూ. 899 రీఛార్జ్ ను 1006 రూపాయలకు పెంచాలని భావిస్తున్నాయట టెలికాం కంపెనీలు. డిసెంబర్ ఒకటో తేదీ నుంచి ఈ చార్జీలు పెంచేందుకు సిద్ధమవుతున్నాయట. కొత్త సంవత్సరం కంటే ముందే పెంచి, జనాల డబ్బులు పిండేయాలని భారీ స్కెచ్ వేసాయట టెలికాం కంపెనీలు. ఇక ఈ వార్త వైరల్ కావడంతో మొబైల్ ఫోన్ వినియోగదారులు ఉలిక్కి పడుతున్నారు. ఇంకా ఎన్నిసార్లు రీఛార్జ్ ఛార్జీలు పెంచుతారని ఫైర్ అవుతున్నారు. అయితే, దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## అమెరికాకు తగ్గిన భారత ఎగుమతులు


అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై విధించిన అధిక టారిఫ్‌లు దేశ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ ఏడాది మే నుంచి సెప్టెంబర్‌లో యుఎస్‌కు ఎగుమతులు ఏకంగా 37.5 శాతం పతనమయ్యాయని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇన్షియేటివ్ (జీటీఆర్ఐ) ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. ఈ ఐదు నెలల కాలంలో యుఎస్‌కు 5.5 బిలియన్ డాలర్ల విలువ చేసే సరకుల సరఫరా మాత్రమే జరిగింది. గతేడాది ఇదే కాలంలో ఏకంగా 8.8 బిలియన్ల ఎగుమతులు నమోదయ్యాయి. ఏప్రిల్ 2 నుంచి ప్రారంభమైన అదనపు సుంకాలు ఆగస్టు చివరి నాటికి 50 శాతానికి పెంచుతూ ట్రంప్ నిర్ణయాలు చేశారు. అధిక టారిఫ్‌లు భారత పరిశ్రమలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్లు, ఫార్మాస్యూటికల్స్, రత్నాలు అండ్ ఆభరణాలు, వస్త్రాలు, సోలార్ ప్యానెల్‌లు, రసాయనాలు, సముద్ర ఉత్పత్తులు వంటి కీలక రంగాలు ఎక్కువగా ప్రభావితమయ్యాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 58 శాతం పతనమై 884.6 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. గతేడాది ఇదే నాలుగు నెలల్లో 2.29 బిలియన్ల ఎగుమతులు జరిగాయి.

## భారత్‌లో ఆ కార్లన్నీ వెనక్కి..



సొంత కారు అనేది భారతీయుల్లో పెరుగుతున్న అభిరుచి. చాలా మంది తమకంటూ సొంత ఇల్లు, అందులో కారు ఉండాలని భావిస్తుంటారు. ధనవంతులు అయితే రెండు మూడు ఆపైన కార్లు కొంటారు. అయితే కారు కొనుగోలు చేయడంతోనే సరిపోదు దాని నిర్వహణ సైతం చాలా ముఖ్యం. లేదంటే ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అందుకే కారు తయారు చేసిన కంపెనీ ఇచ్చే అప్డేట్స్ ఎప్పుడూ అనుసరిస్తూ ఉండాలి. కొన్నిసార్లు కంపెనీలు ఏదైనా సమస్య ఏర్పడినట్లు గుర్తిస్తే రీకాల్ చేస్తాయి. నిర్దేశిత సమయంలో తయారుచేసిన కార్లను వెనక్కి పిలిపించి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తాయి. అలా ఇప్పుడు ఓ కంపెనీ భారత్‌లో రీకాల్ చేసింది. ప్రముఖ కార్ల తయారీ కంపెనీల్లో ఒకటైన పోర్ష్నే భారత దేశంలోని పనామెరా కార్లను రీకాల్ చేసింది. పనామెరా కారు ఉపయోగిస్తున్న వినియోగదారులందరూ ఈ విషయాన్ని తెలుసుకోవాలి. అయితే రీకాల్ ద్వారా సమస్య పరిష్కారానికి ఎలాంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని కంపెనీ తెలిపింది. మొత్తంగా 158 యూనిట్లను వెనక్కి పిలిపిస్తున్నట్లు పేర్కొంది. సియామ్ వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం పనామెరా మోడల్ కార్లలోని ఎయిర్ బ్యాగ్ సిస్టమ్‌లో లోపం ఉన్నట్లు గుర్తించింది. ఎయిర్ బ్యాగ్ వ్యవస్థలోని సమస్యను పరిష్కరించేందుకు పోర్ష్నే కంపెనీ ఆయా కార్లను రీకాల్ చేసినట్లు తెలుస్తోంది. పోర్ష్నే పనామెరా కార్లు ఉపయోగిస్తున్న వారు బ్రాండ్ అధికారిక రీకాల్ పోర్టల్ లోకి వెళ్లి తమ వాహన గుర్తింపు సంఖ్య ఇన్‌పుట్ చేసి వారి కారు రీకాల్ లిస్టులో ఉందో లేదో తెలుసుకోవచ్చని కంపెనీ పేర్కొంది. 2023, జూలై 19 నుంచి 2025 సెప్టెంబర్ 2వ తేదీ మధ్య తయారైన కార్లను రీకాల్‌చేసినట్లు వెల్లడించింది. ఈతేదీల మధ్య తయారు చేసిన కార్లు కొనుగోలుచేసిన యజమానులు వెంటనే వివరాలు తనిఖీ చేసి కంపెనీకి రిపోర్ట్ చేయాల్సి ఉంటుంది. ఎయిర్ బ్యాగ్ వ్యవస్థలో ఏర్పడిన సమస్య వల్ల వాహన వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనుంది. ప్రమాదం జరిగినప్పుడు అవి తెరుచుకోకపోతే ప్రాణాలు కోల్పోవచ్చని తెలిపింది. దీనిని దృష్టిలో ఉంచుకుని కంపెనీ రీకాల్ జారీ చేసినట్లు తెలుస్తోంది.

## భారీగా తగ్గిన వెండి ధరలు..



మన ఇంట్లో ఏ చిన్న శుభకార్యం జరిగినా బంగారం కొనుగోలు చేస్తుంటారు. ఇక అందులోనూ మన దేశంలో గోల్డ్‌కి మరింత పాపులారిటీ ఎక్కువ. ఇక ఈ మధ్య కాలంలో బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఒకరోజు రేట్లు తగ్గి కాస్త ఊరటనిస్తుంటే మరో రోజు పెరిగి అమ్మో అనిపిస్తున్నాయి. అయితే గత కొన్ని రోజులుగా పెరుగుతూ వస్తున్న బంగారం ధరలు రెండు రోజుల నుంచి కాస్త తగ్గుముఖం పట్టాయి. దీంతో పసిడి ప్రియులు కాస్త ఊపిరి పీల్చుకునే లోపే మళ్లీ బంగారం ధరలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో నిన్న పెరిగిన బంగారం ధరలు నేడు(నవంబర్ 4) స్వల్పంగా తగ్గాయి. ఇక ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడలో నిన్న రూ.1,23,170 ఉన్న 24 క్యారెట్ల బంగారం ధర పై నేడు రూ.710 తగ్గి రూ.1,22,460 గా ఉంది. అలాగే నిన్న రూ.1,12,900 ఉన్న 22 క్యారెట్ల బంగారం ధర పై నేడు రూ.650 తగ్గి రూ.1,12,250 గా ఉంది. ఇక అటు నిన్న రూ.1,68,000 ఉన్న వెండి ధరలు నేడు రూ.3000 తగ్గి రూ.1,65,000గా ఉంది. దాదాపు రెండు తెలుగు రాష్ట్రాల్లో బంగారం వెండి ధరలు ఇవే ఉన్నాయి.

## ఆభరణాల ఎగుమతులకు ట్రంప్ దెబ్బ




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌పై విధించిన అధిక టారిఫ్‌లు దేశ ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా అభరణాలు, రత్నాల ఎగుమతులు భారీగా దెబ్బతిన్నాయి. భారత అభరణాలు, రత్నాలపై ట్రంప్ విధించిన 50 శాతం టారిఫ్‌లతో గడిచిన సెప్టెంబర్‌లో విలువైన రత్నాలు, ముత్యాలు, విలువైన రంగురాళ్ల ఎగుమతులు 76.7 శాతం క్షీణించాయి. బంగారం, ఇతర విలువైన లోహాల ఆభరణాల ఎగుమతులు 71.1 శాతం పడి పోయాయి. ఈ ఏడాది మే-సెప్టెంబర్ కాలంలో 58 శాతం క్షీణించి 202..8 మిలియన్లకు పతనమ య్యాయి. గతేడాది ఇదే కాలంలో వీటి ఎగుమతులు 500.2 మిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ట్రంప్ అధిక సుంకాల కారణంగా యుఎస్ కొనుగోలుదారులు ఇప్పుడు థారులాండ్, వియత్నాం, చైనా వంటి ఇతర దేశాల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ దేశాలు 20-30 శాతం మధ్య తక్కువ సుంకాలను కలిగి ఉన్నాయి. భారత్‌లో రత్నాలు, ఆభరణాల రంగం లక్షలాది మందికిఉపాధి కల్పిస్తోంది. వీటి ఎగుమతుల క్షీణతతో ఈ రంగంలోని ఉద్యోగాల పై తీవ్ర ప్రతికూల ప్రభావం పడింది. ఈ నేపథ్యంలో రత్నాలు, అభరణాల రంగాలను ఆదుకోవడానికి తమకు వడ్డీ రాయితీలు, అత్యవసర రుణాలివ్వాలని జిజెఇపిసి కేంద్రాన్ని కోరుతోంది.

# ఆట

## టీమిండియా నుంచి షాకింగ్ ఎక్స్‌క్లూజన్

### డబుల్ సెంచరీ తర్వాత కూడా!

టీమిండియా బ్యాటర్ మరియు రాజస్థాన్ స్టార్ ప్లేయర్ దీపక్ హుడా ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అద్భుత ప్రదర్శన చూపుతున్నారు. రంజీ ట్రోఫీ 2025-26 సీజన్‌లో జైపూర్ వేదికగా ముంబైతో జరుగుతున్న మ్యాచ్‌లో హుడా తన డబుల్ సెంచరీతో హిట్టింగ్ ప్రదర్శన కనబరచాడు.మూడో రోజు ఆటను 121 పరుగుల ఓవర్ నైట్ స్కోర్‌తో ప్రారంభించిన హుడా, వన్డే శైలిలో అద్భుతమైన బ్యాటింగ్ కొనసాగించాడు. ప్రతిది ఆచితూచి ఆడుతూ, వీలు చిక్కినప్పుడల్లా బంతిని బౌండరీకి తరలించాడు.తన రెండో ఫస్ట్ క్లాస్ డబుల్ సెంచరీతో హుడా అందరికీ అద్భుతమైన ప్రదర్శన చూపించాడు. 335 బంతులు ఎదుర్కొని 22 ఫోర్లు, 2 సిక్స్‌లతో 248 పరుగులు సృష్టించాడు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో అతని అత్యధిక వ్యక్తిగత స్కోర్ 293.హుడా ద్విశతకం ఫలితంగా రాజస్థాన్ తన తొలి ఇన్నింగ్స్‌ను 617/6 వద్ద డిక్లేర్ చేసింది. హుడాతో పాటు కార్తీక్ శర్మ 139, సచిన్ యాదవ్ 92 పరుగులు చేసి జట్టుకు మద్దతు ఇచ్చారు. ముంబై బౌలర్లలో తుషార్ దేశ్‌పాండే, ములానీ తలా రెండు వికెట్లు సాధించగలిగారు.మూడో రోజు ముగిసే సమయానికి ముంబై వికెట్లు నష్టపోకుండా 89 పరుగులు చేసి క్రీజులో జైశ్వాల్ (56) మరియు ముషీర్ ఖాన్ (32) ఉన్నారు.దీపక్ హుడా విషయానికి వస్తే, భారత జట్టులో అతను చివరిసారి 2023లో న్యూజిలాండ్‌తో మ్యాచ్ ఆడాడు. ఐర్లాండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో సెంచరీతో మెరిసినప్పటికీ, తరువాత వరుస వైఫల్యాల కారణంగా జట్టులోంచి తీసేయబడాడు. గత రెండు ఐపీఎల్ సీజన్లలో కూడా అతను ఆశించిన ఫామ్ కనబరచలేకపోయాడు.



## షెఫాలీ వర్మ, దీప్తి శర్మ ఆల్‌రౌండ్ షో

ఐసిసి మహిళల వన్డే వరల్డ్‌కప్ ట్రోఫీ మన సొంతమైంది. గ్రూప్ దశలో మిశ్రమ ప్రదర్శనతో కంగారు పెట్టినా.. సెమీఫైనల్లో అసమాన రీతిలో ఆస్ట్రేలియాను ఓడించిన భారత్ ఆదివారం ముంబయిలోని డివై పాటిల్ స్టేడియంలో జరిగిన టైటిల్ పోరులోనూ అదరగొట్టింది. పిచ్‌పై తేమ, పదునైన పేస్‌తో ఆరంభంలో వికెట్లు ఆశించిన సఫారీలకు ఓపెనర్లు షెఫాలీ వర్మ (87), స్మృతీమంధాన (45) చెక్ పెట్టారు. ఓపెనర్లు పవర్‌ప్లేలో వికెట్ నష్టపోకుండా 64 పరుగులు జోడించారు. మంధాన, షెఫాలీ మెరవటంతో తొలి వికెట్‌కు భారత్ 104 పరుగులతో అదిరే ఆరంభం అందుకుంది. 5 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 49 బంతుల్లోనే షెఫాలీ అర్ధ శతకం సాధించింది. సెమీస్ స్టార్ జెమీమా రొడ్రిగ్స్ (24)తో కలిసి షెఫాలీ మరో 62 పరుగుల భాగస్వామ్యంలో మెరిసింది. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో మెరిసిన షెఫాలీ వన్డేల్లో కెరీర్ ఉత్తమ స్కోరు సాధించింది.



ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58), వికెట్ కీపర్ రిచా ఘోష్ (34)ఆఖర్లో భారత ఇన్నింగ్స్‌ను నడిపించారు. సహజశైలిలో నెమ్మదిగా ఆడిన దీప్తి వికెట్ల మధ్య చురుగ్గా పరుగులు తీసింది. 2 ఫోర్లు, ఓ సిక్సర్‌తో 53 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించింది. రిచా ఘోష్ కాస్త వేగంగా ఆడింది. 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో ధనాధన్ షో చూపించింది. దీంతో భారత్ 50 ఓవర్లలో 7 వికెట్లకు 298 పరుగుల భారీ స్కోరు చేసింది. మిడిల్‌లో (11-40 ఓవర్లు) 4 వికెట్లకు 165 పరుగులు చేసిన భారత్.. ఆఖరు పది ఓవర్లలో 3 వికెట్లకు 69 పరుగులు సాధించింది. ఆరంభంలో షెఫాలీ, మంధాన, ఆఖర్లో దీప్తి శర్మ, రిచా ఘోష్‌లు బాధ్యతాయుత ఇన్నింగ్స్ ఆడారు. సఫారీ బౌలర్లలో ఖకా (3/58) మూడు వికెట్లతో రాణించింది.

## భారత పురుషుల జట్టు చేయని దాన్ని మహిళల జట్టు చేసి చూపింది

మహిళల వన్డే వరల్డ్ కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాపై టీమ్ ఇండియా 52 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో భారత జట్టు విశ్వ విజేతగా నిలిచింది. టీమ్ఇండియా గతంలో 2005, 2017లో ఫైనల్‌లో ఆఖరి మెట్టుపై ఓడిపోయిన విషయం తెలిసిందే. చివరికి 2025లో వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా టీమ్ ఇండియా మాజీ క్రికెటర్ రవి చంద్రన్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్ వేదికగా ఓ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నాడు."భారత మహిళల జట్టు ప్రపంచ కప్ గెలిచిన తర్వాత ట్రోఫీని మిథాలీరాజ్‌కు అందించింది. ఈ విషయంలో నేను టీమ్ఇండియాను అభినందిస్తున్నా. భారత పురుషుల జట్టు ఇలా గతంలో ఎప్పుడూ చేయలేదు. కొన్నిసార్లు మీడియా ముందు మాత్రం ఏదో చెబుతుంటాం. 'ఈ వ్యక్తి అలా చేశాడు.. ఆ వ్యక్తి అలా చేశాడు' అని అంటుంటాం. కానీ మునుపటి తరానికి క్రెడిట్ ఇవ్వడాన్ని నేను చూడలేదు. 'మా తరం జట్టు బాగుంది'.. 'మీ తరం జట్టు అంత గొప్పగా లేదు' ఇలాంటి చర్చలే ఎక్కువగా జరుగుతుంటాయి' అని అశ్విన్ అన్నాడు. 'అంజుమ్ చోప్రా, మిథాలీ రాజ్‌కు టీమ్ఇండియా ట్రోఫీ అందించింది. దీంతో వారు కూడా భావోద్వేగానికి, ఆనందానికి లోనయ్యారు. అలా వారికి ట్రోఫీ ఇవ్వడం బాగుంది. భారత మహిళల జట్టుకు ఈ విజయం ఒక్క రోజులో వచ్చింది కాదు. ఇది 25 ఏళ్ల శ్రమకు ఫలితం' అని రవిచంద్రన్ అశ్విన్ విశ్లేషించాడు. 'భారత మహిళల జట్టు విజయం.. గతంలో సాధించిన వరల్డ్‌కప్‌ల కంటే గొప్పది. ఎందుకంటే ప్రస్తుతం మహిళ జట్టు విజయంతో.. చాలా మంది వనితలు క్రికెట్‌ను కెరీర్‌గా ఎంపిక చేసుకునేందుకు ముందుకువచ్చేలా వారిలో ప్రేరణకు కారణమవుతుంది' అని అశ్విన్ వివరించాడు.



## అమన్‌జోత్ విజయం వెనుక కుటుంబ త్యాగం

తొలిసారిగా ప్రపంచకప్ గెలిచిన భారత మహిళల జట్టుపై దేశవ్యాప్తంగా ప్రశంసలు కురిస్తున్నాయి. భారత ప్లేయర్లు ఈ అపూర్వ




విజయం సాధించడం వెనుక వారి కుటుంబాల త్యాగం కూడా ఉంది.ఆల్‌రౌండర్ అమన్‌జోత్ కౌర్ ప్రపంచకప్‌లో సత్తాచాటాలని ఆమె కుటుంబం ఎంతో బాధను దిగమింగింది. అమన్‌జోత్‌కు ఆమె నాన్నమ్మ భగవంతి(75) ఎంతో ప్రోత్సాహం ఇచ్చేది. ప్రపంచకప్ ప్రారంభమైన తర్వాత ఆమె గుండెపోటుకు గురయ్యారు. ఈ విషయాన్ని కుటుంబసభ్యులు అమన్‌జోత్‌కు చెప్పలేదు. ఆమె ఆటపై ఫోకస్ కోల్పోకూడదని ఈ విషయాన్ని ఆమెకు చెప్పకుండా దాచారు. తాజాగా అమన్‌జోత్ తండ్రి భూపిందర్ సింగ్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'అమన్‌జోత్ క్రికెట్ ఆడటం ప్రారంభించినప్పటి నుంచి ఆమెకు మా అమ్మ భగవంతి మూలస్తంభంగా ఉంది. గత నెలలో ఆమెకు హార్ట్ ఎటాక్ వచ్చింది. కొన్ని రోజులుగా మేము హాస్పిటల్స్ చుట్టూ తిరుగుతున్నాం. కానీ, ఈ విషయాన్ని అమన్‌జోత్‌కు చెప్పలేదు. ఈ పరిస్థితుల్లో మాకు ప్రపంచకప్ విజయం ఔషధలాంటిది. మా అమ్మ ఇంటికి తిరిగి వచ్చాక అమన్‌జోత్‌తో కలిసి సంబరాలు చేసుకుంటుంది.'అని భూపిందర్ సింగ్ చెప్పుకొచ్చారు. అమన్‌జోత్ భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. పలు మ్యాచ్‌ల్లో కీలక ఇన్నింగ్స్‌లు ఆడిన ఆమె ఫైనల్‌లో సౌతాఫ్రికాతో కెప్టెన్ వొల్వార్ట్ ఇచ్చిన క్యాచ్ అందుకున్న తీరు హైలెట్. ఆ క్యాచ్‌తో మ్యాచ్ స్వరూపమే మారిపోయింది.

# చక్కని ఆరోగ్యం

## ఈ ఫుడ్స్ రెగ్యులర్‌గా తింటే చాలు.. షుగర్ లెవల్స్ తగ్గాల్సిందే

శరీరంలో రక్తంలో షుగర్ లెవల్స్ పెరిగితే హైపర్ గ్లైసీమియా వస్తుంది. దీనినే హై బ్లడ్ షుగర్, హై బ్లడ్ గ్లూకోజ్ అని కూడా అంటారు. మీ బాడీలో ఇన్సులిన్ తక్కువగా ఉన్నప్పుడు, మీ బాడీ ఇన్సులిన్‌ని సరిగ్గా ఉపయోగించలేనప్పుడు ఇది జరుగుతుంది. హైపర్ గ్లైసీమియా అంటే సాధారణంగా డయాబెటిస్ ఉందని అర్థం. మీరు ఎక్కువ రోజులు ట్రీట్‌మెంట్ చేయని హైపర్ గ్లైసీమియా ఉంటే అది నరాలు, రక్తనాళాలు, కణజాలాలు, అవయవాలని దెబ్బతీస్తుంది. హైపర్ గ్లైసీమియా డయాబెటిస్ సంబంధిత కీటోయాసిడోసిస్ అని పిలిచే తీవ్రమైన ప్రాణాంతక సమస్యకి దారితీస్తుంది. ముఖ్యంగా ఇన్సులిన్ తీసుకునే డయాబెటిస్ ఉన్నవారిలో, నిర్ధారణ కాని టైప్ 1 డయాబెటిస్ ఉన్నవారిలో దీనికి ట్రీట్‌మెంట్ అవసరం.

ట్రీట్‌మెంట్ తీసుకోవడం ఇష్టం లేని వారు నేచురల్‌గానే సమస్యని తగ్గించుకునేందుకు కొన్ని ఫుడ్స్‌ని డైట్‌లో యాడ్ చేయడం మంచిది. రాగులు షుగర్ పేషెంట్స్‌కి చాలా మంచిది. ఎందుకంటే, ఇందులో హై ఫైబర్ ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ కూడా తక్కువగా ఉంటుంది. దీంతో పాటు మెగ్నీషియం, క్రోమియంలు ఉంటాయి. ఇవన్నీ కూడా బ్లడ్ షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తాయి. ఇవి షుగర్ అబ్జార్బ్‌ని తగ్గిస్తాయి. షుగర్ లెవల్స్ ఒక్కసారి పెరగకుండా ఉండేందుకు హెల్ప్ చేస్తాయి. దీని వల్ల ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. అయితే, మంచిది కదా అని ఎక్కువగా తీసుకోవద్దు. మునగాకులు కూడా షుగర్ ఉన్న వారికి చాలా మంచివి. వీటిని తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ రెగ్యులేట్ అవుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ని తగ్గిస్తాయి. ఇందులోని ఐసోథియోసియానేట్స్, క్లోరోజెనిక్ యాసిడ్స్ బ్లడ్ షుగర్ లెవల్స్‌ని తగ్గిస్తాయి. అంతేకాకుండా బాడీకి షుగర్ అబ్జార్బ్‌ని తగ్గిస్తాయి. వీటిని షుగర్ ఉన్నవారు తీసుకోవాలి. అయితే, మందుల బదులు తీసుకుంటే మంచిది కాదు. మందులు వాడుతూనే తీసుకోవాలి. తీసుకునే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. మెంతులు కూడా షుగర్ పేషెంట్స్‌కి మంచిది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. మెంతుల్లో సోల్యూబుల్ ఫైబర్ ఉంటుంది. ఇది షుగర్ అబ్జార్బ్ కాకుండా చేస్తుంది. ఇన్సులిన్ స్రావాన్ని పెంచే 4 హైడ్రాక్సీఐసోలూసిన్ వంటి సమ్మేళనాలు కలిగి ఉంటుంది.




అయితే, మెంతులని బ్యాలెన్స్‌డ్ డైట్, వర్కౌట్, డాక్టర్ సూచించిన మెడిసిన్‌తో పాటు తీసుకోవడం మంచిది. కాకరకాయలు కూడా షుగర్ ఉన్నవారికి చాలా మంచివి. వీటిని తీసుకోవడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ తగ్గుతాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీ ఇంప్రూవ్ అవుతుంది. విటమిన్స్, ఫైబర్ పుష్కలంగా ఉండే కూరగాయ కాకరకాయ. దీని వల్ల మాత్రమే షుగర్ తగ్గదు. కానీ, కాకరకాయని తమ డైట్‌లో యాడ్ చేసుకుంటే షుగర్‌ని తగ్గించడంలో హెల్ప్ అవుతుంది. దీనిని తినే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం మంచిది. ఎందుకంటే కొంతమందికి సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ముఖ్యంగా, షుగర్ మెడిసిన్ తీసుకున్నప్పుడు.

## లవంగాలను ఆహారంలో చేర్చుకుంటే.. ఆ సమస్యలకు చెక్!

లవంగాలు.. వంటింట్లో ఉపయోగించే మసాలాల్లో ఓ ముఖ్య పదార్థం. ఎన్నో ఏళ్లుగా మనం వంటల్లో వినియోగిస్తాం. ఈ చిన్న ఎండిన మొగ్గను ఎన్నో ఏళ్లుగా ఆయుర్వేదంలో వినియోగిస్తున్నారు. ఇందులో ఎన్నో గొప్పగుణాలు ఉన్నాయి. అందుకే లవంగాలని పోషకాల పవర్ హౌజ్‌గా పిలుస్తారు. వీటిని తినడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. లవంగాలలో పవర్ ఫుల్ యాంటీ ఆక్సిడెంట్స్, యూజీనాల్ ఉంటాయి. ఇది ఓ రకమైన యాంటీ ఆక్సిడెంట్, ఇది శరీరాన్ని ఫ్రీ రాడికల్స్‌తో పోరాడేందుకు హెల్ప్ చేస్తుంది. అంతేకాకుండా వీటిని తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. ప్రతిరోజూ లవంగం తీసుకోవడం వల్ల ఇమ్యూనిటీ వ్యవస్థ బలపడుతుంది. ముఖ్యంగా ఇందులో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. లవంగం సీజనల్ వ్యాధులు, జలుబు, ఫ్లూ నుంచి దూరంగా ఉంచుతుంది. లవంగం డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది. ఇందులో ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపు సమస్యను తగ్గిస్తుంది. కాలేయం దెబ్బతినకుండా చేస్తుంది. ముఖ్యంగా ఫ్యాటీ లివర్ సమస్యను నివారిస్తుంది. లవంగంలో శక్తివంతమైన యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కలిగి ఉంటాయి. ఇందులో యుగెనల్ ఉంటుంది. ఇది మంట సమస్యను తగ్గిస్తుంది. ఇది క్రమంగా ప్రాణాంతక వ్యాధుల నుంచి దూరంగా ఉంచుతుంది. లవంగాలని తీసుకుంటే ఆర్థరైటీస్, గుండె సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, పంటి నొప్పి, కడుపుపూతల వంటి సమస్యలను నివారిస్తాయి. లవంగం ఎన్నో ఏళ్లుగా వివిధ మెడిసిన్స్‌లో కూడా ఉపయోగిస్తున్నారు. ఇది పంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. లవంగంలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు కూడా ఉంటాయి. అంతేకాదు చిగుళ్ల సమస్య, పిప్పి పన్ను సమస్యకు ఎఫెక్టీవ్ రెమిడీ. లవంగంలో నోట్లో వేసుకుంటే చాలు మంచి రిఫ్రెష్మెంట్‌గా పనిచేస్తుంది. లవంగంలో నేచురల్ ఎనెస్థెటిక్ గుణాలు ఉంటాయి. పంటి సమస్య నుంచి కాపాడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలు నిర్వహిస్తాయి. మీ డైట్లో లవంగం చేర్చుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయి. ఇది ఇన్సూలిన్ నిరోధకతను మెరుగు చేస్తుంది. మెటబాలిజం రేటును ప్రేరేపిస్తుంది. ముఖ్యంగా టైప్ 2 డయాబెటీస్‌ను తగ్గిస్తుంది. రక్తంలో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. లవంగం రొంప సమస్యలు తగ్గిస్తుంది. అస్తమా, బ్రాంకైటీస్, దగ్గు చికిత్సగా ఉపయోగిస్తారు.



## మలబద్ధకం నివారణకు సింపుల్ చిట్కాలు

మీరు ప్రతి ఉదయం బాత్రూమ్‌కి వెళ్లడానికి నానా తంటాలు పడుతున్నారా? మీరు మలవిసర్జన చేయడానికి నానా తంటాలు పడుతున్నారా? అయితే, మీరు మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నట్టే. ఈ సమస్య ఉంటే పేగులు సరిగ్గా క్లీన్ అవ్వవు. అంతేకాకుండా పొట్టలో చెడు అంతా పేరుకుపోతుంది. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. చాలా మందికి నెలల తరబడి ఈ సమస్య ఉంటుంది. అయితే, దీన్ని చాలా మంది లైట్ తీసుకుంటారు. మీకు అస్సలు మూత్ర విసర్జన చేయాలని అనిపించకపోతే.. మీరు కూడా ప్రతి రెండు మూడు రోజులకు ఒకసారి మాత్రమే వెళితే, ఖచ్చితంగా అలర్ట్ అవ్వాలి. లేదంటే అనేక సమస్యలు ఎదుర్కొంటారు. ఈ సమస్య దీర్ఘకాలికంగా మారితే పైల్స్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం పెరుగుతుంది. తక్కువ ఫైబర్ తీసుకోవడం, శారీరక శ్రమ లేకపోవడం వల్ల మలబద్ధకంతో పాటు ఇతర జీర్ణ సమస్యలు కూడా తలెత్తుతున్నాయి. ఆధునిక జీవనశైలి, తిండి అలవాట్లు, ఒత్తిడి, ఒకే చోట గంటల తరబడి కూర్చొని పని చేయడం వల్ల ఈ సమస్య వస్తుంది. అయితే, ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ హార్వర్డ్ డాక్టర్ సౌరబ్ సేథీ మూడు సింపుల్ చిట్కాలు చెప్పారు.


వీటిని రోజూ పాటిస్తే మలబద్ధకం సమస్య తగ్గి.. మలవిసర్జన సాఫీగా జరుగుతుంది. డాక్టర్ సేథి ప్రకారం, చాలా మందిలో ఒక సాధారణ టాయిలెట్ అలవాటు మలబద్ధకానికి కారణమవుతోంది. అది ఏంటంటే టాయిలెట్‌లో కూర్చోనే పొజిషన్. ఈ రోజుల్లో చాలా మంది తమ ఇళ్లల్లో వెస్ట్రన్ టాయిలెట్ వాడుతున్నారు. వెస్ట్రన్ టాయిలెట్‌లోని సాధారణ సీటింగ్ పొజిషన్ చాలా మందిలో మలబద్ధకానికి కారణమవుతుంది పాదాలను నేలపై ఉంచి కూర్చున్నప్పుడు.. శరీరం పేగుల్ని సులభంగా ఖాళీ చేయడానికి సరైన స్థితిలో ఉండదు. మీ పురీషనాళంలో ఒక వంపు ఉంటుంది. ఇలా కూర్చోవడం వల్ల మలవిసర్జన చేయడం కష్టతరం అవుతుందని డాక్టర్ వివరించారు. ఈ సమస్యను పరిష్కరించడానికి డాక్టర్ సేథీ సింపుల్ చిట్కా చెప్పారు. ఇందుకోసం టాయిలెట్‌లో ఉన్నప్పుడు మీ పాదాల కింద ఒక చిన్న స్టూల్ ఉంచండి. మోకాళ్లను తుంటిపైన పైకి లేపండి. ఇది వంపును నిఠారుగా చేస్తుంది. దీంతో మలం సులభంగా కదులుతుందని డాక్టర్ చెప్పారు. ఎలా కూర్చోవాలో తన ఇన్‌స్టాగ్రామ్ వీడియోలో షేర్ చేశారు. ఇది కేవలం వెస్ట్రన్ టాయిలెట్ వాడేవారికి మాత్రమే. సాధారణ భారత టాయిలెట్స్ వాడేవారికి ఇది అవసరం లేదని డాక్టర్ చెబుతున్నారు. ఈ రోజుల్లో చాలా మంది నీరు తాగడాన్ని నిర్లక్ష్యం చేస్తారు. రోజూ



శరీరానికి తగినంత నీరు అందకపోతే ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ సమస్యల్లో మలబద్ధకం ముందుంటుందని డాక్టర్ చెప్పారు. అందుకే తగినంత నీరు తాగాలని ఆయన సూచిస్తున్నారు. రోజుకు కనీసం ఏడు నుంచి ఎనిమిది గ్లాసుల నీరు తాగాలని సేథీ అభిప్రాయపడుతున్నారు. దీని వల్ల పేగుల్లో మలం కదిలిక సులువుగా ఉంటుందని ఆయన చెప్పారు. దీంతో మలవిసర్జన సాఫీగా జరుగుతుందని ఆయన చెబుతున్నారు. ప్రస్తుత బిజీ లైఫ్ స్టైల్ కారణంగా చాలా మంది శారీరక శ్రమకి దూరంగా ఉంటున్నారు. దీని కారణంగా గంటల తరబడి ఒకే ప్రదేశంలో కూర్చొని పనిచేస్తున్నారు. దీంతో అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మలబద్ధకం కూడా ఇందులో ఒకటి. మలబద్ధకం తగ్గించుకోవడానికి శారీరక శ్రమ అంటే వ్యాయామం తప్పనిసరి అని అంటున్నారు డాక్టర్. ఇందుకోసం ప్రతిరోజూ కనీసం ముప్పై నిమిషాలైనా వ్యాయామం చేయాలని డాక్టర్ అంటున్నారు. వాకింగ్, రన్నింగ్, జాగింగ్, సైక్లింగ్ వంటి వ్యాయామాలు చేయడం వల్ల మలబద్ధకం సమస్య తగ్గిపోతుందని ఆయన వివరించారు.

## రాత్రుళ్లు ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా.?

ముఖ్యంగా శరీరంలో కొవ్వును నియంత్రించేందుకు మంచి జీవనశైలిని.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం చాలా మంచిది. కొలెస్ట్రాల్ అనేది కణ త్వచాలలో కనిపించే కొవ్వు, జిడ్డుగల స్టెరాయిడ్... ఇది రక్త సిరల్లో ఫలకం పేరుకునేలా చేసి.. రక్తం సరఫరాకు అడ్డంకిగా మారుతుంది. కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు శరీరంలో కొన్ని సంకేతాలు కనిపిస్తాయి.. ముఖ్యంగా చెడు కరంగా మారుతోంది.. ఇది ప్రమాదకర జబ్బుల బారిన పడేలా చేస్తోంది.. అధిక కొలెస్ట్రాల్ ప్రాణాంతక గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమా దానికి దారి తీస్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అటువంటి పరిస్థితిలో చెడు కొలెస్ట్రాల్ పెరగకుండా.. అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా శరీరంలో కొవ్వును నియంత్రించేందుకు మంచి జీవనశైలిని.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవడం చాలా మంచిది. మీకు కొలెస్ట్రాల్ సమస్యలు ఉంటే అల్పాహారంలో ఎక్కువ ఓట్స్ తినడంపై దృష్టి పెట్టాలి. ఓట్స్ తినడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొవ్వు చేపలు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. వీటిని భోజనంలో చేర్చుకావాలి. మూత్రంలో స్ఫటికాలు: శరీరంలో చెడు కొలె స్ట్రాల్ పెరిగినప్పుడు, అది స్ఫటికాల ద్వారా మూత్రం లో రావడం ప్రారంభమవు తుంది. కొలెస్ట్రాల్ స్ఫటి కాలు చిన్న పరిమాణంలో ఉంటే మూత్రం ద్వారా వెళ్లడం సాధారణం. కానీ దాని పరిమాణం పెరిగే కొద్దీ కిడ్నీ దెబ్బతినే ప్రమాదం ఉంది. దీనిని నెఫ్రోటిక్ సింద్రోమ్ యొక్క లక్షణం అని కూడా పిలుస్తారు. మీకు ఇలాంటి అనుభవంఉంటే, వెంటనే వైద్యుడిని సంప్రదించండి. మీరు



ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ పెరిగితే.. రాత్రిపూట కొన్ని లక్షణాలు కనిపిస్తాయని.. వాటిని అస్సలు నిర్లక్ష్యం చేయకూడదని, వెంటనే వైద్య నిపుణులను సంప్రదించాలని సూచిస్తున్నారు ఆరోగ్య నిపుణులు. కొలెస్ట్రాల్.. పెను ప్రమాద

మీ ఒంట్లో కొలెస్ట్రాల్‌ను తగ్గించుకోవాలనుకుంటే, ముందుగా కొన్ని మార్పులు చేసుకోవాలి. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే మీ ఆహారంలో నూనె పదార్థా లను తొలగించుకోవాలి. అప్పుడే మీరు ఎప్పు డు ఆరోగ్యంగా ఉంటారు. ఎలాంటి అనారోగ్యం మీ చెంతకు రాదు.

## ఈ పండు రోజూ ఒక్కటి తిన్నారంటే..

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అవకాడోలు భారీగా మార్కెట్ చేయడాన్ని మీరు చూసి ఉండవచ్చు. ఫిట్‌నెస్ ప్రియుల నుండి సెలబ్రిటీల వరకు, ప్రతి ఒక్కరూ దానితో కొత్త వంటకాలను తయారు చేసి తినడం కనిపిస్తుంది. ఆవకాడోను సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. అయితే, దాని అధిక ధర కారణంగా, సాధారణ ప్రజలు ఈ పండును చాలా అరుదుగా కొనుగోలు చేయగలుగుతారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో అవకాడోలు భారీగా మార్కెట్ చేయడాన్ని మీరు చూసి ఉండవచ్చు. ఫిట్‌నెస్ ప్రియుల నుండి సెలబ్రిటీల వరకు, ప్రతి ఒక్కరూ దానితో కొత్త వంటకాలను తయారు చేసి తినడం కనిపిస్తుంది. ఆవకాడోను సూపర్‌ఫుడ్ అని పిలుస్తారు. అయితే, దాని అధిక ధర కారణంగా, సాధారణ ప్రజలు ఈ పండును చాలా అరుదుగా కొనుగోలు చేయగలుగుతారు. ధర ఎక్కువ కారణంగా చాలా మంది దీనికి దూరంగా ఉంటారు. మీరు కూడా ఈ పండు ప్రయో జనాలను కోల్పోతూ, ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నట్లు యితే.. ఈ వార్త మీకు ఉపయోగ కరంగా ఉంటుంది. నిజానికి, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శుభం వాత్స్య ఈ పండుకు ప్రత్యామ్నాయాన్ని వెల్ల డించారు.. ఇది కొం చెం ఖరీదైనది కావొచ్చు.. కానీ.. చౌకైనది మాత్రమేకాదు, ఆవకాడో కంటే.. అనేక రెట్లు మెరుగైన పోషక, ఆరోగ్య ప్రయోజనా లను కూడా అందిస్తుంది. అవకాడోకు బదులుగా ఒక చిన్న భారతీయ గూస్బెర్రీ - ఆమ్లా ను (ఉసిరికాయ) తినవచ్చని డాక్టర్ శుభం వివరించారు. దీన్ని తినడం వల్ల శరీరానికి అనేక ముఖ్యమైన ప్రయోజనా లు లభిస్తాయి. ఇందులో ఉండే పోషకాలు - యాంటీ ఆక్సి డెంట్లు అనేక శరీర సమస్యలను తగ్గించడంలో సహాయ పడతాయి. ఉసరికాయలో ఎన్నో పోషకాలు, ఔషధ గుణాలు దాగున్నా యి. ప్రతి రోజూ ఒక ఉసిరి తీసుకోవడం వల్ల శరీరానికి విటమిన్ సి అవసరం తీరుతుందని డాక్టర్ శుభం వివరించారు.





## కారం ఎక్కువగా తింటున్నారా..?

భారతీయులకు కారం లేనిదే ముద్ద దిగదు. కొంత మంది స్పైసీ ఫుడ్ మాత్రమే తింటారు. కానీ జీవక్రియ పెంచే క్యాప్సైసిన్ ఉన్న కారం పొడిని అతిగా తింటే ప్రమాదమే.. గుండెల్లో మంట, అల్సర్‌లు, చివరకు క్యాన్సర్ ప్రమాదం కూడా పెరుగుతుంది. మన భారతీయ వంటకాల్లో కారంపొడి ఒక ముఖ్యమైన పదార్థం. కారంలేని ఫుడ్ ఎవరూ తినడానికి ఇష్టపడరు. కారంపొడి ఆహారానికి అద్భుతమైన రుచి, రంగును ఇస్తుంది. మిరపకాయలలో ఉండే క్యాప్సైసిన్ అనే పదార్థమే కారంగా ఉండడానికి కారణం. అయితే ఇది జీవక్రియను మెరుగుపరచడం, రక్త ప్రసరణను పెంచడం వంటి ప్రయోజనాలను కలిగి ఉన్నప్పటికీ.. దీనిని ఎక్కువగా తీసుకోవడం శరీరానికి చాలా హానికరం. మిరపకాయ పొడిని ఎక్కువగా తినే అలవాటు ఉంటే అది మొదట మన జీర్ణవ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుంది. కారంపొడిని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపు పొర చికాకు కలిగి, గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్, గ్యాస్, కడుపు పూతల వంటి సమస్యలకు దారితీస్తుంది. ప్రేగుల సమస్యలు: మిరపకాయలను అధికంగా తినేవారిలో విరేచనాలు, వాంతులు, కండరాల తిమ్మిరి వంటి సమస్యలు సాధారణం. సున్నితమైన కడుపు లేదా ప్రేగుల సమస్యలు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలి. కొన్ని పరిశోధనలు ఎక్కువ కాలం పాటు కారంపొడిని అధికంగా తీసుకోవడం వల్ల జీర్ణశయాంతర క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుందని సూచిస్తున్నాయి. ముఖ్యంగా కడుపు, అన్నవాహిక, పెద్దప్రేగులోని కణాలకు నష్టం కలిగించే అవకాశం ఉంది. అందుకే మిరపకాయలు ఎక్కువగా తినే అలవాటు ఉంటే దాన్ని నియంత్రించుకోవడం చాలా ముఖ్యం. మిరప పొడిలోని పదార్థాలు కేవలం కడుపునే కాకుండా చర్మం, పెదవులు, గొంతులోని సున్నితమైన భాగాలను కూడా ప్రభావితం చేయవచ్చు. అలెర్జీలు: కొంతమందిలో ఇది ఎరుపు, దురద, వాపు లేదా ఇతర అలెర్జీలకు దారితీస్తుంది. ఆహారం కారంగా ఉన్నప్పుడు నోరు, గొంతులో మంట లేదా కుట్టడం వంటి అనుభూతిని అనుభవించడం సాధారణం. శరీర ఉష్ణోగ్రత: మిరపకాయలను ఎక్కువగా తినడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగి, అధిక చెమట, ఎర్రబారడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. వేడి వాతావరణంలో ఈ పరిస్థితి మరింత అసౌకర్యంగా మారుతుంది. కొన్నిసార్లు తలతిరగడం, డిహైడ్రేషన్ కూడా సంభవించవచ్చు. అధిక రక్తపోటు లేదా గుండె సమస్యలు ఉన్నవారు.. అలాగే ఏదైనా శస్త్రచికిత్సకు సిద్ధమవుతున్నవారు కారంపొడిని ఎక్కువగా తినకుండా ఉండాలి. క్యాప్సైసిన్ కొన్ని మందుల ప్రభావాన్ని కూడా తగ్గించగలదు. నిపుణుల సలహా ప్రకారం.. తక్కువ పరిమాణంలో తీసుకున్నప్పుడు మాత్రమే కారంపొడి రుచికి, ఆరోగ్యానికి మంచిది. కానీ ప్రతిరోజూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే, అది శరీరానికి హానికరం. కాబట్టి రుచి కోసం మాత్రమే కాకుండా, ఆరోగ్యానికి కూడా కారంపొడిని మితంగా తినడం ఉత్తమం.





# సినిమా



## దయచేసి నన్ను క్షమించండి



సాధారణంగా దర్శక నిర్మాతలు సినిమా విడుదలకు ముందు ప్రమోషన్స్ లో పలు వ్యాఖ్యలు చేస్తుంటారు. అవి కాస్త వివాదాస్పద మవ్వడంతో తప్పు తెలుసుకుని క్షమాపణలు చెప్తుంటారు. మరికొందరు మాత్రం కేసులు వరకు కూడా వెళుతుంటారు. ఇక ఇటీవల 'కె-ర్యాంప్' నిర్మాత రాజేష్ దండ, ఓ వెబ్‌సైట్‌కు వివాదం తలెత్తిన విషయం తెలిసిందే. ఈ చిత్రం దూసుకెళ్తున్న క్రమంలో.. నెగిటివ్ ప్రచారం చేశారని నిర్మాత ఓ ఈవెంట్‌లో రెచ్చిపోయి మాట్లాడారు. అది కాస్త వివాదం అయి ఆయనపై పలువురు తీవ్రంగా విమర్శలు చేయడంతో పాటు ప్రొడ్యూసర్స్ కౌన్సిల్‌కు ఫిర్యాదు చేశారు. తాజాగా, జరిగిన కె-ర్యాంప్ సక్సెస్ సెలబ్రేషన్స్‌లో భాగంగా తన తప్పును తెలుసుకుని క్షమాపణలు చెప్పాడు. "నేను లాస్ట్ ప్రెస్‌మీట్‌లో మాట్లాడిని మాటలను వెనక్కి తీసుకుంటున్నాను. వారికీ నేను క్షమాపణలు కూడా చెప్పుకుంటున్నా. ఆ రోజు నేను వాడిన ఆ పదజాలం ఇబ్బందిగా ఉందని నా స్నేహితులు కూడా చెప్పారు. ఆరోజు నేను అలా మాట్లాడి ఉండకూడదు. మీడియా వారికి నేను ఎప్పుడూ వ్యతిరేకం కాదు. ఛాంబర్స్‌కి ఇచ్చిన లెటర్‌లో కూడా కొన్ని తప్పులు దొర్లాయి. ఇతర వెబ్‌సైట్స్ గురించి నేను మాట్లాడినవి వెనక్కి తీసుకుంటున్నా. అలాగే ట్వీట్‌లో ప్రస్తావించిన వ్యాఖ్యలు కూడా.. మీ అందరి సపోర్ట్ నాకు ఉండాలని కోరుకుంటున్నా" అని చెప్పుకొచ్చారు. దీంతో పలువురు తప్పు చేయడం ఎందుకు క్షమాపణలు చెప్పడం ఎందుకు.. ఇష్టం వచ్చినట్లు మాట్లాడేముందు ఒకసారి ఆలోచించుకోవడం మంచిదని సలహా ఇస్తున్నారు.

## టాలీవుడ్ హీరో సంచలన వ్యాఖ్యలు



టాలీవుడ్ హీరో, డైరెక్టర్ రాహుల్ రవీంద్రన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. మంగళసూత్రం వేసుకోవడం, వేసుకోకపోవడం నీ ఇష్టం అని పెళ్లి తరవాత తన భార్య చిన్మయికి చెప్పానని అన్నారు. ఓ ఇంటర్వ్యూలో రాహుల్ మాట్లాడుతూ.. పురుషులకు పెళ్లి జరిగినట్టు ఎలాంటి సంకేతాలు లేకపోవడం అన్యాయం అని వ్యాఖ్యానించారు. స్త్రీలకు వివాహం జరిగినట్టు ఒక సంకేతం ఉండటం న్యాయం కాదు కాబట్టి మంగళసూత్రం ధరించవద్దని చెప్పానని అన్నారు. పురుషులకు, స్త్రీలకు ఒకే న్యాయం ఉండాలని చెప్పారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవ్వడంతో కొందరు విమర్శిస్తే మరికొందరు ప్రశంసిస్తున్నారు. తాళి ఉంటే మహిళకు సేఫ్టీ ఉంటుందని కొందరు కామెంట్ చేస్తే.. మరి కొందరు రాహుల్ తన పాయింట్ చెప్పాడు. అది వాళ్ల ఇష్టం అంటూ మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే రాహుల్ రవీంద్రణ్ అందాల రాక్షసి సినిమాతో టాలీవుడ్ కు హీరోగా పరిచయమై ప్రేక్షకులను మెప్పించాడు. ఆ తరవాత పలు సినిమాల్లో హీరోగా నటించినా సరైన హిట్ పడలేదు. కానీ చిలాసౌ సినిమాకు దర్శకత్వం వహించి మంచి పేరు సంపాదించుకున్నాడు. ప్రస్తుతం అటు నటుడిగా, ఇటు దర్శకుడిగా రాణిస్తున్నాడు.

## అలాంటి సినిమాలకూ నేషనల్ అవార్డులు ఇస్తున్నారు..

టాలీవుడ్ స్టార్ నటుడు ప్రకాష్ రాజ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా విలన్‌గా పలు చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తున్నారు. అలాగే రాజకీయాల్లోనూ రాణిస్తూ పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఇటీవల 'ఓజీ'తో హిట్ అందుకున్న ఆయన నిత్యం వివాదాస్పద కామెంట్లు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. తాజాగా, కేరళ స్టేట్ ఫిల్మ్ అవార్డుల జూరీ ఛైర్మన్‌గా పలు కామెంట్స్ చేశారు. "జాతీయ చలనచిత్ర అవార్డులు రాజీ పడుతున్నాయని



చెప్పడానికి నేను అస్సలు భయపడను. కేరళ అవార్డుల జ్యూరీ ఛైర్మన్‌గా వ్యవహరించడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే, వారు నన్ను పిలిచినప్పుడు.. అనుభవం ఉన్న ఒక బయటి వ్యక్తి అవసరమని, తాము ఈ ప్రక్రియలో తల దూర్చబోమని, నిర్ణయాధికారం పూర్తిగా నాకే ఉంటుందని చెప్పారు. కానీ నేషనల్ అవార్డుల్లో ఇది జరగడం లేదు. అది మనం చూస్తూనే ఉన్నాం. కొందరికి మాత్రమే అవార్డులు వస్తున్నాయి. ఈ జాబితాలో మంజుమ్మెల్ బాయ్స్, భ్రమయుగం వంటి వారికి అవార్డులు వస్తున్నాయి. అలాంటి జ్యూరీ, అలాంటి జాతీయ ప్రభుత్వ విధానాలు ఉన్నప్పుడు.. గొప్ప వ్యక్తి మమ్ముకా (మమ్ముట్టిని ఆప్యాయంగా పిలిచే పేరు)కు అలాంటి అవార్డులు అవసరం లేదు. వినయంతో, సినిమా సోదరులు పిల్లల మూవీస్ తీయడం గురించి ఆలోచించాలని మేము అభ్యర్థిస్తున్నాము. దర్శకులు, రచయితలు ఇది కేవలం పెద్దలు, యువకులు మాత్రమే కాదు, పిల్లలు కూడా సమాజంలో భాగమని గ్రహించాలి" అని చెప్పుకొచ్చారు.

## అవి రెండూ చాలా ఇంపార్టెంట్



కన్నడ అమ్మాయి రష్మిక మందన్నా తెలుగింటి కోడలు కాబోతోందన్న విషయం బహిరంగ రహస్యమే. కొన్ని వారాల కిందటే టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండతో ఆమెకు నిశ్చితార్థం జరిగింది. ఐతే కారణమేంటో గానీ.. ఆ విషయాన్ని అధికారికంగా మాత్రం ప్రకటించలేదు. ఇటు విజయ్, అటు రష్మిక ఇద్దరూ తమ వేళ్లకు ఉంగరాలు ధరించి ఉండడంతో అభిమానులకు విషయం అర్థమైపోయింది. కానీ నిశ్చితార్థం గురించి ఎప్పుడు అధికారికంగా చెబుతారా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. కానీ ఇద్దరూ మౌనం వహిస్తున్నారు. ఐతే తన కొత్త చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్' ప్రమోషన్లలో భాగంగా జగపతి బాబు నిర్వహించే 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్ షోకు అతిథిగా వచ్చిన రష్మిక తన వేలికి ఉన్న ఉంగరం గురించి మాట్లాడింది. కానీ నిశ్చితార్థం గురించి మాత్రం ఓపెన్ కాలేదు. ఈ షోలో భాగంగా జగపతిబాబు రష్మికను ఆసక్తికర ప్రశ్నలు వేశారు. విజయ్ దేవరకొండ, విజయ్ సేతుపతి, దళపతి విజయ్.. ఇలా విజయ్‌లందరితోనూ సినిమాలు చేస్తున్నావు, విజయాలు సొంతం చేసుకుంటున్నావు.. విజయ్ అనే పేరుతో నీకు ప్రత్యేకమైన కనెక్షన్ ఉన్నట్లుందే అంటే రష్మిక సిగ్గుపడింది. ఇక వేలికి ఉన్న రెండు ఉంగరాల గురించి ప్రస్తావించగా.. అవి రెండూ చాలా ఇంపార్టెంట్ అని ఆమె బదులిచ్చింది. ఆ రెండు ఉంగరాల్లో ఒకటి చాలా స్పెషల్ అట కదా.. దానికో పెద్ద హిస్టరీ ఉందట కదా అంటే రష్మిక సిగ్గుపడిపోయింది. ఆ సమయంలో ఆడియన్స్ గట్టిగా అరవగా.. వాళ్ల గోలేంటో చూడమని అన్నారు జగపతి. మరి దానికి రష్మిక ఏమందో షో మొత్తం చూడాల్సిందే.

## ఆడియన్స్‌కి థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే సినిమా

ప్రేమ కథని ఎలా ఆడారు? ఎలా ఆడించారనేది కృష్ణ లీల.

యంగ్ హీరో దేవన్ హీరోగా, ఆయన స్వీయ దర్శకత్వంలో రాబోతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ 'కృష్ణ లీల'. 'తిరిగొచ్చిన కాలం' అనే ట్యాగ్ లైన్‌తో రాబోతున్న ఈ మూవీలో ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్‌పై జోష్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన టీజర్, ట్రైలర్‌కి అద్భుతమైన స్పందన రాగా.. పాజిటివ్ ఎక్స్‌పెక్టేషన్స్ మధ్య ఈ చిత్రం నవంబర్ 7న గ్రాండ్‌గా విడుదల కానుంది. దీంతో ప్రమోషన్స్‌లో జోరు పెంచారు చిత్ర బృందం. ఇందులో భాగంగానే తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు డైరెక్టర్, హీరో దేవన్. 'నేను సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూనే సినిమా ప్రయత్నాలు చేసేవాడిని. రెండు సినిమాల్లో మంచి పాత్రలు చేశాను. ఆ తర్వాత అదే తరహా పాత్రలు రావడంతో కొత్త క్యారెక్టర్స్ కోసం ఎదురు చూస్తున్నప్పుడు నిర్మాత జోష్న, రైటర్ అనిల్ ఈ కథ చెప్పారు. కథ విని ఒక వారం రోజుల




తర్వాత ఈ జనరేషన్‌కి ఈ కథని ఎలా చెప్పొచ్చో కొన్ని మార్పులు చేసి ఒక కొత్త రకం స్క్రీన్ ప్లేతో చెప్పాను. అది వారికి చాలా నచ్చింది. నాకు డైరెక్షన్‌లో అనుభవం లేనప్పటికీ దీనికి నేనే డైరెక్ట్ చేస్తానని చెప్పాను. వాళ్లు చాలా హ్యాపీగా ఫీలయ్యారు. ఇక ఈ సినిమా టైటిల్ విషయానికి వస్తే.. కృష్ణ లీల.. తిరిగి వచ్చిన కాలం .. లీల అంటే ఆట. ఆయన ఒక మనిషి కాలాన్ని వెనక్కి తిరిగి తీసుకురాలేడు. కానీ ఒక దైవత్వంతో కాలం మళ్ళీ తిరిగి వస్తే ఎలా ఉంటుంది అనేది చాలా ఆసక్తికరంగా చూపించడం జరిగింది. మన ప్రతి పనికి ఒక డెస్టిని ఉంటుంది. మనం కలిసే ప్రతి వ్యక్తితో మనకు ఒక అటాచ్మెంట్ ఉంటుంది. ఈ జన్మలో నీతో ప్రయాణించే ప్రతి వ్యక్తి గత జన్మలో నీతో అనుబంధం కలిగి ఉంటారు.

## సుధీర్ బాబుకి జటిలమైన పరీక్ష

ఈ వారం విడుదలవుతున్న వాటిలో బడ్జెట్ పరంగా పెద్ద సినిమా జటాధరనే. సుధీర్ బాబు హీరోగా రూపొందిన ఈ హారర్ కం డివోషనల్ డ్రామా కోసం బాలీవుడ్ నిర్మాతలు గట్టిగానే ఖర్చు పెట్టారు. ప్యాన్ ఇండియా స్థాయిలో రిలీజ్ చేస్తున్నారు. ఇటీవలే జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్లో సుధీర్ బాబు మనసు విప్పి మాట్లాడిన నిజాలు మూవీ లవర్స్‌ని ఆకట్టుకున్నాయి. లేనిపోని భేషజాలు హీరోయిజం చూపించకుండా ఉన్నది ఉన్నట్టు చెప్పేసి తను ఎంత కష్టపడింది చెప్పుకొచ్చాడు.

అయితే జటాధరకు బయట పెద్దగా బజ్ లేదు. ట్రైలర్ విజువల్స్ బాగానే ఉన్నా జనాలకు పూర్తి స్థాయిలో రీచ్ కాలేకపోయాయి. ఈ నేపథ్యంలో దీని మీద బోలెడు ఆశలు పెట్టుకున్న సుధీర్ బాబుకి బాక్సాఫీస్ వద్ద జటిలమైన పరీక్షే ఎదురు కానుంది. ఎందుకంటే జటాధరా సోలోగా రావడం లేదు. కాంపిటీషన్ లో రష్మిక మందన్న ది గర్ల్ ఫ్రెండ్ ఉంది. దీని మీద హీరోయిన్ ఇమేజ్, జానర్ ఎఫెక్ట్ వల్ల ఓ మోస్తరు బజ్ ఉంది. విష్ణు విశాల్ డబ్బింగ్ మూవీ ఆర్యన్ మీద హైప్ రావడం అనుమానమే. తిరువీర్ ది గ్రేటెస్ట్ ప్రీ వెడ్డింగ్ షో కూడా హైప్ సమస్యతో ఇబ్బంది పడుతోంది. సో ఎలా చూసుకున్నా మాస్ ఆడియన్స్‌కి ఫస్ట్ ఛాయస్ అయ్యేందుకు జటాధరాకు అవకాశాలున్నాయి. కాకపోతే టాక్ పాజిటివ్‌గా రావాల్సిన అవసరం చాలా ఉంది. ఇది కనక నెగ్గితే సుధీర్ బాబుకి మళ్ళీ మార్కెట్ ఓపెన వుతుంది. గత కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వలేకపోయాయి. హరోం హర ఒకటే కొంచెం పర్వా లేదని పించుకుంది కానీ మరీ అద్భుతాలేం చేయ లేదు. సో జటాధరా సక్సెస్ అయితే తిరిగి అవకాశాలు ఊపందు కుంటాయి.



## ఇది గొప్ప ఆరంభం అంటున్న స్టార్ హీరో

సినిమా ఏ భాషలో ఉన్న అందులో ఎమోషన్ కనెక్ట్ అయితే ప్రతి ఒక్కరూ సినిమాని సెలబ్రేట్ చేస్తారు.

మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కుమారుడు సూర్య సేతుపతి హీరోగా ఇండస్ట్రీ ఎంట్రీకి సిద్ధం అయ్యాడు. సూర్య సేతుపతి హీరోగా వస్తున్న మొదటి చిత్రం 'ఫీనిక్స్'. ప్రముఖ స్టంట్ మాస్టర్ అనల్ అరసు దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని ఏకే బ్రేవ్‌మ్యాన్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజ లక్ష్మి 'అన్ల్' అరసు నిర్మించారు. ఇప్పటికే తమిళ్‌లో విడుదలైన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ కాగా.. ఇప్పుడు తెలుగులో నవంబర్ 7 రిలీజ్ అయ్యేందుకు సిద్ధం అవుతున్నది. ఈ సందర్భం మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ.. 'నేను జవాన్ సినిమా చేస్తున్నప్పుడు అనల్ అరసు మాస్టర్‌ను కలిసాను. అప్పుడు ఈ కథ చెప్పారు. మా అబ్బాయి ఇందులో నటించాలని అన్నారు. మీ ఇద్దరు మాట్లాడుకోండి అని చెప్పాను. ఆ తర్వాత నాకు ఏమీ తెలియదు. వాళ్ళిద్దరే మాట్లాడుకున్నారు. సినిమా చేశారు. నేను సినిమా చూశాను. నాకు చాలా నచ్చింది. ఇది మా అబ్బాయికి చాలా మంచి ఆరంభం. ఒక తండ్రిగా నేను చాలా ఆనందంగా ఉన్నాను. తనకు చిన్నప్పటి నుంచి యాక్షన్ సినిమా చేయాలని ఉండేది. తనకి యాక్షన్ చాలా ఇష్టం. నన్ను యాక్షన్ సినిమాలు చేయమని చెప్తుండేవాడు. తనకి మాస్ యాక్షన్ సినిమాలంటే చాలా ఇష్టం. యాక్షన్ సినిమాని చాలా బాగా సెలబ్రేట్ చేసుకుంటాడు. అలాంటి సినిమాలు చేయడం తన కల. ఒకరోజు తను యాక్టర్ కావాలి అని చెప్పాడు. అలా చెప్పిన ఏడాదిలోనే సినిమా చేశాడు. అదంతా డైరెక్టర్ అనల్ అరసు మాస్టర్, నిర్మాత రాజ్యలక్ష్మి మేడం గారి వలన సాధ్యపడింది.



# పారిశుద్ధ్య నిర్వహణపై అలసత్వం వహిస్తే వేతనాల్లో కోత జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04 (వుదయం ప్రతినిధి):** పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణలో అలసత్వం వహించేవారికి వేతనాల్లో కోత విధించాలని జిల్లా ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షకులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. మంగళవారం జిల్లా ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన కలెక్టర్, సాధారణ వార్డులు, ఐసీయూ వార్డులు, రోగులకు అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, ఓపి సేవలు, సహాయక కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం అన్ని విభాగాల ప్రధాన వైద్యులతో సమావేశం నిర్వహించారు.సిబ్బంది ఖచ్చితమైన సమయపాలన పాటించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి రోజు రోగులకు వేస్తున్న బెడ్‌షీట్లను మార్చాలని సూచించారు. రోగులకు అందించే ఆహారానికి స్పష్టమైన మెనూ ఏర్పాటు చేయాలని సూచించారు. వైద్య సేవలపై రోగులు అభిప్రాయాలు చెప్పేందుకు ఫిర్యాదు బాక్స్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం వార్డుల్లో పర్యటించిన కలెక్టర్, చికిత్స పొందుతున్న రోగుల దగ్గరకు వెళ్లి వైద్య సేవలపై స్పందనను అడిగి తెలుసుకున్నారు. రక్షణ చర్యల్లో భాగంగా ఫైర్ ఎక్స్టింగ్విషర్‌ల గడువు ముగిసినట్లు గుర్తించిన కలెక్టర్, ఇప్పటి వరకు ధృవీకరణ ఎందుకు తీసుకోలేదని పర్యవేక్షకునిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య సేవలకు సంబంధించిన రికార్డులను భద్రపరచడం కోసం జిల్లా వైద్య శాఖ ఆధీనంలో ఖాళీగా ఉన్న భవనాన్ని వినియోగించాలని సూచించారు. ప్రతి రోజు ఆసుపత్రికి వచ్చే రోగుల వివరాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోజుకు దాదాపు వెయ్యి మందికిపైగా వైద్యసేవలు అందుకుంటున్నారని పర్యవేక్షకులు డా. రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రసూతి విభాగాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రతి నెల 160%-%180 ప్రసవాలు జరుగుతున్నాయని వైద్యులు తెలిపారు. అందులో సాధారణ ప్రసవాలు, సిజేరియన్‌ల వివరాలు, ప్రమాదకర కేసులను ఎక్కడికి రిఫర్ చేస్తున్నారన్న అంశాలను కూడా కలెక్టర్ వివరంగా ఆరా తీశారు.

డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదలకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ఆసుపత్రిలో ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ ఉపయోగించటం లేదని గుర్తించి, లీకేజీల కారణంగా వినియోగం ఆగిపోయిందని వైద్యులు వివరిగా తెలియజేయగా, వెంటనే మరమ్మతులు చేసి సేవల్లోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఆసుపత్రిలో పారిశుద్ధ్యం, రోగుల భద్రత, నాణ్యమైన వైద్యసేవలు నిర్దేశిత విధానంలో అమలు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆర్ ఎం ఓ దివ్య అని విభాగాల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు శాఖల వారిగా సమగ్ర నివేదికలు తయారు చేయాలి..జిల్లా కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04(వుదయం ప్రతినిధి):** జిల్లాలో ప్రభుత్వ పథకాల అమలు, పరిపాలనా విధానాలు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, ప్రజా సంక్షేమ పథకాల అమలు పరిశీలనకు ట్రైనీ ఐఎఎస్ అధికారుల బృందం జిల్లా పర్యటనకు వస్తున్నందున శాఖల వారిగా సమగ్ర నివేదికలు తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ట్రైని అధికారుల పర్యటన సందర్భంగా మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్, వైద్య, విద్య, మిషన్ భగీరథ, సంక్షేమ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ట్రైనీ అధికారులు విద్యా, వైద్య, అంగన్ వాడి కేంద్రాలు, స్వయం సహాయక సంఘాలు నిర్వహణ, నర్సరీలు, డంపింగ్ యార్డులు, మిషన్ భగీరథ వంటి పథకాల అమలుపై వివరాలు అందించాలని ఆదేశించారు. పలిమెల మండలం లెంకల గడ్డ, మహాముత్తారం మండలం ములుగుపెల్లిలో పంచాయతిలలో పర్యటన ఉంటుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే గ్రామాలలో బస చేయాల్సి ఉంటుందని ప్రాథమిక పాఠశాలలో బస, భోజన ఏర్పాట్లు చేయాలని సూచించారు. అధికారులు ముందస్తుగా మండలంలో పర్యటించి ఏర్పాట్లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అధికారుల పర్యటనకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ తయారు చేయాలని సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు చేయాలని తెలిపారు. రవాణా పర్యవేక్షణ కు లైజనింగ్ అధికారులను నియమించాలని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, కాటారం డిఎస్పి సూర్యనారాయణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, డిఈఓ రాజేందర్, సంక్షేమ అధికారిని మల్లేశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేత, ఆయా మండలాల తహసిల్దారులు, ఎంపీడీవోలు, సీడీపీఓ తదితరులు పాల్గొన్నారు.

# ఇన్చార్జి డిఈఓగా పదవి బాధ్యతలు స్వీకరించిన వెంకట్ రెడ్డి



హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన వెంకటరెడ్డి

**హనుమకొండ, నవంబర్ 04 (వుదయం జిల్లా ప్రతినిధి):** హనుమకొండ జిల్లా ఇంచార్జి విద్యాశాఖ అధికారిగా అడిషనల్ జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మంగళవారం రోజున పదవి బాధ్యతలు స్వీకరించారు. హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం నందు ఆఫీసుకు సంబంధించిన ఫైళ్లను పరిశీలన చేసి అదే క్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం హనుమకొండ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బంది వారిని శాలువా, పూల మొక్కతో సన్మానించారు.

# ల్యాండ్ ఆక్విజేషన్ పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

**వరంగల్, నవంబర్ 04 (వుదయం జిల్లా ప్రతినిధి) :** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనుల ల్యాండ్ ఆక్విజేషన పురోగతి పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యా రాణి, అని డిఆర్వో విజయ లక్ష్మి, ఆర్డిఓ నర్సంపేట ఉమా రాణి నేషనల్ హైవే బ్రిడ్జ్ మేనేజర్ తదితరులతో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జీ మంచిర్యాల్ వరంగల్ ఖమ్మం జిల్లాలను కలుపుతూ ఏర్పాటు చేసిన నేషనల్ హైవే మొత్తం 176.52 హెక్టార్ల ల్యాండ్ అక్విజేషన్‌కు గాను ఇప్పటివరకు 171.34 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ పూర్తి అయిం దని, పెండింగ్ అవార్డును నవంబర్ 10 వరకు పూర్తి చేయాలని సంబంధిత ఆర్డీవోలను అధికారులను ఆదేశించారు. 22.02 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ కోర్టు కేసులతో పెండింగ్లో ఇప్పటివరకుపేమెంట్ అయి అవార్డ్ పాస్ అయిన కేసులలో మ్యుటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను త్వరగా చెల్లించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భూమి కోల్పోయిన రైతుల నష్టపరిహారం త్వరిత గతిన చెల్లించి ల్యాండ్ ఆక్విజేషన్ త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమా ఉమారాణిలు, వరంగల్‌తో తాసిల్దార్ శ్రీకాంత్, ఏ డి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, సంబంధిత పాల్గొన్నారు.



జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవి

# నవీన్ యాదవ్ గెలుపు కోసం జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం



**జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04 (వుదయం ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు భూపాలపల్లి గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ కోట రాజబాబు మంగళవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, దుదిల్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, దుద్దిల్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎన్నికల ప్రచార భాగంలో సోమాజి గూడ డివిజన్ పరిధిలోని శ్రీ నగర్ కాలనీ మరియు శాలివాహన నగర్ కాలనీలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థినవీన్ యాదవ్ గెలుపు కోసం చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని ప్రచారం నిర్వహించినట్లు తెలి పారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్‌తో పాటు పలురు నాయకులు పాల్గొనట్లు పేర్కొన్నారు.

# ఆర్థిక అభివృద్ధి ద్వారా మహిళ సాధికారిత సాధ్యం



**జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04(వుదయం ప్రతినిధి):** ఆర్థిక అభివృద్ధి ద్వారా మహిళ సాధికారిత సాధ్యం అని మహిళలు చట్టాలను ఉపయోగించుకొని ఎదగాలని, రక్షణ పొందాలని సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ప్రభుత్వ డిగ్రీ, తోపాటు పీజీ కళాశాల సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం మహిళా సాధికారత అనే అంశం పై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన చట్టాలను దుర్వినియాగం చేయాలనీ చూస్తే పర్యావసానాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, కోర్టులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరగవలసి వస్తుందని తెలిపారు. జీవులన్నింటిలోకెల్లా మనుషులే తెలివైనవారని అయినప్పటికీ క్షణికావేశాలతో జీవితాలను ముగిస్తున్నారని అన్నారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి తమ తమ కుటుంబాలను చక్కగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు. స్త్రీ తనకు తనే బలం అని మనో ధైర్యంతో ముందుకు సాగాలని సూచించారు. సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 9 రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తి చేసిన పదిహేను మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్, శిక్షణ సర్టిఫికెట్లు అందచేశారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, కళాశాల ప్రిన్సిపాల్ రమణారావు, సర్వోదయ సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ కవి రాజ్, సమన్వయ కర్త రాజకుమార్, గీతాంజలి, ట్రైనర్ శ్రీలత, 15 గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు



**కోరుట్ల నవంబర్ 02 (వుదయం ప్రతినిధి)** మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఇటీవల రాష్ట్ర రాజధాని హైదరాబాదులోని గుండ్ల పోచంపల్లి లో ఆరోగ్య భారత్ (ఏబీ) ఆసుపత్రి ప్రారంభించిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ డాక్టర్ చిట్నేని రఘును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత కాలంలో పేద ప్రజలకు కూడా తక్కువ ఖర్చులో కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేందుకు డాక్టర్ రఘు ముందుకు రావడం అభినందనీయమన్నారు వారు అందిస్తున్న మెట్ పల్లి నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ సేవలను సైతం కొనియాడారు. పేద ప్రజలకు సాయం చేయడానికి డాక్టర్ చిట్నేని రఘు ఎల్లప్పుడూ ముందుంటారని కొనియాడారు. డాక్టర్ రఘు వైద్య సేవలతో పాటు సామాజిక సేవలను సైతం కొనసాగించాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈకార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లి రోజు వేడుకకు అమెరికా వెళుతున్న గోపీనాథ్ దంపతులకు అభినందనలు తెలిపిన స్విమ్మర్స్



**మధిర, నవంబర్ 4 (వుదయం ప్రతినిధి)** మధిర పట్టణంలోని ట్యాంక్ బండ్ దగ్గర చెరువు స్విమ్మింగ్ ఘాట్ వద్ద మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి సభ్యులు అందరూ మేడా గోపినాథ్ విజయలక్ష్మి దంపతుల కూతురి అమెరికాలో జరగనున్న వివాహమునకు అమెరికా వెళుతున్న సందర్భంగా స్విమ్మింగ్ సభ్యులందరూ శుభాకాంక్షలు అందజేసినారు. ఈ సందర్భంగా వేమూరి సునీల్, పల్లపోతు ప్రసాదరావు, ఆదూరి అబ్రహం, మహంకాళి శ్రీనివాసరావు ఆలా ప్రసాద్ మాట్లాడుతూ గోపీనాథ్ సీనియర్ స్విమ్మింగ్ సభ్యులు అందరితో కలుపుగోలుగా ఉంటారని వారు ఉద్యోగ నిర్వహణలో వారి సేవల అమూల్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తూములూరి రాజా, జంగాశ్రీనివాస్ రెడ్డి, వేముల ఆంజనేయులు, రావూరి రాము, కొంక నారాయణ, కోలగాని ప్రసాద్ చల్లా సత్యనారాయణ బజాజ్ సాంబి రెడ్డి శీలం శ్రీనివాస్ ఇన్ స్టైల్ రాము కళ్యాణపు పున్నయ్య వేముల నవీన్ పిల్లి నరసింహారావు కే ఎన్ ఆర్ షేక్ జానీషుకూర్ యాసల శ్యామ, వందనపు శ్రీనివాసరావు వట్టే సైదులు మేకల ఉపేంద్ర, శాఖమూడి బ్రహ్మయ్య కొత్తూరు నరసరావు మహేష్ చలువాది వరుణ్ రామకృష్ణ వెంకన్న శేషు తిరుపతి తిరుపతి రెడ్డి, ఎల్ వి రెడ్డి, ఏలూరు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సాంఘిక సంక్షేమ గురుకులంలో జోనల్ లెవెల్ స్పోర్ట్స్ టోర్నమెంట్‌కు సర్వం సిద్ధం..



**రాయపర్తి నవంబర్ 4 (వుదయం ప్రతినిధి):** రాయపర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 6 నుండి 8 జరగబోయే 11వ జోనల్ లెవెల్ స్పోర్ట్స్ టోర్నమెంట్ కు కావలసిన ఏర్పాటన్ని సర్వం సిద్ధమైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ సముద్రాల సరిత ఒక ప్రకటనలో తెలిపారు. వీటికి సంబంధించిన పూర్తి ఏర్పాట్లను పరిశీలిస్తున్న కళాశాల పిడి, పీటీలు. ఈ క్రీడా పోటీలకు 14 పాఠశాల నుండి 1190 మంది విద్యార్థులు ఈ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలకు గ్రౌండ్ తో పాటు కావలసిన అన్ని అవసరాలను పూర్తి చేసినట్లు తెలిపారు.దీనిని జెడ్ వో విద్యా రాణి,డిసిఓ అపర్ణ జోనల్ కు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

# పారిశుద్ధ్య పనులను తక్షణమే చేపట్టాలి



మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందిస్తున్న ఎం సి పి ఐ యు నాయకులు

**నర్సంపేట నవంబర్ 4 వుదయం ప్రతినిధి** నర్సంపేట పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సంపత్ కు ఎం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంసీ పి ఐ రాష్ట్ర నాయకురాలు వంగల రాగ సుధా, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, కాలువల్లో పేరుకు పోయిన చెత్తను ఎప్పటికప్పుడు తీయకపోవడం మూలంగా వర్షాల వల్ల నీరు పొంగి ఇళ్లలోకి చేరుతుందన్నారు. ప్రధానంగా కార్ల్ మార్క్స్ కాలనీ, జ్యోతిబసు నగర్‌లలో డ్రైనేజీ సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం పడిందంటే వరద నీరు ఇళ్లలోకి చేరుతుందన్నారు. చెత్తాచెదారంతో దుర్వాసన వచ్చి అనేక రకాల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు.మార్క్స్ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్లు వేశారు కానీ కనెక్షన్ ఇవ్వకుండా వదిలేశారన్నారు.పట్టణంలో కుక్కల కోతుల , బెడదల మూలంగా పట్టణవాసులు బయటికి రావాలంటేనే జంకుతున్నారని ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ చెన్నారావుపేట మండల కన్వీనర్ జన్ను రమేష్ ,టౌన్ కమిటీ సభ్యులు కల్లెపెల్లి రాకేష్, విద్యార్థి నాయకుడు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అభివృద్ధి పనులలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.. జిల్లా కలెక్టర్



**జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 04(వుదయం ప్రతినిధి):** కాళేశ్వరంఅభివృద్ధి పనులలో పురోగతి, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ, పంచాయతీరాజ్, కాటారం సబ్ కలెక్టర్, విద్యుత్, ఈఓ కాళేశ్వరం, డీపీఓ, సీపీఓ, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్-1, దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కాళేశ్వరం అభివృద్ధి పనులలో అమలు వేగాన్ని పెంచాలని, నాణ్యత పర్యవేక్షణలో ఎక్కడా రాజీ పడరాదని ఆదేశించారు. పెండింగ్ పనులను సమయానికి పూర్తి చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు తాజా అప్‌డేట్లతో, ప్రగతి నివేదికలు, అవసరాలు, పెండింగ్ సమస్యలు, అలాగే ఫీల్డ్ పనులకు సంబంధించిన ఫోటో డాక్యుమెంటేషన్ అందించేయాలి. కలెక్టర్ స్పష్టంచేశారు. అధికారులతో సమన్వయంతో పనులను క్రమం తప్పకుండా పరిశీలించి, నాణ్యతగా అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారా సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి ఇరిగేషన్, ప్రణాళిక తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదవాలి

**గద్వాల నవంబర్ 4 (వుదయం ప్రతినిధి)** గద్వాల:ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు తాము అనుకున్న రంగాల్లో రాణించేందుకు ఉన్నత లక్ష్యాలతో చదువుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు మంగళవారం గట్టు మండలం మాచర్ల, ఇందువాసి గ్రామాల్లోని జడ్పీహెచ్ఎస్ తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు ఆయా పాఠశాలల్లో ప్రత్యేక ప్రేరణాత్మక తరగతుల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు తరగతులకు హాజరై ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి పాఠాన్ని కేవలం ఒక సబ్జెక్టుగా చూడకుండా తమ భవిష్యత్తును మార్చే గొప్ప అవకాశంగా భావించాలని సూచించారు. ఉపాధ్యాయులు రేపు చెప్పబోయే పాఠాన్ని ఒకరోజు ముందుగానే విద్యార్థులు ఇంటి వద్ద చదువుకుని వస్తే ఆ పాఠంపై విద్యార్థులకు శ్రద్ధ పెరిగి సులభంగా అర్థమవుతుందన్నారు.

# 23న మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్

## ప్రతిభ కనబర్చిన 10 మంది విద్యార్థులకు ఉచిత విద్య

## వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, చైర్మన్ మోషన్ ఐఐటీ నీట్ కాలేజ్

**హనుమకొండ, నవంబర్ 04 (వుదయం జిల్లా ప్రతినిధి):** హన్మకొండ నయీమ్ నగర్ మోషన్ ఐఐటీ, నీట్ జూనియర్ కాలేజీలో ఈ నేల 23న జరిగే మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ పోస్టర్ ను కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వేణు గోపాల్ గౌడ్ మాట్లాడుతూ ఐఐటి, నీట్ కోచింగ్ కు దేశంలోనే అగ్రగామి విద్య సంస్థ అయిన రాజస్థాన్ కోటా మోషన్ ఐఐటీ, నీట్ కాలేజీ ఈ నేల 23న దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్ నిర్వహించడం జరుగుతుందని, ఈ టాలెంట్ టెస్ట్ ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అర్హులని అన్నారు. దేశవ్యాప్తంగా మోషన్ టాలెంట్ సెర్చ్ టెస్ట్ వ్రాసే విద్యార్థులలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన 500 మంది విద్యార్థులకు ఉచిత విద్య, రూ. 2.50 కోట్ల ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్లు తెలిపారు. అలాగే మోషన్ ఐఐటీ, నీట్ వరంగల్ సెంటర్ నుండి కూడా మోషన్ టాలెంట్ టెస్ట్ లో మొదటి 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు మొదటి ర్యాంక్ విద్యార్థికి ల్యాబ్ టాప్ రెండవ ర్యాంక్ సాధియించిన విద్యార్థి కి టాబ్ ఇవ్వనున్నట్లు తెలియజేశారు. ఈ అవకాశాన్ని ఈ సంవత్సరము 10వ తరగతి చదువుతున్న స్టేట్, సిబిఎస్ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో మోషన్ కాలేజీ బ్రాంచ్ హెడ్ ముత్యాల సురేష్, ఏజీఎం శనిగరపు సుమన్, ఏవో తాళ్లపెల్లి రమేష్, పాక నాగరాజు, రచ్చ కుమార్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సురేందర్, తాళ్లపెల్లి వెంకట్, రావుల రవీందర్.

# డ్రైవర్ల చేతుల్లో బైకులా మారుతున్న టిప్పర్లు ప్రాణాలతో చెలగాటమాడుతున్న టిప్పర్ల ఓవర్ స్పీడ్





**నారాయణపేట నవంబర్ 04 (వుదయం ప్రతినిధి)** డ్రైవర్ల చేతిలో టిప్పర్లు బైకుల మారుతూ ఓవర్ స్పీడ్ తో వెళుతూ ప్రాణాలతో చెలగాటం మాడుతున్న సంఘటనలు నారాయణపేట జిల్లా లో కూడా జరుగుతున్నాయి. గతంలో ఎన్నో ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి. సుభాష్ రోడ్డు నుండి మెయిన్ రోడ్డు వస్తున్న సమయంలో గొడుగు గేరి శ్రీ అభయాంజనేయ స్వామి సమీపంలో ద్విచక్ర వాహనాన్ని టిప్పర్ ఢీకొనడంతో అక్కడికక్కడే ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తి తీవ్ర గాయాలు అయిన సంఘటన ఒకటి జరిగింది. కాగా ఓవర్ స్పీడ్ తో ఇసుక, కంకర, మొరం టిప్పర్లను అదే విధంగా తీసుకుపోతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అయినా కూడా అధికారులు టిప్పర్లపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ ప్రాంతంలో ఇసుక, కంకర, మొరం వంటి టిప్పర్లు రోజువారీగా భారీ సంఖ్యలో డే టైం లో నైట్ వందల సంఖ్యలో) ఓవర్ లోడ్, ఓవర్ స్పీడ్ తో ప్రయాణిస్తున్నాయి. హారన్ దారుణంగా కొడుతున్నారు. ఇప్పటి డ్రైవర్ల చేతిలో అవి కేవలం బైకుల్లా మారిపోతున్నాయి. ప్రజలు టిప్పర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రవాణా శాఖ అధికారులు, ఆర్డిఓ, పోలీస్ అధికారులు ఈ విషయంలో ప్రజల ప్రాణాలు కాపాడాలని అధికారులకు విన్నవించుకుంటున్నారు.

# పత్తి కొనుగోలు పై ఎకరానికి 7క్వింటాళ్ల పరిమితి ఎత్తివేయాలి

– విలేకరుల సమావేశంలో టి సాగర్ డిమాండ్




హైదరాబాద్, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): పత్తి కొనుగోలుపై సీసీఐ ఎకరానికి 7 క్వింటాళ్ల పరిమితిని ఎత్తివేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ డిమాండ్ చేశారు. ఈరోజు (నవంబర్ 4న) ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ జంగారెడ్డి, ప్రొఫెసర్ హరిబండి ప్రసాదరావులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్తో రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నారని, కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ రైతులకు తీవ్ర ఇబ్బందిగా మారిందని అన్నారు. తేమ శాతం 8–12 శాతం పెట్టడం, వర్షాలతో తేమ శాతం పెరగటంతో సీసీఐ కేంద్రాల్లో పత్తిని అమ్ము కునే పరిస్థితి లేదని, తద్వారా కనీస మద్దతు ధర రావడం లేదని ఆందోళన వ్యక్తంచేశారు. ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తిని మాత్రమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని సీసీఐ ప్రకటించడం దుర్మార్గమని అన్నారు. ఎలాంటి పరిమితి లేకుండా రైతులు తెచ్చిన పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. కొత్తగా తీసుకొచ్చిన నిబంధనలను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పత్తి దిగుమతి పై ఉన్న 11 శాతం సుంఖాన్ని ఎత్తివేసి ఈ దేశంలోని 50 లక్షల మంది పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వం నిలువునా ముంచిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్పొరేటర్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులను సమీకరించి ఆందోళనా పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి కూడా ఇలాంటి నిబంధనలు వ్యతిరేకించకపోవడం శోచనీయమని అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన పత్తిని తేమ పేరుతో తిరిగి పంపడం వల్ల ప్రైవేట్ వ్యాపారస్తులకు మద్దతు ధర కంటే తక్కువగా రైతులు అమ్ముకుంటున్నారని, తిరిగి వ్యాపారస్తులు అదే సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని లాభాలు గడిస్తున్నారని అన్నారు. ఈ విధానాలు మార్చుకోకపోతే రైతుల ఆందోళనలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలని హెచ్చరించారు.

# ప్రభుత్వ ప్రోత్సాహక విధానాలతోనే అంతర్జాతీయ క్రీడా పోటీలు

**తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025 బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి**

హైదరాబాద్, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): తెలంగాణ ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాల వల్లనే పలు జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ వేదికగా మారుతోందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన 'తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025' బ్యాడ్మింటన్ పోటీలను మంత్రి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహక విధానాన్ని అమలు చేస్తోంది. దాని ఫలితంగా హైదరాబాద్ మాత్రమే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడా







టోర్నమెంట్లు నిర్వహించే ప్రణాళిక ఉంది" అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్ బ్యాడ్మింటన్ క్రీడకు హబ్ లాంటిదే. దేశానికి అనేక బ్యాడ్మింటన్ ఛాంపియన్లను అందించిన ఘనత తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి దక్కింది" అని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ విజయవంతంగా సాగేందుకు స్పోర్ట్స్ అథారిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, గత రెండేళ్లలో అనేక మెగా ఈవెంట్లను విజయవంతంగా నిర్వహించిన ఘనత సంస్థకు దక్కిందని తెలిపారు. పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, "ఈ టోర్నమెంట్ నిర్వహణలో స్పోర్ట్స్ అథారిటీ అందిస్తున్న సహకారం ప్రశంసనీయం" అని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డా. సోని బాలాదేవి, డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, డా. రవితేజ, అనిత, సుజాత, పద్మావతి, స్పెషల్ ఆఫీసర్ భాష పి ఆర్. ఓ కాలేరు సురేష్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు యువిఎన్ బాబు, వంశీధర్, లక్ష్మణ్, కె. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాలేజీలు ముసివేస్తే కుడా ప్రభుత్వానికి పట్టింపు లేదా!.

***బి.సి.లు చదువుతుంటే ఓర్వలేక పోతున్నారు***

***కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి బడ్జెటు ఉంటాది చదువుకునే పిల్లలకు ఇవ్వడానికి ఉండదా?***

***ముఖ్యమంత్రికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య లేఖ***



హైదరాబాద్, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి): బి.సి.లు చదువుతుంటే ఓర్వలేక పోతున్నారుకాంట్రాక్టర్లకు ఇవ్వడానికి బడ్జెటు ఉంటాది చదువుకునే పిల్లలకు ఇవ్వడానికి ఉండదా?అంటూ ముఖ్యమంత్రికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య లేఖ రాసారు. స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని 6 వేల కాలేజీలలో వివిధ కోర్సులు చదివే 14 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో రెండు రోజులుగా కాలేజీలు మూసివేస్తే ప్రభుత్వానికి పట్టింపులేదని కృష్ణయ్య ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. వెంటనే చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాగే చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడంతో దిగివచ్చిన మొత్తం డబ్బులు విడుదల చేశారు ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే మొండి వైఖరి అవలంబిస్తుంది. అధికారంలోకి వచ్చి 24 నెలలు గడుస్తున్న చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. గత సంవత్సరం 16 సార్లు ధర్నాలు, ర్యాలీలు, కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు చేశాం. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం. గత సంవత్సరం కాలేజి యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ జరిపారు. ఇప్పుడు కూడా నిరవధికంగా బంద్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం దిగిరావడం లేదు. ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. పీజుల బకాయిలు చెల్లించాలని నిన్నటి నుంచి రాష్ట్రంలో 6వేల కాలేజీలు నిరవధికంగా మూసివేసి సమ్మె జరుగుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదా అని ప్రశ్నించారు. బీసీలు ఉన్నత చదువు కొని అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక పోతున్నారు. ప్రతి దశలో ముఖ్యమంత్రులు మారినప్పుడల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మూసి సుందరికరణ కు లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటించారు. ఫోర్త్ సిటీ కోసం లక్షల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటనలు జారీ చేశారు. ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యాను నిర్లక్ష్యం చేయడమే కాదాయని విమర్శించారు. బిసిలు బలహీనవర్గాలు చదువు కోరదానే కుట్ర దాగి ఉంది. బీసీలు పేదవర్గాలు చదువు కుంటున్నారని అభివృద్ధి చెందరాదనే అసూయ ద్వేషం ఉంది. ఓర్వలేని తనమనే దుర్బుద్ధి దాగి ఉంది. ఫీజులు బడ్జెట్ ఇవ్వకపోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని హెచ్చరించారు.

# గల్ఫ్ కార్మికుడి అంత్యక్రియలకు సన్నాహాలు

**బహరేన్‌లో అంత్యక్రియలకు సమ్మతిస్తూ మృతిడి భార్య అఫిడవిట్ దాఖలు**

**– సీఎం ప్రవాసీ ప్రజావాణి ని సందర్శించిన కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**




హైదరాబాద్, నవంబర్ 03 (వుదయం ప్రతినిధి): ఐదేళ్ల క్రితం బహరేన్‌లో మృతి చెందిన జగిత్యాల జిల్లా మెటుపల్లి కి చెందిన శ్రీపాద నరేష్ మృతదేహం అతిశీతల శవాగారంలో మగ్గుతోంది. శవాన్ని భారత్ కు రవాణా చేయడం సాధ్యం కాదని ఇండియన్ ఎంబసీ స్పష్టం చేయడంతో... బహరేన్ లోనే అంత్యక్రియలు నిర్వహించేందుకు సమ్మతిస్తూ, మృతుని భార్య శ్రీపాద లత (మునికోట నాగమణి) నిరభ్యంతర పత్రంపై సంతకం చేశారు. తదుపరి చర్యలకు కోసం కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట సంజయ్, మంగళవారం ప్రజా భవన్ లో నిర్వహించిన సీఎం ప్రవాసీ ప్రజావాణిని సందర్శించి మృతుడి సోదరుడు ఆనంద్ తో కలిసి నోటరీ అఫిడవిట్ (నిరభ్యంతర పత్రం) ను సీఎం ప్రజావాణి ఇంచార్జి డా. జి. చిన్నారెడ్డికి, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డికి అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం, బహరేన్ లోని ఇండియన్ ఎంబసీతో సమన్వయం చేసి అక్కడే అంత్యక్రియలు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. మృతుడి సోదరుడు ధర్మపురి ఆనంద్ బహరేన్ వెళ్ళి అంత్యక్రియలకు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై అడ్వయిజరీ కమిటీ మెంబర్లు నంగి దేవేందర్ రెడ్డి, సింగిరెడ్డి నరేష్ రెడ్డి,

సామాజిక సేవకులు మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, బొజ్జ అమరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా, బహరేన్ లోని సామాజిక కార్యకర్తలు డి.వి. శివకుమార్, కోటగిరి నవీన్ కుమార్, నోముల మురళి భారత రాయబార కార్యాలయంతో సమన్వయం చేసి సాంప్రదాయబద్ధంగా అంత్యక్రియలు నిర్వహించేందుకు కృషి చేస్తున్నారు.

# మంచి విద్యావంతులు, సంస్కారవంతులు రాజకీయాల్లోకి రావాలి

- ♦ బాధ్యతతో పాలన చేసే వారు ముందుకు రావాలి
- ♦ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు . ఎన్. రాంచందర్ రావు




హైదరాబాద్, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి): మంచి విద్యావంతులు, సంస్కారవంతులు రాజకీయాల్లోకి రావాలి. బాధ్యతతో పాలన చేసే వారు ముందుకు రావాలి. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు నిచ్చారు . గారు ఎర్రగడ్డ డివిజన్‌లోని కల్పతరువు రెసిడెన్సీ క్లబ్ హౌస్, మల్టీపర్పస్ హాల్ లో సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు బుల్లెట్ కంటే శక్తివంతమైనది ౹ అందరూ ఓటు హక్కును వినియోగించాలి. ఎర్రగడ్డలో రెసిడెన్షియల్ కాలనీ మధ్యలో ప్రైవేట్ స్మశానం ఏర్పాటు చేయడం పూర్తిగా అవివేకపూరితమైన మరియు అమానుష చర్య. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇలాంటి పనులు చేయడం ప్రజల భావోద్వేగాలను దుర్వినియోగం చేయడమే. మిలిటరీ భూముల మీద కూడా దృష్టి పెట్టకుండా అనుమతులు ఇవ్వడం తీవ్రమైన తప్పు. హైదరాబాద్ అభివృద్ధికి పునాదులు వాజ్పేయి గారు నేతృత్వంలోని %చీణూ% ప్రభుత్వం, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సహకారంతో వేసారు. గచ్చిబౌలి స్టేడియం, సైబర్ సిటీ వంటి ప్రాజెక్టులు అప్పటి విజన్ ఫలితం. తరువాతి ప్రభుత్వాలు దాన్ని కొనసాగించినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వాలు ఆ క్రెడిట్ మొత్తం తమదేనని చెప్పడం తప్పుడు భావన. ఎర్రగడ్డ సహా అనేక కాలనీలు, బస్తీల్లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, మాన్‌హోల్స్, స్ట్రీట్ లైట్స్ వంటి ప్రాథమిక సదుపాయాలు లేకుండా దారుణ స్థితిలో ఉన్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడితే ఫ్లడింగ్, మాన్‌హోల్ మూతలు లేకపోవడం, దుర్వాసన వంటి సమస్యలు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారాయి. మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సమస్యలను పట్టించుకోకపోవడం విచారకరం. రాత్రి 9:30 తర్వాత లౌడ్ మ్యూజిక్, డీజే వంటి కార్యక్రమాలు నిషేధం ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఆ నియమాలు అమలు కావడం లేదు. పోలీసు శాఖ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ అంశంపై జాగ్రత్తగా వ్యవహరించాలి. తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ పాలనలో అవకాశాలు పొందినా, ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యాయి. ఇప్పుడు ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలి. గత 12 సంవత్సరాలుగా మోదీ గారి నేతృత్వంలో అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వం కొనసాగుతోంది. యూపీఏ ప్రభుత్వ కాలంలో 2జీ, 3జీ, హెలికాప్టర్ %ంఖుఎం% వంటి భారీ అవినీతి జరిగినది. జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ దీపక్ రెడ్డి సామాజిక, రాజకీయ మరియు ప్రజా జీవితంలో విశాల అనుభవం కలిగిన వ్యక్తి. ఆయన ప్రజలతో నేరుగా మమేకమై ఉండే నాయకుడు. ఎప్పుడైనా ప్రజలు పిలిస్తే వెంటనే స్పందించే స్వభావం కలిగిన అభ్యర్థి. మంచి విద్యావంతులు, సంస్కారవంతులు రాజకీయాల్లోకి రావాలి. బాధ్యతతో పాలన చేసే వారు ముందుకు రావాలి. మీ ఓటు బుల్లెట్ కంటే శక్తివంతమైనది ౹ అందరూ ఓటు హక్కును వినియోగించాలి. "ముందు ఓటు అనే భావంతో ఓటు వేయండి. ఓటింగ్ శాతం పెంచి ప్రజాస్వామ్యాన్ని బలపరచండి. రెండు పార్టీల పాలనను ప్రజలు చూశారు. ఇప్పుడు మార్పు కోసం సమయం వచ్చింది. జూబ్లీహిల్స్ నుంచి ఆ మార్పు ప్రారంభమవ్వాలి.

## రేణుక ఎల్లమ్మ ఆలయంలో అన్నదాన వితరణ

జిన్నారం మున్సిపల్ నవంబర్ 4(వుదయం ప్రతినిధి)పరిధిలోని జంగంపేట గ్రామ శివారు వ్యవసాయ క్షేత్రాల్లో వెలసిన రేణుక ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయానికి తరలివచ్చిన భక్తుల కోసం పట్లోళ్ల హరిత జనార్దన్ రెడ్డి దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణాలు సందడిగా మారాయి. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, సభ్యులు, మహిళ భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కామిక్ అభిమానులకు పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చిన ఇండీ కామిక్స్ ఫెస్ట్



హైదరాబాద్, నవంబర్ 04 (వుదయం ప్రతినిధి): ఈ సంవత్సరం ఇండీ కామిక్స్ ఫెస్ట్ హైదరాబాద్ అద్భుతంగా ఆరంభమైంది! బంజారాహిల్స్‌లోని గోతే జెంట్రంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు జరిగిన ఈ ఉత్సవం కామిక్ అభిమానులకు పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చింది. ఒక నాన్–ప్రాఫిట్ వేదిక అయిన ఈ ఇండీ కామిక్స్ ఫెస్ట్ ప్రతి సంవత్సరం బెంగళూరు, ఢిల్లీ, ముంబై, కొచ్చి వంటి పలు నగరాలలో జరుగుతూ, దేశవ్యాప్తంగా ఉన్న కామిక్ కళాకారులను ఒకే వేదికపైకి తీసుకువస్తుంది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రతిభావంతులైన ఆర్టిస్టులు తమ సృజనాత్మక కామిక్ పుస్తకాలను ప్రదర్శించి సందర్శకులను ఆకట్టుకున్నారు. ఇది అభివృద్ధి చెందుతున్న కళాకారులు, విద్యార్థులు, అలాగే వృత్తిపరులకూ తమ ప్రతిభను ప్రదర్శించుకునే ఉత్సాహభరితమైన వేదికగా నిలిచింది. ఈ సందర్భంగా కామిక్స్ రచన, స్కెచింగ్, ఐడియేషన్ వంటి అంశాలపై రెండు సరదా మరియు ఇంటరాక్టివ్ వర్క్‌షాప్‌లు కూడా నిర్వహించబడి, పాల్గొన్నవారిలో సృజనాత్మకతను రగిలించాయి.

ఇండీ కామిక్స్ ఫెస్ట్ హైదరాబాద్ సృజనాత్మకత, కళ, కథల పండుగగా నగర హృదయంలో కొత్త ఊపిరి నింపింది! ఈ సందర్భంగా ఫెస్ట్ యొక్క కో– ఆర్డినేటర్ టి. లిఖిత్ కుమార్ తెలిపారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: TELTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.